

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమెరికా ఎన్నికల్లో అంతరిక్షం నుంచే సునీత ఓటు 9లో

యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26వేల రాకెట్ దాడులు

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 251 పేజీలు: 12 వెల: 6.50

## ధరల అదుపునకు చర్యలు

### వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



టమాటా, ఉల్లి ధరలు పెరుగుదలపై సమీక్షస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు బజారు ద్వారా ఉల్లి, టమోటాలను మార్కెట్ కన్నా అత్యంత తక్కువ ధరకు అందిస్తాని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. టమాటా, ఉల్లి ధరలు పెరుగుదల అంశంపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వర్షాలు, వరదలు ప్రభావం, ఇతర కారణాలతో టమోటా, ఉల్లి ఉత్పత్తి తగ్గిపోయాయనే సాకుతో వాటిని బ్లాక్‌చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. >>2

## మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

### అత్యున్నత పురస్కారానికి ఎంపికైన అమెరికన్ శాస్త్రజ్ఞులు



విక్టర్ ఆంబ్రోస్



గారీ కువ్‌కున్

**స్టాక్‌హోమ్, అక్టోబరు 7:** వైద్యశాస్త్రంలో విశేష పరిశోధనలు చేసినందుకుగాను శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్, గారీ కువ్‌కున్‌లకు నోబెల్ పురస్కారం లభించింది. స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ యూనివర్సిటీ, నోబెల్ అసెంబ్లీలు ఈఅవార్డుకు వీరిద్దరిని ఎంపిక చేసాయి. ఇరువురికి 11 మిలి >>2

# ఆ 15 వేల కోట్ల నిధులివ్వండి



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### వరదసాయం రూ.7వేల కోట్లుపైగా కేటాయించండి

### ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

### రైల్వేజోన్, విశాఖ ఉక్కు, అవరావతికి ప్రపంచబ్యాంకు నిధులు, పోలవరానికి సాయం వంటి కీలకాంశాలపై ప్రధానితో చర్చలు జరిపిన సిఎం

### రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని వినతి

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను అందివ్వడం ద్వారా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రానికి అత్యవసర సహాయక నిధులుగా రూ.1050కోట్లుపైగా కేటాయించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక ప్రణాళికలో కేటాయించిన రూ.15వేలకోట్లు నిధులను విడుదల చేయాలని కోరారు. ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. బుడమేరు వరదలపై నివేదిక తర్వాత తొలిసారి ప్రధానిని కలిశారు. వరద సాయంగా రాష్ట్రానికి రూ.7వేల కోట్లుకు పైగా కేటా యించాలని చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీని అభ్యర్థించారు. జ రైల్వే జోన్ ఏర్పాటు విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విధులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడటం, పోలవరం నిర్మాణానికి నిధులు విడుదలపై ప్రధానితో చంద్రబాబు చర్చించినట్లు సమచారం. రాజధాని అమరావతి నిర్మాణాన్ని రాష్ట్ర సర్కారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బావిస్తోందని. ఈ క్రమంలోనే అమరావతి నిర్మాణం కోసం బడ్జెట్ అందించాలని కోరినట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై కీలకంగా చర్చించారు. ఈ విషయంలో సీల్‌లో ప్లాంటును కలిపివేస్తే కలిగే ప్రయోజనాలను గమనించాలని చంద్రబాబు పీఎం మోడీని కోరారు. పోలవరం నిర్మాణం నిధులపై కొంత జాప్యం జరుగుతుందని, దీనికి వెంటనే నిధులను కేటాయించాలన్నారు. కీలకం ధయా ఫ్రమ్ వాల్‌ను నూతనంగా నిర్మిస్తున్నందున, ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. నిర్మాణం వ్యయం జాప్యం వలన పెరిగితే ఇబ్బందన్నారు. అందువలన పోలవరం నిర్మాణంలో నిధుల కొరతలేకుండా చూడాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకం చర్చించారు. ఆయన ఇటీవల ప్రపంచ బ్యాంకు అమరావతిలో పర్యటించి రూ.15కోట్లు నిధుల ఇచ్చేందుకు ప్రాథమికంగా అంగీకరించినట్లు సమాచారంవచ్చిందని. తొలి విడత రూ.3500లు కేటాయింపు ప్రతిపాదనలపై శ్రద్ద తీసుకోవాలని సీఎం చంద్రబాబు పీఎం నరేంద్రమోడీని అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండిని ప్రధానిని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం ఇవ్వడంతోపాటు మౌలికవసతులను కల్పించాలని >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు. రూపే డిజిటల్ పేమెంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని

## మాల్దీవుల అభివృద్ధిలో భారత్ పాత్ర కీలకం

### ఇరుదేశాధినేతల ద్వైపాక్షిక భేటీలో ప్రధాని మోడీ

### రూపే కార్డు సేవలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

### భారీ సాయం అందించడానికి ఒప్పందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ద్వీపకల్పదేశానికి కష్టమొస్తే ఆదుకునే విషయంలో ముందుండే తొలిదేశం భారత్ అని ప్రధానిమోడీ అన్నారు. అందుకు అనుగుణంగానే కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి తొలి లావాదే వీని మోడీ ముయిజ్జు విడియోకాన్ఫరెన్స్ ద్వారా చూసారు. ముందుగా ముయిజ్జు మాల్దీవుల >>2



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మంత్రి అనిత

## వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

### కేంద్ర సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద ఉద్యమం అణచివేతకు అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉన్నామని ఏపీ హోంశాఖా మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాద శక్తులపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నేడు వామపక్ష తీవ్రవాదంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో, విజ్ఞాన్‌భవన్ నందు ఈ సమావేశం నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలంగాణా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో సహా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల హోం మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక పోలీసు అధి >>2

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

### అడవులకు, జంతువులకు నష్టం జరిగితే సహించం

### విశాఖ ఉక్కు కోసం త్యాగాలు చేసిన వారిని మరవొద్దు

### వన్యప్రాణి వారోత్సవంలో డి.సిఎం పవన్

### సముద్ర జీవసాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిన డి.సిఎం



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వసుదైక కుటుంబంలో సమస్త జీవకోటికి చోటు ఉందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వాటిలో మనిషి ఒకడు. మన కున్న సాంకేతికత, విజ్ఞానంతో ఇతర జీవ రాశుల కంటే మనం ఉన్నత దశలో ఉన్నాం. మనపై ఆధారపడిన మనతోపాటు జీవనం సాగించే ఇతర జీవ రాశులన్నింటినీ రక్షించుకుంటేనే మనిషి సాగిస్తున్న ఈ దశ స్వచ్ఛంగా సాగిపోతుందన్నారు. ఈ మాటలనే వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. వన్య ప్రాణులు, సముద్ర జీవులు, ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుంది. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ వన్య ప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ హాజరయ్యారు. అటవీశాఖ ఉన్నతాధికారులు, వివిధపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వన్య ప్రాణుల రక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. నల్లమల చెంచులు తమ జీవన విధానంలో వణ్యప్రాణులను దేవుళ్లుగా భావిస్తారు. పెద్దపులిని పెద్దమ్మ దేవుడుగా ఎలుగు బంటిని లింగమయ్యగా, అడవిపందిని బంగారు మైసమ్మగా రేసు కుక్కను బవరమ్మగా కొలుస్తారు. మన వేదాలు, పురాణాల్లో సైతం మత్స్యావతారం, కూర్మావతారం. వరాహ అవతారానికి విశిష్టత ఉంది. మనతో పాటు వన్యప్రాణుల రక్షణ వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి పురాణగాథలు చెప్పే గొప్ప విషయాలు ఇవే. సముద్ర జీవుల్ని రక్షించడానికి ప్రత్యేకంగా ఓ సంస్థ పని చేయడం నాకు ఆనందం కలిగించింది. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం వారు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయం. వీరిలో మత్స్యకారులు ఉన్నారు. ఒకప్పుడు వలలో తాబేళ్లుపడితే వాటిని ఒడ్డుకు తీసుకొచ్చేవారు. అలాంటి వారు ఇప్పుడు తాబేళ్లు వలలో చిక్కితే వల కోసి మరీ వాటిని మళ్లీ సముద్రంలోకి వదిలేస్తున్నారు. వేటాడే మత్స్యకారులే ఇప్పుడు రక్షకులయ్యారు. కొన్ని అవసరాలరీత్యా మనిషి సముద్ర జీవులను వేటాడుతున్నాడు. విశిష్టమైన జాతులను మెడిసిన్ కోసమో, ఇతర అవసరాల కోసమంటూ సేకరిస్తున్నాం. అయితే సేకరించే మనిషే వాటి జాతిని పెంచేందుకు కూడా ఆలోచన చేయాలి. లేకుంటే భవిష్యత్తు తరాలకు ఈ విశిష్టమైన అరుదైన సంపదను ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడతాయి. పర్యావరణ వన్య ప్రాణి సంరక్షణతోనే జీవ కోటి మనుగడ సాధ్యమనే విషయాన్ని తెలియజేస్తూ అటవీ >>2

## మూడు రోజులు వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెలలోనే అరేబియాలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. తూర్పుగోదావరి, ఏలూరు, అనంతపురం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, ఎన్టీఆర్, అనకాపల్లి, కర్నూలు తదితరల జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఇదే సందర్భంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వేడి వాతావరణం కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నం, తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, కావలి, నెల్లూరు, కడప, అనంతపురం, తిరుపతి తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగాయని వాతావరణ శాఖ వివరించింది.

## దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 7 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ఇప్పటికే వందలాది రైలు సర్వీసులను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రయాణికుల డిమాండ్ మేరకు తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం మరికొన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **తిరుపతి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు :** తిరుపతి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 5:10 గంటలకు తిరుపతి న ఉంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07441 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారాల్లో మధ్యాహ్నం 03:00గం.ల >>2

## రూ.290 కోట్లతో రహదారి మరమ్మతులు

### తొలిదశలో 1393రోడ్లకు 7071కి.మీ మేర మరమ్మతులు

### వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లు విడుదల

### రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వెల్లడి

**సచివాలయం, అక్టోబరు 7,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 7071కిమీ రహదారులకు సంబంధించిన 1393 రోడ్లను గుంతలరహిత రహదారులుగా మార్చేందుకు రూ.290కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. "రాష్ట్ర రహదారుల నిర్వహణ, పునరావాసం సవాళ్ళు మరియు ఉత్తమ పద్ధతులు" అన్న అంశంపై నేడు ఏపి ఎస్ ఆర్ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. రోడ్లు భవనాల శాఖ, ఏపి ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లు సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో మంత్రి బిసి జనార్ధన రెడ్డి తన వీడియో సందేశాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారులను గుంతలు రహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామని, ఈ విషయంలో ప్రభుత్వానికి ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లు టెక్నాలజీ పరంగా సంపూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావడం, ఎంఓయు కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్దరణకు రూ.186కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ, గడిచిన కొన్నేళ్ళుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్న స్థితి కి చేరాయని, వీటి నిర్వహణ, పునరుద్దరణ కోసం ప్రభుత్వం అస్సాం, గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యాయనం చేయడం జరిగిందన్నారు. సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రానున్న కాలంలో ఏడాదికి 9వేల కి.మీ మేరక బాగుచేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ల నిర్వాహణలో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేం >>2



సోమవారం న్యూఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చలు జరుపుతున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చలు జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రైల్వే అభివృద్ధి కేంద్రం రూ.73,43 కోట్లు పెట్టుబడులకు కేంద్రం ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో పర్యాటనలో భాగం >>2

## లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణి

### డ్వాక్రా సంఘాలకు (పిఎంఇజిపి) ఎంఎస్‌ఎంఇ హోదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆర్ధికంగా మరింత పటిష్టవంతమయ్యేందుకు వీలుగా తమ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆ దిశలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.అయిదు లక్షల వరకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) దీనికి అనుసంధానించాలని నిర్ణయించిందని తెలిపారు. డ్వాక్రా సంఘాలు ఎంఎస్ఎంఈ హోదాను కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలను పునరుత్తేజం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు తన వ్యక్తిగత పోస్టుల్లో పలు అంశాలు వెల్లడించారు.. పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న గ్రూప్ రుణాలతోపాటు పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు కూడా అందించి ప్రోత్సహించాలని నిర్ణయించింది. బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణంగా ఇప్పిస్తారు. ఒకే సమయంలో సంఘంలో గరిష్ఠంగా ముగ్గురికి అందించే >>2



సోమవారం ప్రధాని మోదీకి జ్ఞాపికను అందచేస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల తదితరులు

# రూ.290కోట్లతో రహదారి మరమ్మతులు

>> దుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరమైన పరిశోధనకు సహకారం అందిస్తున్న ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సిఎస్‌ఐఆర్ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిడా రోడ్ల నాణ్యతకు సంబంధించిన పరిశోధనల గురించి వివరించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయీముల్లా తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో రోడ్ల నమూనాభివృద్ధి,,నిర్వహణకు అవసరమైన పలు నిర్ణయాలను ఈ వర్క్‌షాప్‌లో తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు,బిల్డర్స్ అసోసియేషన్ ఏపి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు,వి.వెంకటేశ్వరరావు,ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్లు డాక్టర్ రవితేజ,డాక్టర్ ప్రణవ్,డాక్టర్ భరత్,ఆర్ అండ్ బి ఇంజనీర్లు పలువురు పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళి అర్పిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

# ఆ 15వేల కోట్లు నిధులివ్వండి

>> సీఎం చంద్రబాబు కోరారు.రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. విజయవాడలో సహా ఆగస్టు నెలలో సంభవించిన వరదలు ఊహించని విపత్తుగా ప్రధానికి చంద్రబాబు వివరించారు.వరద చేసిన నష్టం నుంచి బయటపడేందుకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేసారు.కీలకంగా రహదారుల మరమ్మత్తులు నిర్వహణకు అత్యవసర నిధులను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరారు.కీలకంగా వం తెనల నిర్మాణం,మరమ్మత్తులకు సహకరించాలని అభ్యర్థించారు.గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలు పాలు చేసిం దన్నారు.ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బం దులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమా చార నివేదికను అందించారు.ఇక్కట్లను ఎదు ర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోల వరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు,కీలక రహదారుల మరమ్మత్తులు,పట్టణ,గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు,భోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చిం చారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాల వ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మార్గదర్శకమైన దిశలో అడుగులు వేయాలనుకుం టుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోదీని కోరారు.చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోదీ సానుకూలరీతిలో స్పం దించారని సమాచారం.కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ఇటీవల వివాదస్ప దంగా మారిన తిరుమలతిరుపతి శ్రీవారి లడ్డూ అంశంపైన ఈ సందర్భంలో చంద్రబాబును ప్రధాని మోదీ అంశాలపై ఆరా తీసినట్లు సమా చారం.ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం 6:15 కి రైల్వే సమాచార ప్రసారాల శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. రాత్రికి లేదా రేపు ఉదయం 10:30 కి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకా నున్నట్లు సమాచారం. రేపు ఉదయం 11:30 కి రవాణా మంత్రి నితిన్ గడ్కరితో ముఖ్యమంత్రి భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పీయూష్ గోయల్, హార్దీప్ సింగ్ పూరితో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

>>శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఎగ్జిబిషన్ ను పవన్ కల్యాణ్ ప్రారంభించి ప్రతి స్టాల్‌ని తిలకించారు. వన్య ప్రాణుల సంరక్షణ, చేపడుతున్న చర్యలపై అధికారులతో చర్చించారు. వన్యప్రాణుల విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఉన్న సముద్ర తాబేళ్ల బొమ్మలను ఆయన ఫోన్లో ఫోటోలు తీసుకున్నారు. సముద్ర జీవ సాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారం భించారు. అక్టోబరు 2 నుంచి 8వ తేదీవరకు జరిగిన వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళగిరి ప్రాంతం పరిధిలోని స్కూళ్లలో ఆటల పోటీలు నిర్వహిం చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులకు ఎంపికైన విద్యార్థులకు పవన్ కల్యాణ్ బహుమతులు అందజేశారు. ఇక పవన్ కల్యాణ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు , 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరిచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పాటైన పరిశ్రమలను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్ లో పని చేసే ప్రతి ఉద్యోగిలోను, కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉం డాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ పరిశ్రమలు కాపాడుకునేం దుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసి తులు తెలియజేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాల ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకాకుండా కాపాడాలని ఆ ప్రతినిధులు కోరారు. 12500 మంది ఉద్యోగులు 14 వేలమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని వారికి కొద్ది నెలలుగా పలు అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక ఉద్యోగ సంఘాల తరపున మీరు చేసే ప్రతిపాదనలు వివరించారు. అదేవిధంగా మనవైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే విధానాలపై వారితో చర్చించి నివేదికను రూపొం దించారు. ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కల్యాణ్ కార్మిక ఉద్యోగసంఘాల నేతలతో మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా? అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఐఎన్‌టియుసి , బి.ఎం.ఎస్, సి.ఐ.టి.యు.సి. ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ టి.ఎన్.టి. యూ.సి., డి.ఎస్.యు., యూ.ఎస్.ఈ, వి.ఎం.ఎస్ యూనియన్ యూత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జనసేన పార్టీ పిఏసి సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్రకార్యదర్శి గడసాల అప్పారావు భీమిలి పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సం దీప్ పాల్గొన్నారు.

# వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

>>.కారుల గౌరవ వేతనానికి సంబంధించి రూ. 25.69 కోట్లు రియంబర్స్‌మెంటు చేయాల్సిందిగా కేంద్ర హోం మంత్రిని కోరామని రాష్ట్ర హోంమంత్రి తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాల్సిందిగా కోరడం జరిగిం దన్నారు. జూన్ 2023లో ఇతరేతర విధుల నిర్వహణ కోసం 5 కంపెనీల సిఆర్‌పిఎఫ్ బలగాలను రాష్ట్రం నుండి బదిలీ చేయడం జరిగిందని, వాటి పునరాగమనంపై చర్చించామని పేర్కొన్నారు. మెబైలు టవర్ ప్రాజెక్ట్ ఫేజ్-2లో భాగంగా కేంద్రం 346 మొబైల్ టవర్లను కేటాయించగా,211 టవర్లకు సంబంధించి పనులు జరుగుతున్నాయని,మిగతా 53కు సంబంధించి పనులు త్వరగా ప్రారం భించాల్సిన అవసరముందని తెలియచేసామన్నారు. రాష్ట్రం లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో 1455.238.మీ రోడ్ల,వంతెనల నిర్మాణ సంబంధిత ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి జతచేసి సమర్పించడం జరిగిందని, వీటిపై తదుపరి ఉత్తర్వులను ఆశిస్తున్నట్లు తెలిపారు. కొత్తవలస మండలం,రెల్లి వద్ద గ్రేహౌండ్స్ తర్ఫీదు కేంద్రం ఏర్పాటుకు 526 ఎకరాల భూమిని గుర్తించామని, ప్రాజెక్ట్ క్లియరెన్స్ గూర్చి చర్చించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,దుర్వినియోగం అరికట్టేందుకు యాంటీ-నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. సామర్థ్య నిర్మాణం,ఇతర రాష్ట్రాలతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సహాయసహకారాలందించాల్సిందిగా కేంద్ర హోంమంత్రిని కోరామన్నారు.ఈ సమావేశ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను వివరించామన్నారు.తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోను తెలుగురాష్ట్రాల నడుమ శాంతి భద్రతల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

>> కు శ్రీకాకుళం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 08:20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల,తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**నాందేడ్-బరంపురం మధ్య ప్రత్యేక రైళ్లు** : నాందేడ్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07431 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో మధ్యాహ్నం 3:15 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి ఆదివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07432 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారాల్లో సాయంత్రం 04:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 03:45 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్, సికింద్రాబాద్, ఖాజీపేట్, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో నిలుస్తాయి.

# లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణి

>> వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా యూనిట్ (జీవనోపాధి) ఉన్నవారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఈ రుణాలు అందిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యా ప్తంగా లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు అం దించాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఇందులో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ.5 లక్షల రుణాలను అందించనున్నారు. లబ్ధిదారుల ఆసక్తి, యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా రుణాన్ని భవిష్యత్తులో రూ.10 లక్షలకు కూడా పెంచు తామని పేర్కొంటున్నారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథ కం (పీఎంఎఫ్‌ఎంఈ),ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) పథకం కిం ద ఎంపిక చేసిన జీవనోపాధి ఏర్పాటు చేసుకు న్నవారికి రుణంలో 35శాతం రాయితీ వర్తి స్తుంది. ఉదాహరణకు రూ.లక్షరుణం తీసు కుంటే రూ.35వేలు రాయితీ కింద మిన హాయి స్తారు. మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు నెలవారీ వాయిదాల్లో తిరిగి చెల్లించాలి. 35% రాయితీ వర్తించే..రూ.లక్ష నుంచి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసుకోగలిగే యూనిట్లు ఈ పరిధిలోకి వస్తాయి.కారంపొడి, పసుపు మసాలా పొడి ప్యాకింగ్ యూనిట్,తేనే తాయారీ,బేకరీ, స్వీట్ షాప్,ఐస్‌క్రీమ్,ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్,అప్పడాల తయారీ,వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్ ,భోజనం (బఫే) ప్లేట్ల తయారీ,డీజే సౌండ్ సిస్టమ్,డెయిరీ(పాడి పరిశ్రమ),పౌల్ట్రీ(కోళ్ళ ఫారాలు) తదితరాలకు ప్రధానమంత్రి ఫార్మ లైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రె జెస్ పథకం పరిధిలో సహకారం లభిస్తోంది.ఇవి కాక ఇన్నోవేటివ్ ఉపాధి అంశాలకు బ్యాంకర్లును ఒప్పించి రుణాలను అందిస్తారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 07/10/2024

M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 423604
2nd Prize Rs.7000/- 39994
3rd Prize Rs.3500/-
08493 18587 19372 32476 53181
53690 57414 60749 83995 97552
4th Prize Rs.200/-
0141 1031 1153 2092 2727
3821 4419 4870 9373 9573
5th Prize Rs.100/-
0492 1089 1639 3495 5463
6170 6676 6710 6764 7561
6th Prize Rs.50/-
0137 0954 3656 5125 7046 8300
0155 1151 3780 5237 7094 8328
0188 1163 3790 5278 7184 8429
0241 1431 3797 5403 7208 8504
0306 1462 3816 5530 7379 8528
0327 1489 3856 5531 7409 8545
0374 1538 3987 5543 7493 8702
0446 1580 4000 6120 7513 8905
0467 1713 4143 6131 7546 9139
0473 1806 4330 6243 7615 9314
0488 2375 4417 6350 7663 9414
0498 2500 4493 6441 7808 9437
0556 2732 4529 6462 7921 9616
0663 2828 4539 6649 7933 9623
0687 2912 4779 6805 7941 9725
0781 3327 4788 6830 8093
0871 3399 5004 6944 8151

**SINGAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 149399
2nd Prize Rs.7000/- 25118
3rd Prize Rs.3500/-
02583 23550 41058 48459 49171
68231 77085 85580 96023 97125
4th Prize Rs.200/-
0769 1575 2819 3121 4511
5994 6016 6637 8783 9955
5th Prize Rs.100/-
0082 0112 1120 1917 2136
3616 7828 9402 9508 9641
6th Prize Rs.50/-
0210 2228 3946 5174 7002 8376
0230 2369 3965 5205 7145 8377
0331 2460 3982 5748 7216 8384
0377 2466 4010 5904 7301 8533
0395 2504 4013 6116 7544 8539
0402 2641 4108 6147 7596 8793
0637 2677 4125 6161 7665 9073
0717 2753 4138 6451 7714 9167
1104 2754 4249 6481 7730 9237
1167 2941 4414 6485 7735 9255
1221 3101 4432 6525 7819 9394
1366 3144 4639 6536 7872 9792
1492 3416 4668 6578 7946 9830
1520 3579 4831 6642 7960 9912
1704 3624 4835 6772 8034 9965
1905 3920 5061 6794 8153
2158 3934 5132 6895 8169

**KUIL SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 810597
2nd Prize Rs.7000/- 83670
3rd Prize Rs.3500/-
01444 27296 49749 52953 65535
66171 76908 79380 79401 83387
4th Prize Rs.200/-
0880 1025 1998 2088 2156
4945 5987 7088 8139 9484
5th Prize Rs.100/-
1134 2738 2871 3684 4047
6291 6308 7660 8325 8898
6th Prize Rs.50/-
0043 1883 3563 5428 6782 8918
0534 1954 3694 5473 6801 8979
0570 1991 3727 6029 6815 9036
0613 2145 3761 6073 6875 9181
0787 2161 3792 6100 7078 9256
1026 2266 3828 6103 7109 9297
1218 2364 3920 6105 7127 9417
1221 2516 4001 6108 7500 9458
1237 2537 4020 6225 7684 9472
1251 2695 4036 6232 7923 9477
1349 2780 4206 6241 7959 9509
1413 2816 4300 6253 8336 9677
1416 3092 4532 6319 8462 9758
1423 3191 4562 6378 8513 9771
1436 3229 4866 6584 8786 9842
1533 3504 5019 6595 8807
1543 3540 5312 6603 8844

**ROSA SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 249986
2nd Prize Rs.7000/- 81539
3rd Prize Rs.3500/-
11043 24500 50128 58068 59271
64385 75048 83379 86001 89092
4th Prize Rs.200/-
0315 0461 0481 1013 2655
3195 6045 7533 9644 9782
5th Prize Rs.100/-
0124 0621 1037 1273 1879
4297 6655 7733 8130 8335
6th Prize Rs.50/-
0005 1606 3030 5068 6732 8261
0051 1701 3033 5224 6757 8483
0132 1771 3166 5441 6829 8532
0153 1796 3447 5466 6873 8584
0180 1830 3499 5588 6975 8588
0184 2079 3630 5640 7215 8702
0306 2224 3641 5687 7277 8740
0321 2301 3759 5761 7296 8746
0426 2454 4038 5991 7507 8779
0480 2484 4247 6095 7510 8957
0794 2635 4365 6137 7593 9006
1087 2733 4433 6187 7647 9208
1107 2762 4447 6264 7784 9265
1145 2835 4594 6418 7842 9303
1243 2842 4677 6446 8042 9754
1347 2883 4814 6455 8186
1388 2959 5023 6657 8241

**DEAR SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 756145
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
12342 39766 43904 50140 58062
58598 62252 75925 83325 92345
4th Prize Rs.200/-
2063 2318 4161 4979 5219
5678 6391 7962 9806 9866
5th Prize Rs.100/-
0096 1289 1484 2100 2264
3172 4800 5922 8073 8742
6th Prize Rs.50/-
0005 1879 3499 5624 7242 8226
0104 1916 3524 5708 7297 8272
0186 1944 3639 5720 7439 8364
0209 1954 3809 5839 7451 8626
0262 1985 3991 6224 7573 8656
0485 2008 4021 6225 7623 9041
0617 2242 4383 6227 7733 9170
0625 2247 4440 6497 7761 9190
0627 2386 4450 6518 7812 9310
0672 2689 4459 6535 7893 9321
0679 2713 4483 6704 7909 9799
0695 2788 4634 6908 8017 9853
0971 2892 4681 7015 8020 9875
1261 3108 4778 7071 8094 9899
1311 3217 4822 7082 8100 9927
1570 3226 5099 7141 8118
1758 3386 5263 7240 8180

**THANGAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 148732
2nd Prize Rs.7000/- 54682
3rd Prize Rs.3500/-
31798 39987 63309 65134 73327
84696 84757 90718 96778 97876
4th Prize Rs.200/-
0038 0062 1839 2476 3027
5466 6852 7236 8724 9585
5th Prize Rs.100/-
3209 3456 4600 5560 5975
6253 7292 7299 9700 9978
6th Prize Rs.50/-
0000 2126 3366 4817 6590 8080
0050 2152 3595 5027 6674 8087
0168 2190 3612 5046 6713 8230
0249 2218 3629 5201 6734 8235
0470 2224 3781 5230 6764 8858
0478 2324 3790 5312 6780 8918
0587 2397 3986 5377 6835 8953
0719 2538 4094 5422 7170 9061
0808 2586 4105 5433 7210 9242
0825 2617 4214 5550 7635 9402
0870 2636 4216 5599 7642 9491
0885 2676 4359 5616 7665 9658
0890 2712 4364 5660 7672 9868
1067 2915 4477 5687 7769 9906
1223 3098 4522 6177 7859 9968
1462 3107 4766 6271 7949
1468 3252 4803 6371 8073

## THE GOVERNMENT OF BODOLAND

Results of 07/10/2024

M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 391131
2nd Prize Rs.7000/- 78092
3rd Prize Rs.3500/-
02122 04994 05495 17488 53120
59743 66558 71604 74268 79592
4th Prize Rs.200/-
3063 3389 4059 4500 4560
5653 7705 7733 8079 9828
5th Prize Rs.100/-
0890 2480 5008 5037 5370
5918 5983 7551 8052 8985
6th Prize Rs.50/-
0107 1719 3174 5061 7007 8248
0130 1767 3189 5098 7066 8326
0283 1800 3225 5131 7119 8375
0438 1849 3229 5157 7173 8397
0481 1876 3313 5161 7274 8667
0579 1879 3342 5231 7362 8772
0692 1939 3361 5354 7472 8796
0917 2306 3450 5726 7568 8861
0956 2353 3776 6139 7592 8934
1018 2356 3881 6258 7657 9118
1198 2517 3912 6276 7796 9141
1313 2526 3952 6324 7827 9246
1359 2646 4190 6345 7880 9450
1464 2686 4359 6518 7973 9517
1629 2930 4670 6816 8064 9774
1661 2938 4870 6858 8084
1705 3053 4877 6906 8188

**NALLANERAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 454859
2nd Prize Rs.7000/- 22221
3rd Prize Rs.3500/-
09397 13236 27696 36829 46753
87366 88163 90934 93428 98611
4th Prize Rs.200/-
1429 2191 2880 3146 4721
5479 6752 7141 8010 8090
5th Prize Rs.100/-
0748 0883 4143 5332 5655
5791 7698 7764 8618 9725
6th Prize Rs.50/-
0074 1289 2931 4472 6379 7728
0091 1296 2932 4504 6423 7885
0230 1547 2953 4596 6615 7958
0323 1693 3033 4747 6804 7959
0326 1868 3129 4825 6821 8195
0388 1992 3164 5109 6837 8230
0389 2031 3210 5281 6911 8422
0400 2203 3286 5301 6922 8561
0508 2504 3300 5563 6953 8590
0560 2520 3443 5774 7047 8919
0623 2537 3532 5910 7204 9045
0736 2539 3539 5962 7303 9312
1131 2679 3769 6041 7320 9589
1159 2691 3917 6107 7390 9591
1189 2849 3992 6153 7656 9794
1254 2852 4127 6190 7658
1260 2921 4295 6260 7697

**KUMARAN SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 778591
2nd Prize Rs.7000/- 01849
3rd Prize Rs.3500/-
14738 18019 19191 29180 43652
56553 60748 63301 93257 97119
4th Prize Rs.200/-
1935 2009 2427 2604 5200
5427 5562 8115 9564 9807
5th Prize Rs.100/-
0795 1909 5003 5367 5905
6522 7650 8790 8886 9443
6th Prize Rs.50/-
0145 2081 3858 5202 6486 8180
0288 2191 3943 5289 6607 8313
0379 2664 4120 5451 6781 8551
0571 2758 4195 5590 7043 8558
0594 2807 4204 5706 7149 8789
0651 2845 4205 5726 7349 8858
0785 2862 4272 5875 7448 8943
0824 3195 4318 6035 7485 9153
1033 3286 4378 6078 7515 9167
1376 3394 4396 6215 7573 9341
1425 3424 4447 6284 7586 9556
1495 3451 4512 6322 7719 9717
1957 3513 4812 6326 7820 9860
1986 3682 4841 6405 7906 9933
2024 3737 4867 6439 7923 9946
2076 3758 4903 6451 8065
2080 3847 5069 6464 8099

**VISHNU SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 637285
2nd Prize Rs.7000/- 12446
3rd Prize Rs.3500/-
03678 09476 21531 46320 50567
61603 75085 75233 85159 96878
4th Prize Rs.200/-
1669 1855 1982 4459 4745
6382 6780 8440 8546 8871
5th Prize Rs.100/-
0298 0320 0393 0696 1233
2369 4448 4551 5793 7705
6th Prize Rs.50/-
0062 0987 2607 4718 6716 7905
0101 1278 2637 4782 7016 7970
0206 1282 2717 4835 7069 8020
0257 1285 2746 4894 7090 8131
0446 1434 2893 5026 7154 8194
0477 1443 2978 5100 7172 8205
0508 1445 2990 5358 7235 8858
0509 1594 2996 5369 7308 9109
0543 1724 3018 5558 7342 9119
0555 1842 3159 5732 7425 9173
0596 1911 3296 5802 7460 9240
0641 2035 3765 5869 7524 9545
0654 2125 4084 6041 7578 9747
0656 2141 4106 6408 7760 9792
0664 2151 4231 6454 7762 9877
0723 2245 4351 6511 7800
0880 2465 4387 6585 7804

**SWARNALAXMI SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 564573
2nd Prize Rs.7000/- 16390
3rd Prize Rs.3500/-
11776 27359 39121 55436 58347
69900 73748 84309 89067 98873
4th Prize Rs.200/-
1620 2372 2504 2516 5407
6825 7455 8443 8558 9472
5th Prize Rs.100/-
0792 1721 1842 4375 5676
7063 7946 9484 9903 9920
6th Prize Rs.50/-
0066 1869 4122 5565 7114 8592
0122 1924 4301 5752 7136 8602
0162 1972 4362 5811 7302 8729
0294 2053 4374 5813 7345 9058
0910 2240 4394 5866 7413 9165
1184 2243 4406 5869 7437 9179
1219 2705 4408 5923 7441 9187
1240 2716 4484 6039 7657 9273
1269 2765 4759 6042 7669 9288
1343 3026 4829 6115 7977 9291
1553 3147 4852 6378 7991 9433
1605 3228 4915 6386 8054 9436
1712 3448 4927 6419 8202 9544
1764 3525 5281 6583 8235 9633
1767 3543 5312 6608 8362 9658
1843 3849 5330 6673 8454
1851 3875 5497 6728 8491

**LION SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 863223
2nd Prize Rs.7000/- 76483
3rd Prize Rs.3500/-
15459 19805 22677 38654 41092
55321 65385 71407 95576 98989
4th Prize Rs.200/-
0040 0923 1130 1261 1606
2453 4291 6010 6051 9688
5th Prize Rs.100/-
0192 0239 1288 2889 4586
5516 6303 7477 7945 8556
6th Prize Rs.50/-
0119 1841 3114 4608 7102 8894
0265 1933 3121 4631 7232 8901
0390 2277 3187 4777 7334 8905
0493 2331 3443 4851 7397 9063
0495 2433 3461 5173 7498 9190
0735 2654 3484 5261 7591 9299
0783 2657 3534 5461 7853 9300
1031 2678 3663 5753 7886 9449
1080 2745 3852 5869 7918 9521
1193 2749 3910 5978 8112 9553
1226 2764 3921 6390 8158 9747
1364 2809 4009 6498 8188 9852
1455 2823 4144 6834 8266 9877
1502 2971 4154 6858 8309 9884
1637 3035 4156 6859 8498 9939
1712 3093 4235 6983 8618
1762 3100 4370 7032 8830

# భారత్ పాత్ర కీలకం

>> ప్రతినిధిబృందానికి నా ఆహ్వానం అని మన బంధం శతాబ్దాల నాటిది అన్నారు. భారత్ మాల్దీవులకు అతి దగ్గరి పొరుగుదేశం అని సన్నిహిత మిత్రదేశం అన్నారు. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులకు కీలకస్థానం ఉందన్నారు. ఈ దేశంకోసం స్పందించే దేశాల్లో భారత్ ఎప్పుడూ ముందుంటుందని మోడీచెప్పారు. ఒక పొరుగుదేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించామని, మన సహకారానికి వ్యూహాత్మక దిశా నిర్దేశంచేసేలా అడుగులువేస్తున్నట్లు తెలిపారు. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువనిస్తామని, ఈక్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించామన్నారు. మీ అవసరాలకు అనుగుణంగా 400 మిలియన్ డాలర్లు, మూడు వేలకోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ ఒప్పందంపై సంతకంచేసామన్నారు. అలాగే ఒక ఎయిర్‌పోర్టు ప్రారంభించామని, 700 పక్కా ఇళ్లయూనిట్లను నిర్మించి ఇచ్చామన్నారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. అడ్డు, బెంగళూరులో దౌత్యకార్యా యాల ఏర్పాటుపై ఇద్దరునేతలు స్పందించారు.

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

>> చంద్రబాబు ప్రధాని మోడీ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలుసుకున్నారు.ఈ విషయాన్ని ఎక్స్‌లో తన వ్యక్తిగత ఖాతాలో సీఎం చంద్రబాబు వివరించారు.కేంద్ర రైల్వే ప్రాజెక్టులకు పెండింగ్ నిధుల మంజూరుతో పాటు విశాఖ రైల్వే జోన్ పురోగతిపైనా కేంద్రమంత్రి చర్చించినట్లు చంద్రబాబు తెలిపారు.డిసెంబరు నాటికి విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేసే అవకాశం ఉందన్నారు.విశాఖ రైల్వేజోన్ హామీ నేరవేర్చిన రైల్వే మంత్రికి ధన్యవాదాలు చెప్పానని తెలిపారు. ఏపీలోని మౌలిక వసతులు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడతామని చెప్పారన్నారు.ఏపీలో రైల్వే హౌరా- చెన్నై మధ్య4 లేనింగ్, 73 స్టేషన్లు ఆధునీకరణ జరుగుతుందని వెల్లడించారు,రాష్ట్రంలో మరిన్ని లోకల్ రైళ్ళు ప్రవేశపెట్టవచ్చని,ఏపీలో లాజిస్టిక్,కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.రైల్వేతో భాగస్వామ్యం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది తెలిపారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్,టీడీపీ పార్లమెంటరీ లీడరు లావు కృష్ణదేవరాయలు,ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చంద్రబాబుతో ఉన్నారు.

## ధరల అదుపునకు చర్యలు:వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

>> ఈ పరిస్థితిపై నిఘా పెట్టాలన్నారు.దళారుల ఆటకట్టించాలన్నారు. రైతుల నుంచి నేరుగా ఉల్లి, టమోటా సేకరించాలన్నారు.ఇప్పటికి 1.35లక్షల టమోటాలు,21వేల కిలోల ఉల్లిపాయలు సేకరించి రైతు బజార్లుకు విక్రయానికి పంపిస్తామన్నారు.ప్రతి కుటుంబం నిత్యం వినియోగించే టమోటా .ఉల్లి ధరలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.ఆధార్‌కార్డు ఆధారంగా వీటిని రైతు బజారులో ఏర్పాటుచేసే స్టాల్స్ ఇవ్వాలన్నారు.ఇదే సమయంలో మార్కెట్‌లో టమోటా, ఉల్లిపాయల అక్రమ నిల్వలను గుర్తించాలన్నారు.మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో టమాట, ఉల్లి కొనుగోళ్లు చేసి రైతు బజార్లలో విక్రయించాలని ఆదేశాలు.ధరలు పెరుగుదల నియంత్రించి సాధారణ ధరలకు విక్రయించే విధంగా చర్యలకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేసారు.

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

>> యన్ల స్వీడిష్ క్రోన్‌లు అంటే డాలర్లలో 1.1 మిలియన్ డాలర్లు అందుతాయి. ప్రతిఏటా నోబెల్ నిర్వాహక సంఘం ముందుగా వైద్యశాస్త్రం నోబెల్ బహుమతులనే ప్రకటిస్తుంది. సైన్స్, సాహిత్యం, మానవతాదృక్పథం విభాగాల్లో కూడా వైద్యశాస్త్రం తర్వాతనే నోబెల్ బహుమతులు ఇస్తుంది. మిగిలిన వాటిని కూడా వరుసవెంబడి ఇస్తుంది. సాహిత్యం, శాంతిస్థాపనకు చేసిన కృషి రంగాల్లో 1901 నుంచి కూడా స్వీడిష్ బిజినెస్ మాన్ ఆల్‌ఫ్రెడ్‌నోబెల్ ఈబహుమతులు అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుపొందిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌పేరిట ఈ అవార్డులు ఇస్తుంటారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మృతిచెందగా 1901నుంచి ఆయన స్థాపించిన ట్రస్టుద్వారా ఈ అవార్డులు ప్రధానంచేస్తున్నారు. శాంతి బహుమతిని మాత్రం ఓస్లోలో ఇస్తుంటారు. రెండు నార్డిక్ దేశాలమధ్య జరిగిన రాజకీయ పునరేకీకరణ సందర్భంగా శాంతి పురస్కారం మాత్రం ఓస్లోలో అందిస్తారు. జన్యునియంత్రణలో కీలకంగా ఉన్న మైక్రో ఆర్ఎన్ఎను గుర్తించడంలో వీరు ఇద్దరు కీలక కృషిచేస్తారు. గత ఏడాది వైద్యశాస్త్రంలో కొందరు ప్రముఖ పరిశోధకులకు ఈ పురస్కారాలు లభిం చాయి. 1904లో ఇవాన్ పావ్లోవ్ కుక్కలపై చేసిన ప్రయోగాల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషణ జరిపించారు. 1945లో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ ఇంజక్షన్‌ను కనుగొన్నందుకుగాను నోబెల్ పురస్కారం అందుకున్నారు. సైన్స్, సాహిత్యం, ఆర్థికశాస్త్రాల్లో బహుమతులు ప్రత్యేకంగా డిసెంబరు 10వ తేదీ జరిగే వేడుకలో అందిస్తారు. ఆరోజు నోబెల్ వర్ధంతి కావడంతో అదేరోజు స్టాక్‌హోం సిటీ హాల్‌లో ప్రత్యేక వేడుకగా నిర్వహించి పురస్కారా లను అందిస్తారు. అదేరోజు ఓస్లోలో నోబెల్ శాం తిపురస్కారం అందచేస్తారు. ఇతరత్రా ఈపురస్కా రాలు వివిధ విభాగాల్లో మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్య విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారంరోజు నోబెల్ శాంతిబహుమతి 14న అర్థ శాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 08-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.11.18,
జ్యేష్ఠ తె.4.07,
వర్జ్యం ఉ.8.24, 10.07,
దు.ఉ.8.30-9.18, 2) రా.10.45-11.33
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.6.40-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** భూములు, గృహం కొనుగోలు చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** స్థిరమైన ఉద్యోగం లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కించు కొంటారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** షేర్లు, భూముల క్రయ విక్రయా లలో ప్రోత్సాహకరంగా వుండును. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచు కొంటారు.

**సింహం:** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

**కన్య :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోగొట్టుకున్న వస్తువులు, పత్రాలు లభ్యమవుతాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుండును.ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో చురుకుగా పాల్గొంటారు. విందు,వినోదాలు శుభకార్యాలలో చురుకగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.స్వల్పధనలాభం.

**మకరం:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కుంభం:** చాకచక్యంగా దీర్ఘకాలిక సమస్య లను పరిష్కరించుకొంటారు. ప్రముఖుల నుండి కీలకసమాచారం అందుతుంది.

**మీనం :** సంతానం నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. కుటుం బంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-10Pg3exHMNWJQE.qxd:8-10Pg3exHMNWJQE.qxd 01/01/01 8:43 AM Page 1



## వరద బాధితులకు రెడ్‌క్రాస్ సాయం..

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దిల్లీలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయం ముందుకొచ్చింది. ముంపు బాధిత ప్రాంతాల్లో తీవ్రంగా నష్టపోయిన న్యూ రాజీవ్‌నగర్‌లోని 1100 కుటుంబాలకు సుమారు రూ.కోటి విలువగల వంట సామగ్రి దుప్పట్లను పంపిణీ చేసింది. విజయవాడలోని రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సొసైటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.కె.ఫరిడా చేతుల మీదుగా సామగ్రిని అందజేశారు. వారు మాట్లాడుతూ జెనీవాలోని అంతర్జాతీయ ప్రధాన కేంద్రం పంపిన నిధులతో జాతీయ సంస్థ తమ అభ్యర్థనల మేరకు సామగ్రిన కొనుగోలు చేసి, పంపిందని పేర్కొన్నారు. వరదల సమయంలో వైద్య శిబిరాల నిర్వహణతోపాటు ఆహార, నీటి ప్యాకెట్లు అందజేసినట్లు చెప్పారు. దేశంలోనే తొలిసారిగా విజయవాడ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 49 కళాశాలల విద్యార్థులతో క్లైమెట్ యాక్షన్ గ్రూపులు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి రామారావు, బాలాజీ పాల్గొన్నారు.

## స్కందమాతగా జ్ఞానప్రసూనాంబ - మహాచండీదేవిగా ముత్యాలమ్మ


శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్కందమాత అలంకారం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్స వాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సోమవారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచు స్థలంలోనూ శీతలాంబ ఆలయం, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది.సోమవారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవాని మాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మగుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత అలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళ కళ లాడింది.ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానోఆకట్టుకుంటున్నాయి. ఆలయం లోనికి భక్తులు ఉదయం నుంచి వస్తుంటారు కాబట్టి మహిళా భక్తులు ప్రధాన ఆలయంలో దర ్శనం చేసుకుంటున్నారు. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అఅంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారువీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మి అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటేత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్స వాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రతి రోజూ పట్టణంలోనూ, చుట్టుపక్కల ఉన్న కళాకారులతో సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## లాటరీలో పాల్గొనేందుకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చు:నిషాంత్‌కుమార్



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియలో పాల్గొనేందుకు ఎవరైనా దరఖాస్తు దారు. అతని తరపున ఇతర వ్యక్తులకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. మద్యం విదానంలో ఒక వ్యక్తి ఒక దుకాణానికి లేదా వేర్వేరు దుకాణాలకు ఎన్ని దరఖాస్తులైనా సమర్పించే అవకాశం కల్పించామన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల తరపున వారి ప్రతినిధుల్ని లాటరీలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీనికోసం స్వీయ ధ్రువీకరణ సంబంధిత గుర్తింపు ఐడీతో నిర్దేశిత నమూనాలో అధికారులకు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు

## నేటి గరుడసేవకు ఏర్పాట్లు పూర్తి

### -2 లక్షలమంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం

### టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు,చౌదరి



**తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత వున్న గరుడవాహనసేవ మంగళవారం (నేటి)రాత్రి జరగనుంది. సాయంత్రం 6.30గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 2లక్షల మంది భక్తులు ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్స వాలకు దసరా సెలవులు రావడంతో ఇప్పటికే తిరుమలభక్తజనసంద్రంగా మారిపోయింది. గరుడసేవ ఏర్పాట్లుపై తిరుమలలో మీడియాతో ఇఒ,అదనపు ఇఒలు మాట్లాడారు. నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వున్నాయన్నారు. తిరుమలలో మొత్తం 27ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 11గంటల నుండే భక్తులను గ్యాలరీల్లోకి అనుమతినిస్తారు. నిరంతరాయంగా భక్తులకు సాంబార న్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, టీ,పాలు, కాఫీ తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు, పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారని, భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ఉద్యోగులు అందుబాటులో వుంచామని తెలిపారు. తిరుమలలో 8వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు పంపుతామన్నారు. భక్తులకు సంతృప్తికరంగా మూలవర్ల దర్శనం ,గరుడసేవవాహన వీక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు, ప్రణాళికలు సిద్ధం చేసుకుని అంకితభావం సేవలందిస్తారన్నారు.

## స్వామివారి చెంత సేవకులుగా తన్మయత్వం

### - వాహనసేవలో ఆకట్టుకున్న కళాప్రదర్శనలు



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో వేంకటేశ్వరునిగా తనను ఏ విధంగా శరణు జొచ్చిన భక్తులను అదేవిధంగా కాపాడుతానని ఇచ్చిన మాటతో దేవుని కొలిచేందుకు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలివస్తుంటారు. తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో సోమవారం ఉదయం కల్పవృక్షవాహన సేవలో జార్ఖండ్,కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాలు ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వికారాబాద్ అశోక్ బృందం కోయనృత్యం,కేరళడ్రమ్స్, జార్ఖండ్‌కు చెందిన కళాకారులు ఛండాలి నృత్యం అద్భుతంగా నిలిచాయి. ఆలయ నాలుగుమాఢవీధుల్లో భక్తితో సేవకులైన జనులు తమకు తోచినరీతిలో ఆడిపాడారు. అప్స రసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో నేడు భక్తితో కలియుగంలో భక్తులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులవుతున్నారు.

## తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేద్దామనుకున్నారు : కాదంబరి జత్వాని

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పుడు కేసు పెట్టి,తనను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేయాలన్న పథకానికి ఉన్నత స్థాయిలోనే కుట్ర జరిగిందని నటి కాదంబరి జత్వాని ఆరోపించారు.ఇందుకు అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారి కేంద్ర కార్యాలయంలోనే వ్యూహరచన చేసారన్నారు. నాటి విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీలను నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులు సీఎంవో కార్యాలయానికి జనవరి 31న పిలిపించారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ . పోలీసు ఉన్నతాధికారులతో కుమ్మక్కయ్యారు. అందుకే నాపై ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే విమాన టికెట్లు బుక్ చేసుకుని విశాల్ గున్నీ బృందం ముంబయికి వెళ్లింది. అని బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది. శనివారం విజయవాడలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఆమె వాంగ్మూలానికి న్యాయాధికారి నమోదు చేసుకున్నారు. ఆమెతో పాటు సాక్షి అయిన గొరపర్తి శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని నమోదుచేశారు. పారిశ్రామికవేత్తపై నేను పెట్టిన అత్యాచారం కేసును వెనక్కి తీసుకోవాలనే ఒత్తిడిలోనే ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయగానే ఆఘమేఘాలపై ముంబయి వచ్చి నాతో పాటు తల్లిదండ్రులనూ అరెస్టుచేయడం కుట్రలో భాగమే. పోలీసు కస్టడీలో నన్ను ఉదయం 8 గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకు మగ పోలీసు అధికారులే విచారించారు. ఏసీపీ హనుమంతురావు ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ నన్ను విచారించారు. ముంబయి కేసును వెనక్కి తీసుకోవాలని బెదిరించారు .వైకాంగ్రెస్ పా నాయకుడు కుక్కల విద్యాసాగర్ ఫోర్జరీ ఒప్పంద పత్రాన్ని సృష్టించి కట్టుకథ అల్లారు. నన్ను పెళ్లి చేసుకోవాలని విద్యాసాగర్ తెచ్చిన ప్రతిపాదనను 2015లో నే తిరస్కరించా . దీన్ని మనసులో పెట్టుకుని కుట్రకు పాల్పడ్డాడు.

ముంబయిలో నన్ను నా తల్లిదండ్రులను అరెస్టుచేసిన సమయంలో అప్పటి కేసు విచారణ అధికారి సత్యనారాయణ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, శ్రీను, ఏడీసీపీ రమణమూర్తి , ఎస్. ఐ షరీఫ్, దుర్గ తదితరులు నా పట్ల దురుసుగాప్రవర్తించారు. నా ఫోన్‌ను జనవరి 1 నుంచే ట్రాకింగ్ పెట్టి నా కదలికలను తెలుసుకున్నారు.నా తాత్కాలిక డ్రైవర్‌ను బంధువుగా చూపించి అతనికి అరెస్టు సమాచారం చేరవేసినట్లు రిమాండ్ రిపోర్టులో చూపించారు. పోలీసులుబోగస్ పత్రం, తప్పుడు సాక్షులను పెట్టి నమోదుచేసిన కేసు వల్ల నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగింది అని న్యాయాధికారికి ఇచ్చిన వాంగ్మూలంలో కాదంబరీ జెత్వానీ పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అద్భుతం

### - మంత్రి సంధ్యారాణి



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు టిటిడి కల్పించిన సదుపాయాలు బావున్నాయని రాష్ట్రమంత్రి సంధ్యారాణి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'కల్పవృక్ష'ం పై కోనేటిరాయుడు



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై కన్నులపండువగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్స వాలలో నాల్గవరోజు సోమవారం ఉదయం వేణుగోపాలస్వామి అలంకారంలో శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనాన్ని అధిరోహించారు. ఉదయం నిత్యకైంకార్యలు పూరి చేసుకు న్న తరువాత ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని కల్పవృక్షవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి.

ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని హోటళ్లు, దుకాణాలు సీజ్


**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమలలో భక్తులను ధరల దోపిడీ చేస్తున్న హోటళ్ళు ,దుకాణాలను టిటిడి విజిలెన్స్,రెవెన్యూ విభాగం సీజ్ చేస్తోంది. వరుసగా చేపట్టిన ఈ దాడుల్లో ఇప్పటికే పలు దుకాణాలు శాశ్వతంగా మూసివేయించారు. తాజాగా బ్రహ్మోత్స వాల వేళ భక్తులను అధికధరలకు దోపిడీ చేయడం, శుభ్రత పాటించకపోవడంతో పిఎసి 2 మాధవనిలయం వద్ద అధికధరలకు ఆహారపదార్థాలు విక్రయిస్తున్న టీదుకాణం, రెండుఫ్యాన్సీ షాపులు సీజ్ చేశారు. గోవర్ధనసత్రాల వద్ద టిటిడి నిబంధనలు అతిక్రమించిన అపరిశుభ్రంగా ఉన్న ఐదు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లను సీజ్ చేశారు. పిఎసి 1వద్ద 3 హాకర్‌లైసెన్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయించి లైసెన్స్ పత్రాలు తీసుకున్నారు. ఇంకా పలువురు నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు.

## బెంగళూరుకు లడ్డూలు నిలుపుదల

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో బ్రహ్మోత్స వాలు జరుగుతుండటంతో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. ఈ కారణంగా బెంగుళూరులోని తిమ్మప్ప ఆలయానికి లడ్డూలను టిటిడి తాత్కాలికంగా సరఫరా నిలిపివేసింది. కొండపై నుండి లడ్డూలు సరఫరా చేసే వాహనాల రాకపోకల్లో తేడాతో ఈనెల 12వ తేదీ వరకు బెంగుళూరుకు లడ్డూలు నిలుపుదలచేశారు.

## రాజంపేట ట్రెజరీలో మాయమైన పురాతన నాణేలు స్వాధీనం

### ట్రెజరీ అటెండర్ అరెస్ట్ - డీఎస్పీ ఎన్.సుధాకర్


పోలీసులు స్వాధీనం చేసుకున్న పురాతన నాణెలు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో తనపై అధికారి ఇబ్బందులు పెడుతుండటంతో సహించలేక ఆయన్ను కూడ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో చివరకు కటకటాలు పాలైన ఉద్యోగి వదంతం ఇది. జిల్లాలోనే ట్రెజరీలో పురాతన నాణెలు మాయం అయిన కేసులో రాజంపేట ట్రెజరీలో పనిచేస్తున్న అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని మీడియా ఎదుట రాజంపేట డీఎస్పీ ఎన్.సుధాకర్, సీఐ ఎల్లంరాజులు హాజరు పరిచారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ రాజంపేట ఎస్‌టీఓ రమేష్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని ఇబ్బంది పెట్టినట్లు నిందితుడు తెలిపారన్నారు. ఈ కక్షతో ఎలాగైన రమేష్‌రెడ్డిని ఇరుకున పెట్టాలన్న ఉద్ధేశంతో అటెండర్ గత నెల 13న మధ్యాహ్నం సమయంలో స్ట్రాంగ్ రూం తెరచి ఉండటం చూసి గుట్టుచప్పుడు కాకుండా అందులో ఉన్న పురాతన నాణెలు, బంగారు వస్తువులు కాజేశాడు. వీటిని పుల్లంపేట తహసీల్దార్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే ఓబుళవారి పల్లె పోలీసులు రెండేళ్ల క్రితం 12వేల నగదును స్ట్రాంగ్ రూంలో ఓ కేసుకు సంబంధించి భద్రపరిచారన్నారు. ఈ సొమ్మును కూడ అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డి గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. అయితే గత నెల 21న ఓబుళవారి పల్లె పోలీసులు డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని ట్రెజరీకి వచ్చారు. దీంతో స్ట్రాంగ్ రూం తెరచి చూడటంతో అటు పురాతన నాణెలు(బంగారు నిధి) లేని విశయాన్ని ఎస్‌టీఓ పసిగట్టారన్నారు. ఈ విశయాన్ని జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్ రాజంపేట అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. డిటీఓ ఫిర్యాదు మేరకు రాజంపేట అర్బన్ సీఐ ఎల్లంరాజు ఇన్విస్టిగేషన్ చేశారన్నారు.

అటెండర్‌పై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. కడప ఎర్రముక్క పల్లెలోని విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన 20.800గ్రాముల పురాతన నాణెలు, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12వేల నగదు మాత్రం విష్ణువర్ధన్ రెడ్డి సొంత ఖర్చులకు వాడుకున్నట్లు అంగీకరించాడని పేర్కొన్నారు. ఈ కేసును త్వరగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దర్యాప్తు అధికారులను అభినందించారని పేర్కొన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

## సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే భవిష్యత్తు



**విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** సెయిల్ లో కలిపితేనే స్టీల్‌ప్లాంట్ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం ఉంటుందని ఇప్పటికే కేంద్రఉక్కుశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్ టర్ సాగి విశ్వనాథ్ రాజు అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖస్టీల్ ప్లాంట్ సమస్యపై ఎంపీలు ఎమ్మెల్యేలు తో నారా లోకేష్ సమీక్ష నిర్వహించారని సెయిల్ సభ్యునిగా తనను ఆహ్వానించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అంతా కలిసి సెయిల్ లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనమే అని తీర్మానించార న్నరు. సెయిల్ లో స్టీల్ ప్లాంట్ కలిపితే ఉక్కు టన్నుకు 10వేలు తగ్గుతుందని. ఏడాదికి ఒక బొడ్డు విషయంలో 1200 కోట్లు అదనంగా చెల్లిస్తున్నారని. ఏపీ నుంచి ప్రజా ప్రతినిధులు అంతా కలిసి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ఉద్యమానికి అభినందనలు తెలిపారని చెప్పారు. ఎక్కడ ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఉద్య మాన్ని చేస్తున్నారని సెయిలలో ఉన్న పాలసి స్వల్ప మార్పు చెయ్యాలని మంగళవారం ఢిల్లీలో స్టీల్ ప్లాంట్ మీద కీలక సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారని. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ కూటమి ఎంపీలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత ్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ తీసేసి అక్కడ రాజధాని భవనాలు నిర్మాణం చేయాలని ఆలోచిం చిందని. స్వయంగా అప్పటి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ విషయం వెల్లడించారని చెప్పారు. ఒక్కసారి సెయిల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయి ఆయన అభిప్రాయపడ్డారు.

### శ్రీవారి దర్శనంచేసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ - మాధురితో రావడంపై విమర్శలు

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ సోమవారం ఉదయం తిరుమలకు మాధురితో కలసి వచ్చారు. ఆయన ఆమెతో కలసి రావడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కుటుంబసభ్యులుండగా ఏడుకొండలవాని దర్శనానికి ఎంఎల్‌సి తన ప్రోటోకాల్‌లో ఆమెను తోడుగా తీసుకురావడం విమర్శలు వ్యక్తమయ్యాయి. సోమవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com.**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 06 | Karimnagar, Kurnool, Mahabubnagar, Secunderabad - I, Secunderabad - II, Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/ | 03 | Golconda & Secunderabad-I (02) |
| Medical Officer | MBBS | 75,000/- | 24 | Anantapur, Eluru, Giddalur (03), Golconda (02), Guntur (02), Kadapa, Khammam, Karimnagar, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad - I (07) & Vijayawada (02) |
| Gynaecologist | MD/MS in General Medicine | 1,00,000/- | 01 | Secunderabad-I |
| Dental Officer | BDS | 75,000/- | 08 | Anantapur, Eluru, Golconda, Kurnool, Mahabubnagar, Secunderabad - II (02) & Vijayawada |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 03 | Anantapur, Mahabubnagar & Secunderabad - II |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 12 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad - I (02), Secunderabad - II & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 07 | Anantapur, Golconda, Guntur, Karimnagar, Mahabubnagar Secunderabad-I, Secunderabad-II |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces). | 28,100/- | 01 | Golconda |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 03 | Kadapa, Kurnool & Mahabubnagar, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | Chittoor, Giddalur & Golconda |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking, Computer Application | 28,100/- | 01 | Secunderabad - I |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Khammam & Vijayawada |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Anantapur, Eluru, Guntur, Khammam, Mahabubnagar & Nellore |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 05 | Eluru, Giddalur, Guntur, Khammam & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Golconda, Kadapa, Khammam, Karimnagar, Mahabubnagar, Secunderabad - I & Secunderabad - II |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 05 | Golconda, Karimnagar, Kurnool, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 02 | Golconda & Vijayawada |
| Poen | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 01 | Secunderabad - I |

**Please Read All Instructions Carefully - (2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see **website www.echs.gov.in**.Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No 07382361574 & email ID: echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **20 Oct 2024 (1800hours).** Any application received after **20 Oct 2024** will not be accepted. **Online applications will not be accepted. (4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW.**


ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో, దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.

-స్వామి వివేకానంద

# పొంచి ఉన్న పాల సంక్షోభం!


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నం ఏమాత్రంఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పౌష్టికాహారంగా, వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులాఅంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారుకరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. ఇదేదో మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. ప్రధానంగా పెరుగుతున్న అవసరానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెంచడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కొరతను తీర్చేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. భారత దేశంలోనేకాదు, ప్రపంచవ్యాప్తంగా కల్తీపాలు మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణమిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో న్యాయస్థానాలు కూడా కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సంఘటనలు బయటపడినప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాగాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. భారత్‌లో యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు. దేశవ్యాప్తంగా ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్టు అనధికార అంచనాలు. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. వాస్తవంగా పాల కొరత సమస్య ఈనాటిది కాదు. 1970కి పూర్వమే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం భారీగా ఉండడంతో దాన్ని అధిగమించేందుకు దేశంలో శ్వేతవిప్లవానికి నాందిపలికారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతులను ప్రోత్సహించారు. మొత్తానికి అటు ప్రభుత్వం, ఇటు రైతులు చేసిన కృషి ఫలితంగా 1998 నాటికి అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా భారత్ అవతరించింది. 2022-23 దేశీయంగా రోజువారీ తలసరి పాల లభ్యత నాలుగువందల యాభై తొమ్మిది గ్రాములు. ప్రపంచ సగటు కన్నా అధికస్థానంలో నిలబడింది. అటు రైతులకు కూడా ఎంతో చేయూతగా మారింది. దాదాపు ఎనిమిది కోట్ల మందికిపైగా రైతులకు అంతోఇంతో ఉపాధి కల్పిస్తుంది. గత దశాబ్దకాలంలో పాల ఉత్పత్తి ఆరుశాతం వృద్ధి చెందింది. కానీ ఉత్పత్తితోపాటు సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దాణా ధరలు అందుకోలేనంతగా పెరగడంతో పోషకాలతో కూడిన మేత కరవు ఏర్పడింది. ప్రభుత్వం కల్పిస్తున్న పశువైద్యం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. ఇటీవల కాలంలో కార్మికుల కొరతతోపాటు సమస్యలు కూడా పెరగడంతో చాలా డెయిరీలు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో ఉన్నాయి. కేవలం పాడినే నమ్ముకున్న రైతులు నష్టాలఊబిలో కూరుకుపోతున్నారు. మరోక పక్క డెయిరీ ఉత్పత్తులైన పెరుగు, ఐస్‌క్రీమ్, నెయ్యి, వెన్న, పన్నీరు తదితరాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఆ స్థాయిలో పాల ఉత్పత్తులు పెరగడం లేదు. వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు విపరీతంగా కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీఎత్తున కల్తీ తనిఖీల్లో వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఇప్పుడు తాజాగా సాక్ష్యాత్తు తిరుపతి వెంకన్న ప్రసాదం లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లుబుకాయి. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం కమిటీని కూడా వేసింది. డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కల్తీ పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ముఖ్యంగా దాణా నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఈపరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో, పథకాలతో ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి పాల పదార్థాలను ఉత్పత్తి చేస్తూ విదేశాలకు ఎగుమతులు చేయాలి. పశువైద్య సేవలను మరింతగా విస్తరించే ఏర్పాటు చేయాలి. అప్పుడే పాల కొరత సమస్యను అధిగమించి కల్తీ ముప్పు తప్పుతుంది.

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిసా

మనకు గల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

# యుద్ధాలతో మరింత ఆర్థిక సంక్షోభం

**ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి.**



డాక్టర్ చిట్యాల రవీందర్

రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్-హమాస్ యుద్ధాలు ఒక ప్రపంచవ్యాప్త సంక్షోభానికి దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు కేవలం ఆయా దేశాలకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలకు ప్రభావం చూపిస్తున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, ప్రజల జీవన విధానాలు ఇలా అన్ని విభాగాల మీద యుద్ధాల ప్రభావం తీవ్రంగా కనపడుతోంది. ఈ రెండు ప్రధాన యుద్ధాల కారణంగా జరుగుతున్న పరిణామాలు, ఆర్థిక అస్తవ్యస్తానికి కారణం అవుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరిగిన ఘర్షణలకు ఒక చారిత్రక నేపథ్యం ఉంది. 2022లో మొదలైన ఈ యుద్ధం నిజానికి సోవియట్ యూనియన్ కాలం నాటి భౌగోళిక, రాజకీయ విభేదాలకు పునాదిగా ఉంది. రష్యా, ఉక్రెయిన్‌పై చేసిన దాడి వారి పొరుగువారి గుండెల్లో భయాన్ని నింపింది. ఆ ప్రాంతంలో దౌత్య సంబంధాలు సంక్లిష్టమైన పరిస్థితులకు దారితీశాయి. ఉక్రెయిన్ ఎల్లకాలం ఒక సమాధాన పూర్వక పరిష్కారం కోరుకుంటూ వచ్చినప్పటికీ, పరిస్థితులు మరింత దిగజారాయి. ముఖ్యంగా నాటో, పాశ్చాత్య దేశాల మద్దతుతో ఉక్రెయిన్ తాము స్వతంత్రతను కాపాడుకోవాలని నిర్ణయించుకుంది. ఈయుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ మౌలిక సదుపాయాల ధ్వంసం ఒక విపత్కర దశలోకి చేరుకుంది. విద్యుత్‌గిడ్లు, నీటిపారుదల వ్యవస్థలు, రవాణా మార్గాలు, అనేక ముఖ్యమైన సౌకర్యాలు నాశనం అయ్యాయి. ఈ విధ్వంసం అనేక శతాబ్దాల సాధనను, ప్రగతిని తుడిచిపెట్టేసినట్టుగా చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ రెండు దేశాలూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైనవి. ఉక్రెయిన్, గోధుమల, సన్‌ఫ్లవర్ ఆయిల్, ఇతర కీలక వ్యవసాయ ఉత్పత్తుల ప్రపంచ దిగుమతి, ఎగుమతుల్లో ప్రధాన పాత్ర వహిస్తోంది. అలాగే రష్యా గ్యాస్, పెట్రోల్, ఇతర ఖనిజ సంపదల రవాణాకు ప్రధాన కేంద్రంగా ఉంది. ఈ యుద్ధం ఆ ప్రభావాన్ని అసమానమైన స్థాయికి తీసుకెళ్లింది. రష్యా మీద విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా ఆయా ఉత్పత్తుల సరఫరా గణనీయంగా తగ్గిపోయింది. గోధుమల ఎగుమతి తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార సమస్యలు తీవ్రంగా ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యదేశాల్లో గోధుమల ధరలు పెరగడం వల్ల ఆహారసంక్షోభం తలెత్తింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి పాశ్చాత్య దేశాలు రష్యాపైన ఎన్నో ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు రష్యా ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. రష్యా మీద దాదాపుగా అన్ని ప్రధాన ఆర్థిక వనరులకూ పాశ్చాత్య దేశాలు ఆంక్షలు



విధించాయి. ఉక్రెయిన్‌కి సాయంగా ఆయుధాలు, రక్షణ సంబంధ ఉత్పత్తులు అందించడంతో యుద్ధం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. పాశ్చాత్యదేశాల సహాయం ఉక్రెయిన్‌కి ప్రాణదాయకంగా నిలిచినప్పటికీ రష్యాపైన దీని ప్రభావం మరింత భీకరంగా మారింది. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఉత్పత్తి విధానాలు స్తంభించిపోయాయి. విదేశీ వాణిజ్యాలూ తగ్గిపోయాయి. ఫలితంగా స్థానిక మార్కెట్లలో ధరలు పెరిగాయి. విదేశీ పెట్టుబడులు రష్యాలో తగ్గడంతో ఆ దేశానికి ఉన్న నాణ్యతను తగ్గించాయి. అంతర్జాతీయ సంస్థలు రష్యా నుండి ఉపసంహరించుకోవడం కూడా, రష్యా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలను తెచ్చింది. ఇజ్రాయిల్, హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం పరిస్థితి కూడా చాలాక్లిష్టంగా మారింది. హమాస్ రాకెట్ల దాడులు, ఇజ్రాయిల్ సైనిక చర్యలు గాజా ప్రజలపై తీవ్ర ప్రతికూలతను చూపించాయి. ఇజ్రాయిల్‌కు ఉన్న ఆధునిక ఆయుధాలు, రక్షణ వ్యవస్థలు ఈ విభేదాన్ని మరింత ఉద్రిక్తతకు గురిచేశాయి. ఇజ్రాయిల్ తన ప్రజలను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుండగా, హమాస్ వారి దాడులను కొనసాగిస్తూ, ఆ దేశపు భద్రత వ్యవస్థను పాడు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ యుద్ధం అక్కడి మౌలిక సదుపాయాల ధ్వంసానికి దారితీసింది. విద్యుత్, నీటి వనరులు, ఆస్పత్రులు వంటి ముఖ్యమైన సౌకర్యాలు యుద్ధం వల్ల దెబ్బతిన్నాయి. గాజాలో వేలాది ప్రజలు తమ జీవితాలను కోల్పోతుండగా, ఇజ్రాయిల్ సైనికులపై కూడా ప్రభావం పడింది. ఈయుద్ధం ఫలితంగా ఆర్థిక సంబంధాలు కుదిపేయబడ్డాయి. ఇజ్రాయిల్‌లో సాంకేతిక రంగంలో ఉన్న కంపెనీలు కూడా యుద్ధపు పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ పెట్టుబడులు కోల్పోతున్నాయి. ఈ యుద్ధాలు కేవలం ఆదాయ దేశాలకే కాదు, సమీప ప్రాంతాలకు కూడా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాల్లో ఇంధన కొరత ఏర్పడింది. యూరోపియన్ యూనియన్ ప్రధానంగా రష్యా నుండి గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూ ఉంది. ఈయుద్ధం తర్వాత, వారు ఇతర దేశాల నుండి ఇంధనాన్ని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధం కూడా ఈ మధ్యప్రాచ్య ప్రాంతంలో దౌత్య సంబంధాలను పూర్తిగా మార్చేసింది. ఇరాన్, సిరియా, ఇతర అరబ్ దేశాలు కూడా ఈయుద్ధం పట్ల తమ ప్రతిస్పందనను వ్యక్తపరుస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి. ●

# అంతరిక్షం అంతుచిక్కని ఓ మహాద్భుతం

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో శాస్త్ర సాంకేతిక డిజిటల్ యుగపు నవ విప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంలో ఊహించలేనంతగా మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి నక్షత్ర గ్రహాలదాకా మానవుడు సృజించని తావులేదు. అర్థం చేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడానికి అంతరిక్ష పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు గ్రహశకలాలు లాంటి అతి భారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోని సూర్యమండలంలో భానుడు కేంద్రంగా ధరణితో కూడిన నవగ్రహాలు, చందమామ లాంటి సహజ ఉపగ్రహాలున్నాయి. అనేక గ్రహాల్లో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు గ్రహ ఉపగ్రహాలలో దాగిన మూలకాలు, పదార్థాల విశ్లేషణ, అంతరిక్ష గ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుగుతూనే ఉన్నాయి. భారత ప్రతిష్టాత్మక ఇస్రో సంస్థ ప్రయోగించిన 'చంద్రయాన్-3' విక్రమ్ లాండర్ విజయవంతంగా చందమామ ఉపరితలంపై వాలడం, ప్రజ్ఞారోవర్లు ఉపరితలం మీద పరిశోధిస్తూ కదలడం లాంటి అసాధారణ ఫలితాలు దేశ ప్రజలను విస్మయపరిచింది. అదే విధంగా ఇస్రో ప్రయోగించిన 'ఆదిత్య ఎల్1 విజయవంతంగా దూసుకుపోతూ 9.2 లక్షల కి.మీ దాటి గురుత్వాకర్షణ పరిధి వదిలి భానుడి గుట్టు విప్పేందుకు ముందుకు సాగుతోంది. అంతరిక్ష అంతుచూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈక్రమంలోనే ప్రతియేటా అక్టోబరు నాలుగునుండి




పది వరకు విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 06.12.1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయి. 2016లో నాసా ప్రయోగించిన 'ఓసిరిస్-రెక్స్' స్పేస్‌క్రాఫ్ట్ బెన్నెటా అనే భారీ గ్రహశకలం చేరి, యేడేళ్లుగా తర్వాత అక్కడ లభించిన గుళకరాళ్లు, ధూళి కణాల సాంపుల్స్ తీసుకొని వచ్చి ఇటీవలే ఎంపిక భూఉపరితల ప్రాంతానికి చేరడం ఓ అద్భుత ప్రయోగంగా నిలుస్తున్నది. అదేకాకుండా గతంలో భూగ్రహాన్ని ఢీకొట్టే అవకాశం ఉన్న గ్రహశకలాలను ధ్వంసం లేదా దారి మళ్లించడానికి కూడా అమెరికన్ నాసా సంస్థ చేసిన డార్ట్ ప్రయోగాలు సఫలం కావడం ప్రపంచ మానవాళికి శుభవార్తగా వ్యాపించింది. 24 నవంబర్ 2021న ప్రయోగించిన డార్ట్ స్పేస్‌క్రాఫ్ట్ 11 మిలియన్ కిమీ దూరంలో 526 అడుగుల వ్యాస పరిమాణం ఉన్న డైమార్ఫోస్' గ్రహశకలాన్ని 26 సెప్టెంబరు 2022న ఢీ కొట్టడంతో గ్రహశకలం ముక్కలు కావడం, దారి మళ్లడం జరిగింది. ఇలాంటి అద్భుత అంతరిక్ష ప్రయోగాలతో విశ్వమానవాళి మనుగడ సుగమం అవుతున్నది. డార్ట్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో భూమిని ఢీకొట్టే అవకాశం కలిగిన గ్రహశకలాల దారిని మళ్లించడానికి మార్గం సుగమం అయింది. ఈ యేడాది ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2024 థీమ్‌గా అంతరిక్షం, వాతావరణ మార్పులు అనబడే అంశాన్ని తీసుకున్నారు. విశ్వఅంతరిక్ష పరిశ్రమలో దాదాపు 22శాతానికిపైగా మహిళా శక్తి వినియోగించబడుతున్నది. అంతరిక్షంలో మహిళలు దూసుకుపోవడానికి ఐరాస 'స్పేస్ 4 వుమెన్' అనేనినాదంతో అంతరిక్ష వైజ్ఞానిక శాస్త్రం, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఎక్స్‌ప్లోరేషన్ రంగాల్లో పలు ప్రణాళికలు వేస్తున్నారు. ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయం ప్రతిపత్తిగల 'భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ' ఇస్రోను నెలకొల్పడం జరిగింది. ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ ప్రయోగించడం జరుగుతోంది. ●

# తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం!



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

నిజంగానే నిషేధిత మావో యిస్టు పార్టీకి మరోసారి కోలుకోలేని గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా ఒకేసారి 36 మందికిపైగా గెరిల్లాలు ఇటీవల అక్టోబరు నాలుగున అబూజ్ మాడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మరి కొందరు తీవ్రంగా గాయపడి ఉంటారని భావిస్తున్నారు. వీరికి చెందిన ఆధునిక ఎకె.47తో సహా పలు ఎస్ఎల్ఆర్ ఇతర ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే వారికి సంబంధించిన డాక్యుమెంట్లు విప్లవ సాహిత్యం కూడా లభ్యమైంది. ఈ సంవత్సరం ఆరంభం నుంచి మావోలకు ఇలాంటి ఎన్నో గట్టి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆయుధాలను కోల్పోతూనే ఉన్నారు. కేంద్ర కమిటీ, ఆయా రాష్ట్రాల కమిటీ సభ్యులు సైతం ఎన్‌కౌంటర్లలో కన్నుమూసిన విషయం విదితమే. తమకు పెట్టని కోటగా భావించే దండకారణ్యంలోని అబూజ్‌మాడ్ ఇకఎంతమాత్రం రక్షణ కవచం కాదని తేలిపోయింది. అయినా దింపుడు కళ్లం ఆశతో తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తా అని మావోలు నినదించడం విడ్డూరం. ప్రజాస్వామ్యవ్యవస్థలో అలాంటి యత్నాలకు, నినాదాలకు మాన్యత లేదని, ఫలవంతం కావని దశాబ్దాల క్రితమే రుజువైనా మొండిగా, మూర్ఖంగా అదే నినాదంతో ముందుకెళుతూ అమూల్యమైన పేదల ప్రాణాలను బలిఇస్తున్నారు. ఇదెంతవరకు ఆమోద యోగ్యమవుతుంది? అమరుల వారోత్సవాలు, వార్షికోత్సవాల పేరిట పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ)ను కదంతొక్కించాలని ఆశపడటం అత్యాశగానే పరిణమిస్తోంది. దాదాపు వంద సంవత్సరాలక్రితం చైనాలో అక్కడి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావో ఇలా కొండ, గుహల్లో, అరణ్యాలలో తలదాచుకుంటూ 'లాంగ్‌మార్చ్' చేసి 1949 లో విజయం సాధించాడు. కాబట్టి ఆ నమూనాలో ఆ మార్గంలో గెరిల్లా సైన్యాన్ని నడిపి విజయం సాధిస్తామని భారత మావోయిస్టులు చాలాకాలంగా కలగంటున్నారు. కాని వందేళ్ల క్రితపు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు నేడు ఉన్నాయా? అంతర్జాతీయ సమీకరణలు నిశ్చలంగా అలాగే కొనసాగుతున్నాయా? అన్న ప్రశ్నలను మాత్రం వారు వేసుకోకుండానే మార్క్స్, లెనిన్ మావో ఆలోచనా మార్గంలో ముందుకు సాగుతామని దశాబ్దాల పాటు అడవులను ఎరుపెక్కించడంలో అర్థమేముంటుంది? ఇది నిరర్థకమని అతి సాధారణ పౌరుడికి సైతం తెలుస్తోంది. అయినా మావోలు కాలం చెల్లిన ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. హేమాహేమీలైనా తమ 'థింక్‌ట్యాంక్' ఈ మాత్రం అవగాహన ఆలోచనలు లేకుండా, కుతర్కాలతో, మొండి, మూర్ఖపు వాదనలతో ఉసిగొల్పడం మహావిషాదం. చైనాలో పోరాటాన్ని ప్రారంభించిన పాతికేళ్లలోనే మావోనాయకత్వంలో ఆనాడు అధికారం చేపట్టారు. ఆ ఉచ్చదశలో అంటే 1940 దశకంలో భారత్‌లోనూ ఆ రకమైన పోరాటాలు, ఉద్యమాలు కొన్ని జరిగాయి. ఉదాహరణకు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని పేర్కొనవచ్చు. ఇక్కడ ఆ పోరాటాన్ని విరమించుకుని, 1952లో తొలి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంటామని అప్పటి సిపిఐ బీరాలు పలికింది. వారి అంచనాలు ఎంత పేలవమైనవో దీన్నిబట్టి ఊహించుకోవచ్చు.



అలా భారతదేశంలో మార్క్సిస్టు, మావోయిస్టు భావజాలానికి ఆదిలోనే హంసపాదు పడింది. భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ప్రజలే కేంద్రంగా వారి అభివృద్ధి, దేశాభివృద్ధిగా భావిస్తూ ప్రపంచంలో సగర్వంగా తలెత్తుకుని ముందుకు సాగుతున్న 'దృశ్యం' అందరికి తెలిసిందే. వామపక్ష తీవ్ర వాద భావజాలంగల వారు ప్రజల ముఖ్యంగా పేద కార్మిక, కర్షకుల పేర వారి నెపంతో 'రాజ్యాధికారం' సాధించాలని, అదీ తుపాకిగొట్టం ద్వారా మాత్రమే సాధిస్తామని స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల నుంచి కలలుకంటూ ప్రయత్నాలు ఆరంభించారు. ఆ తానులోని ముక్కలే నేటి మావో యిస్టులు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని వందేళ్లకు పూర్వమే మహాకవి గురజాడ అన్నప్పటికీ మావోయిస్టులకు 'దేశమంటే రాజ్యాధికారమే' అనిపించడం, కనిపించడం ఎంత విచిత్రం? కోట్లాదిమంది శ్రామిక జనం పేదల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం అవసరమని, తుపాకి గొట్టం ద్వారా సాధిస్తామనడం ఎంతటి అజ్ఞానం? ప్రజల పేదరికం, అమాయకత్వం, అజ్ఞానం, వెరసి బలహీనతను ఆసరా చేసుకుని మావోలు ఇలా కాలం చెల్లిన ప్రణాళికలతో పోరుబాట పట్టి వందల వేల మంది ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసేలా చేయడం, వారి సంపదతో కొనుగోలు చేసిన మారణాయుధాలు, మందుగుండు విధ్వంసానికి, వినాశనానికి ఉపయోగించడం విజ్ఞత ఎలాఅనిపించుకుంటుంది. చైనాలో మావో మరణానంతరం ఆయన సహచరుడు డెంగ్ జియావోపింగ్ అధికారం చేపట్టాక మార్క్సిజాన్ని మావోయిజాన్ని పూర్తిగా పక్కనపెట్టి కోట్లాదిమంది చైనా పేద ప్రజలబతుకు మార్చాలంటే కమ్యూనిజం కాదు, మార్కెట్ ఎకానమి ముఖ్యమని తలచి భారీవిదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచాడు. ఆ తరువాతనే అక్కడ పేదరికం, అజ్ఞానం క్రమంగా కరిగిపోసాగింది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. విచిత్రమేమిటంటే డెంగ్ జియాంగ్‌పింగ్ మార్కెట్ ఎకనామిని ఆహ్వానించిన సమయంలో అంటే 1980ప్రాంతంలో భారతదేశంలో వామపక్ష తీవ్రవాదులైన నక్సల్, మావోయిస్టులు మాత్రం మావో ఆలోచనల ద్వారానే శ్రామికజనం విముక్తి సాధిస్తారని, సోషలిజం ఫలాలు ఆస్వాదిస్తారని ప్రజల్ని మభ్యపుచ్చుతూ ఆయుధాలతో దండకారణ్యంలోకి ప్రవేశించారు. ఇదెంతపరస్పర విరుద్ధాంశం? మావో అనుచరుడిగా సహచరుడిగా దశాబ్దాలపాటు కొనసాగిన డెంగ్ ముందుచూపునకు, భారత నక్సల్స్, మావోలకు ఎంత వ్యత్యాసమో ఎవరికి వారే అంచనా వేసుకోవచ్చు. డెంగ్ విజనిస్టు తిరోగమనవాది అని ఓ ట్యాగ్ తగిలించి నిందా పూర్వక వ్యాసాలు, రచనలు చేస్తూ తమ దూకుడును ప్రదర్శించసాగారు. ఆ దూకుడు, దుందుడుకు వ్యవహారం గతఐదున్నర దశాబ్దాలుగాభారత్‌లో కొనసాగుతూనే ఉంది. దాని ఫలితాలు దేశం చవిచూస్తూనే ఉంది. అవేవీ సకారాత్మకమైనవి కావు. పూర్తిగా నకారాత్మకమైన చైనాలో తిరస్కరణకు గురైన సిద్ధాంతాలను భారత్‌లో అమలు చేసేందుకు దశాబ్దాలుగా వేలాదిమంది ప్రజల ప్రాణాలు మావోలు బలిగొనడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం ఎలా అద్భుత, వీరోచితమైన చర్య అనిపించుకుంటుందో వారికే తెలియాలి. ఆత్మ విమర్శకు, ఆత్మ పరిశీలనకు తావుఇవ్వకుండా ఇలా ప్రపంచమంతటా తిరస్కరణకు గురైన ముఖ్యంగా పొరుగు దేశమైన చైనాలోనే చెల్లుబాటుగాని సిద్ధాంతాన్ని మావోలు భారత్‌లో ఇంత విధ్వంసాలతో, బలిదానాలతో, తరాలకు తరాలను పణంగాపెట్టి నిష్ప్రయోజనకరంగా కాలం సాగదీస్తే ఎవరికి ప్రయోజనం కలుగుతోంది? ఏ వర్గానికి మేలు చేకూరుతుంది? ప్రజలు సృష్టించిన సంపద ఆధారంగానే పాలన సాగుతుంది తప్ప మరో విధంగాకాదు. ఇప్పుడు జరుగుతోంది అదేకదా? మరెందుకు అసహనం? ఎందుకంత అధికార దాహం? తుపాకిగొట్టం ద్వారానే రాజ్యాధికారమంటూ ఎందుకింత తహతహ? అందరూ నిశితంగా ఆలోచించాల్సిన అంశమే కదా? ●

# ప్రజావాక్కు



### కేంద్ర నేర దర్యాప్తు సంస్థలు నిర్లిప్తత వీడాలి!

రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల వైకాపా పాలనలో అనేక విధానపరమైన నిర్ణయాల్లో వేల కోట్ల రూపాయలు అక్రమంగా పాలకుల జేబులోకి వెళ్లినట్లు పత్రికల్లో పూర్తి ఆధారాలతో కథనాలు వస్తున్నాయి. ఇసుక, మద్యం వ్యాపారాల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర బిజెపి నేతలు కేంద్ర మంత్రులకు రాతపూర్వక ఫిర్యాదులు ఇచ్చారు. అవకతవకల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు పాలకుల ఆదేశాలను ధిక్కరించే పరిస్థితి లేదని ఇప్పుడు నీళ్లు నములుతున్నారు. అంటే అక్రమాలు జరిగినట్లు అంగీకరించినట్టే కదా? తాజాగా తిరుమల తిరుపతిదేవస్థానం వారు కొనుగోలు చేసిన నెయ్యిపైనా తీవ్ర ఆరోపణలు వచ్చాయి. చివరకు సుప్రీంకోర్టు దర్యాప్తునకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పర్యావరణ హాని ఇంతా అంతా కాదు. అయినా ఏ ఒక్క అంశంలోనూ కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేసింది లేదు. సిబిఐ విచారణకు చేపట్టిన అనేక కేసులు యేళ్ల తరబడి అంగుళం ముందుకుపోవడం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అనుమతులను వ్యతిరేకించాలి

భారతదేశం స్వాతంత్ర్యం పొందడానికి కాంగ్రెస్ పార్టీ అవలంబించిన కలుపుకుపోయే విధానం, ఐక్యత రాగం, నిర్మాణాత్మక విధానాలు, హిందూముస్లిం సమైక్యంగా ఉండాలని కోరుకుంది. ఫలితంగా మహాత్మాగాంధీని కోల్పోయింది. స్వతంత్ర భారత తొలిప్రధాని పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ సామ్యవాదం తీసుకు వచ్చారు. ఫలితంగా ఉన్నత వర్గానికి చెందిన సనాతన వాదుల ఓట్ బ్యాంకు కోల్పోయింది. నేటి కాంగ్రెస్ తెలంగాణ విడదీసింది. కన్‌స్ట్రక్షన్ కంటే డిస్ట్రక్షన్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుమతులు ఇచ్చేది ప్రభుత్వాలే.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ల కంటే కొంత పెంచి ఇస్తున్న సామాజికపెన్షన్లను అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకో వాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనేనిబంధనతో ఇబ్బం దులు కలుగుతున్నాయి. రెండో తారీఖుకల్లా పెన్షన్ తీసుకోలేక పోతే పెన్షన్లు నిలిపివేస్తారనే ప్రచారం భయ పెడుతోంది.

-బి.నరసింహారావు, నల్గొండ

### పండుగ పేరుతో అదనపు దందా

యేటా దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండగ రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ప్రయాణికుల నుంచి ఇష్టానుసారం సొమ్ము వసూలుచేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. సాధారణ రోజుల్లో వీటికి పెద్దగా డిమాండ్ ఉండకపోవడంతో ప్రయాణికుల నుంచినిర్ణీత మొత్తంలో సొమ్మును వసూలు చేస్తుంటారు. పండగ రోజుల్లో మాత్రం వీరిని నియంత్రించలేకపోతున్నారు. ఏరోజుల్లోనైనా సరే ప్రయాణించే దూరాన్ని బట్టి నిర్ణయించిన టికెట్ల ధరల ప్రకారమే ప్రయాణికుల నుంచి సొమ్మును వసూలు చేయాల నేదినిబంధన. దీన్నిఅతిక్రమించే వారిపై రవాణా చట్ట ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రవాణా శాఖ అధికారులకు ఉం టుంది. కానీఆశాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి

కేంద్ర రైల్వేశాఖ పలు స్టేషన్ల ప్రాముఖ్యతను గుర్తించి ఆ స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి. ప్రస్తుతం కొన్ని స్టేషన్‌లలో పలు రైళ్లు నిలపడం లేదు. ఈ కారణంగా ముందు స్టేషన్‌లలో దిగి చాలా వ్యయప్రయాసలతో తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి వస్తుంది. ప్రతి సామాన్యుడు రైలు ప్రయాణం కోరుకుంటాడు. కానీ ఇలా కొన్ని స్టేషన్‌లలో నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలుపుటకు రైల్వే శాఖ వారు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

నిజానికి తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థం అవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి ఒక శాతం మాత్రమే.

-బి. అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:22 AM Page 1



# రాష్ట్ర గవర్నర్ మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల కలెక్టర్,ఎమ్మెల్యే

**బాపట్ల,అక్టోబర్07,ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తన వ్యక్తి గత పర్యటనతో బాపట్లకు సోమవారం విచ్చేశారు.గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పూలబొకేతో





స్వాగతం పలికారు.అదే విధంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గవర్నర్‌కు స్వాగతం పలికి పూల బొకేను అందజేశారు.అనంతరం గవర్నర్‌తో ముచ్చటించారు.

గుంటూరు వార్త

## శ్రీమహాచండి దేవిగా జగన్మాత

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** స్థానిక కృష్ణనగర్ 1వ లైనులోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ అర్చకులు ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని శ్రీ మహాచండీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



# ఐసిఐసిఐ బ్యాంక్ ఎదుట ఖాతాదారులు ఆందోళన

**- కోట్ల రూపాయలు దోచుకున్నారంటూ బాధితుల ఆవేదన**
**- ముంబాయి నుండి ఉన్నతాధికారుల రాక**

**నరసరావుపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలోని అరండల్‌పేటలో గల ఐసిఐసిఐ బ్యాంక్ సోమవారం మూతపడింది. ఆ బ్యాంక్‌లో కోట్ల రూపాయల డబ్బులు గోల్‌మాల్ అయ్యాయంటూ వచ్చిన వార్తలతో డిపాజిట్‌దారులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో సోమవారం బ్యాంక్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. దీంతో బ్యాంక్‌కు షట్టర్లు వేసేసి అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ పోలీసులు బ్యాంక్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా



మూతపడిన ఐసిఐసిఐ బ్యాంక్

బందోబస్తును ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్ శాఖలో వారం రోజుల క్రితం కుంభకోణం వెలుగులోకి రావడంతో అక్కడ ప్రారంభమైన ఆందోళనలు నరసరావుపేటకు చేరాయి. చిలకలూరిపేటలో మోసానికి కారణమైన బ్యాంక్ మేనేజర్ నరసరావుపేటలో కూడా డిపాజిట్‌దారులను నిలువున ముంచారు. బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు సంబంధించి ముఖ్యంగా బాధితులు కోట్లలో మోసపోయినట్లు ఇప్పటికే ఆధారాలు లభించాయి. మోసం చేసిన మేనేజర్ నరేష్ నరసరావుపేట మేనేజర్‌గా ఉన్న సమయంలో రూ.50 కోట్లకు పైగానే డిపాజిట్లు, బ్యాంక్‌కు సంబంధించిన ఇతర పథకాలలోనూ బాధితులు డబ్బులు దాచుకున్నట్లు చెప్పుకొస్తున్నారు. తమ సొమ్మును మేనేజర్‌తో పాటు బ్యాంక్‌లో పని చేస్తున్న ఉద్యోగులు స్వాహా చేశారని బాధితులు చెప్తున్నారు. తమ బాండ్లను బ్యాంక్‌కు తీసుకెళ్తే దర్యాప్తు చేసి తర్వాత



బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న డిపాజిట్‌దారులు

చూస్తామని అధికారులు చెప్తున్న సమాధానం బాధితులను మరింత ఆందోళనకు గురి చేసింది. ముంబాయి నుండి బ్యాంక్ ఉన్నతాధికారులు నరసరావుపేటకు వచ్చి కొన్ని వివరాలను బాధితుల నుండి తీసుకున్నారు. బ్యాంక్ సిబ్బందిని వారు ప్రశ్నించారు. డిపాజిట్లతో పాటు గోల్డ్ లోన్‌లకు సంబంధించి ఎంత మేరకు మోసం జరిగిందనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. తమకు వృద్ధాప్యంలోనూ, పిల్లల భవిష్యత్తుకు దాచి ఉంచిన లక్షలు, కోట్ల రూపాయలను కొల్లగొట్టారని బాధితులు వాపోతున్నారు. వెంకటేశ్వరరెడ్డి అనే బాధితుడు రూ.63 లక్షలు, విశ్రాంత ఉపాధ్యాయులు రాజు రూ.8 లక్షలు, పిచ్చయ్య రూ.16 లక్షలు, కొరిటాల జగన్నాథం రూ.5 లక్షలు, జె.లక్ష్మి రూ.5 లక్షలు, రత్నవరప్రసాద్ రూ.50 లక్షలు పోగొట్టుకొని బ్యాంక్ ఎదుట లబోదిబోమంటున్నారు. వీరితో పాటు బ్యాంక్ లాకర్లలో నగదు, బంగారం దాచుకున్నవారు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. బ్యాంక్ అధికారులు తమకు ఏ విధంగా న్యాయం చేస్తారో అర్థంకాక బాధితులు పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతంగా ఉంది.

# ఇసుక సరఫరాకు ఎటువంటి కొరత లేదు

**- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ**

**తెనాలి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త) :** జిల్లాలో ఇసుక సరఫరాకు ఎటువంటి కొరత లేదని, సగటు వినియోగదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కృత్రిమ కొరత సృష్టించే సొమ్ము చేసుకోవాలనుకుంటే అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం తెనాలి విచ్చేసిన ఆమె సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చిన అర్జీలు నెల రోజులలోగా పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఇసుక కొరత అంశంపై మీడియా వివరణ కోరగా కలెక్టర్ నాగలక్ష్మీ వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 8వ తేది నుండి జిల్లాలో ఐదు స్టాక్ పాయింట్స్‌లో ఇసుకను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని



స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్‌తో పాటుగా పాల్గొని ప్రజల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. సుమారు 3గంటల పాటు వివిధ విభాగాల డివిజన్ స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 56అర్జీలు స్వీకరించగా ఇందులో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ విభాగాలకు సంబంధించి 63అర్జీలు రాగా, మిగిలినవి వ్యక్తిగత అంశాలకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు గుంటూరు వరకు రాకుండా ప్రతి నెల తెనాలిలో ప్రజా తెలిపారు. రానున్న రోజుల్లో ఇసుక కొరత లేకుండా బొమ్మువానిపాలెం, మున్నంగి, గుండిమెడల ప్రాంతాలలో నాలుగు పాయింట్లు గుర్తించి ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు తక్కువ ధరకు ఇసుకను ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ నాగలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీ సతీష్‌కుమార్, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న,డిఎస్పీ బి.జనార్ధనరావు, సిఐలు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.290కోట్లతో రాష్ట్ర రహదారులకు మరమ్మత్తులు

**-తొలిదశలో 1393రోడ్లకు 7071కిమీ మేర మరమ్మత్తులు**
**-వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లు విడుదల**
**-రాష్ట్రరోడ్లు,భవనాల శాఖమంత్రి బిసి జనార్దన్ రెడ్డి వెల్లడి**
**-రహదారుల నిర్వహణపై ఎస్‌ఆర్‌ఎంలో ఆర్ అండ్ బి వర్క్‌షాప్**

**మంగళగిరి,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని రోడ్లు,భవనాల శాఖమంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 7071కిమీ రహదారులకు సంబంధించిన 1393రోడ్లను గుంతల రహిత రహదారులుగా మార్చేందుకు రూ.290కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు."రాష్ట్ర రహదారుల



నిర్వహణ, పునరావాసం సవాళ్ళు మరియు ఉత్తమ పద్దతులు" అన్న అంశంపై నేడు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది.రోడ్లు భవనాల శాఖ,ఏపి ఎస్‌ఆర్‌ఎం,సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లు సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు.రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో మంత్రి బిసి జనార్ధన రెడ్డి దృశ్యమాధ్యమ పద్ధతి (ఆన్‌లైన్‌లో) హాజరై వీడియో సందేశాన్ని అందించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారులను గుంతలు రహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామని,ఈ విషయంలో ప్రభుత్వానికి ఏపి ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లు టెక్నాలజీ పరంగా సంపూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావడం,ఎంఓయు కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్దరణకు రూ.186కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు.రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ,గడిచిన కొన్నేళ్ళుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్న స్థితి కి చేరాయని,వీటి నిర్వహణ,పునరుద్దరణ కోసం ప్రభుత్వం అసాం,గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యాయనం చేయడం జరిగిందన్నారు.సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.రానున్న కాలంలో ఏడాదికి 9వేల కి.మీ మేరక బాగుచేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు.రోడ్ల నిర్వాహణ లోఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేందుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరమైన పరిశోధనకు సహకారం అందిస్తున్న ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన సిఎస్ఐఆర్ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిడా రోడ్ల నాణ్యతలకు సంబంధించిన పరిశోధనల గురించి వివరించారు.ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయిముల్లా తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో రోడ్ల సమగ్రాభివృద్ధి,నిర్వహణకు అవసరమైన పలు నిర్ణయాలను ఈ వర్క్‌షాప్‌లో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు,బిల్డర్స్ అసోసియేషన్ ఏపి శాఖ అధ్యక్ష,కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు,ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్లు డాక్టర్ రవితేజ,డాక్టర్ ప్రణవ్,డాక్టర్ భరత్,ఆర్ అండ్ బి ఇంజినీర్లు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**-జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** ప్రజల నుండి అందే ఫిర్యాదులు,అర్జీలు నిర్ధేశిత గడువు లోగా పరిష్కరించాలని నగరపాలకసంస్థ అదనపు



కమీషనర్ డి.శ్రీనివాస్ అధికారులకు స్పష్టంచేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాల్లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అదనపు కమీషనర్ పిజిఆర్ఎస్ నిర్వహించారు.ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు .సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 34ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13,ఇంజనీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 5,అకౌంట్స్ విభాగం 1, ఉపాసెల్ కి 1. పిర్యాదు అందాయని వాటిని నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్,ఎంహెచ్ఓ డాక్టర్ రవి,మేనేజర్ ప్రసాద్,ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపీలు, ఆర్ఓలు, ఎస్ఎస్‌లు ,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## హత్యకేసులో నందిగాం సురేష్‌కు 14 రోజుల రిమాండ్

**తాడేపల్లి,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** ఓ వృద్దురాలి హత్యకేసులో బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్‌కు మంగళగిరి కోర్టు 14రోజుల రిమాండ్ ను విధించింది.తుళ్లూరు పరిధిలోని వెలగపూడిలో 2020లో జరిగిన వృద్ధురాలి హత్యకేసులో మాజీ ఎంపి నందిగం సురేష్‌ను మంగళగిరి పోలీసులు కోర్టుముందు హాజరుపర్చగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించారు.టిడిపి కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్ ను సెప్టెంబర్ 5వ తేదిన అరెస్టు చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న సురేష్ 2020లో తుళ్ళూరు మండలం వెలగపూడి వృద్ధురాలి హత్యకేసులో గత నెలలో తుళ్ళూరు పోలీసులు పిటి వారెంట్ వేశారు.అనుమతించిన మంగళగిరి కోర్టు సోమవారం నిందితుడు నందిగామ సురేష్‌కు రిమాండ్ విధించింది.

## ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలి

**-సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ**


**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** ప్రజల నుండి అందేఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్,డిఆర్‌ఓ పెద్దిరోజా,ఆర్‌డిఓ శ్రీనివాసరావు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 160అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాల




న్నారు.పరిష్కరించిన ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు .సదరు ఫిర్యాదికి సమాచారం అందించాలన్నారు.నిర్ణీత గడువులోగా ఫిర్యాదులు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ డాక్టర్ విజయలక్ష్మీ,ఎస్ఈఆర్‌డబ్ల్యూఎస్ గుర్రం బ్రహ్మయ్య,సిపిఓ శేషశ్రీ,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ ప్రకాష్,ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్సిటీ ఏసిఈ అకాల మృతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** వర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.యోబు సోమవారం మృతి చెందారు.గతనెల 22న యోబు ఏసిఈ గా ఉద్యోగన్నతి పొందారు.యూనివర్సిటీ ఎస్సి యూనియన్,వికాస యూనియన్‌లలో కీలక పదవుల్లో విధులు నిర్వహించారు.తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,యోబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వ్యాయామ విద్య డైరక్టర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్‌కుమార్,వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్సన్,వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్ కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఎస్సీ యూనియన్ అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు,యోబుతో అనుబంధాన్ని గుర్తు చేసుకొని సంతాపం వ్యక్తంచేశారు.



# వర్సిటీలో వైల్డ్ లైఫ్ వారోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** ఏపి బయోడైవర్సిటీ బోర్డు ఆధ్వర్యంలో సోమవారం వైల్డ్ లైఫ్ వారోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వైల్డ్ లైఫ్ పై అవగాహన కల్పించారు.ముఖ్యంగా భారతదేశంలో వైల్డ్ లైఫ్ పరిస్థితులు,వలస పక్షులను ఎలా కాపాడుకోవాఇ,బయోడైవర్సిటీ కి సంబంధించి వాతావరణ మార్పులు,అందుకు నేటి యువత తీసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు.అనంతరం బయోడైవర్సిటీ వైల్డ్ లైఫ్‌పై వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.వారోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు మెంబర్ సెక్రటరీ బివిఏ కృష్ణమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.నేటి విద్యార్థులు డైవర్సిటీ పట్ల అవగాహన పెంచుకోవాలని భవిష్యత్‌తరాల మనుగడకు బయోడైవర్సిటీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్‌నుండి ఫరీదా,బయోడైవర్సిటీ బోర్డు ఆర్.బి.సి.షేక్ గాలిబ్,ఎన్‌సిసి వాలంటీర్లు,పిజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలిని మోసం చేసిన రైల్వే ఉద్యోగి

**-ఎస్పీ గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్న దివ్యాంగురాలు**

**గుంటూరు విద్య,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** గుంటూరు రైల్వే కార్యాలయంలోని ఒక



విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న దివ్యాంగురాలైన బత్తు సీతారత్నం తన తోటి రైల్వే ఉద్యోగి చేతుల్లో రూ.10లక్షలకు మోసపోయింది. ఈ మేరకు సీతారత్నం స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగతో కలసి ఎస్పీ గ్రీవెన్స్ లో అధికారులకు ఫిర్యాదు చేసింది.సీతారత్నం ఫిర్యాదుమేరకు 1355/2024పేరుతో ఫిర్యాదు నమోదు చేసిన ఎస్పీ కార్యాలయం వెస్ట్ ఎస్‌డిపిఓకు ఆ ఫిర్యాదును రిఫర్‌చేశారు. దివ్యాంగురాలికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పర్సనల్‌లోను ఇప్పించిన సాటి రైల్వే ఉద్యోగి, ఆలోను మొత్తం రూ.10లక్షల ను క్యాష్‌గా ఇప్పించి,ఆ డబ్బు తన దగ్గర ఉంచుకొని, రేపు ఇస్తా మాపు ఇస్తా అంటూ దాటవేస్తూ చివరికి నాకు డబ్బులు ఎప్పుడు ఇచ్చావు అంటూ రైల్వే ఉద్యోగి ప్లేట్ ఫిరాయించడంతో ఆందోళనకు గురైన దివ్యాంగురాలు సీతారత్నం అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్టేషన్‌లో నేరం జరగక పోవడం,మోసం చేసిన వ్యక్తితో పోలీసులు మంతనాలు జరుపుతుండడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎస్పీ గ్రీవెన్స్‌కి వెళ్ళాల్సి వచ్చిందని సీతారత్నం విలేకర్ల ముందు వాపోయారు.బాధితురాలికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## మైనర్ బాలిక, కుటుంబ సభ్యులపై అర్ధరాత్రి కత్తులతో దాడి

**చెరుకుపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని కనగాలలో ఆదివారం అర్ధరాత్రి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ కుటుంబ సభ్యులపై కత్తితో దాడి




తీవ్రగాయాలపాలైన షేక్ మస్తాన్‌వలి

చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ టి అనిల్‌కుమార్ కథనం మేరకు కనగాల గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌వలి పెద్దకుమార్తె మైనర్‌బాలిక గుళ్లపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాలలో పదవ తరగతి చదువుతుండగా రాజవోలు గ్రామానికి చెందిన కుంచల భార్గవరెడ్డి అనే మైనర్‌బాలుడు అమ్మాయిని ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా వెంటపడుతున్నాడు. విషయం తెలిసిన మైనర్ బాలిక తల్లిదండ్రులు బాలికను చదువుమాన్పించి ఇంటి వద్దనే సంరక్షించుకుంటున్నారు. ఈ నేపద్యంలో బాలిక తల్లిదండ్రులపై ద్వేషాన్ని పెంచుకున్న భార్గవరెడ్డి అర్ధరాత్రి 1.30గంటల సమయంలో తన తోటి స్నేహితుడుని తీసుకుని బాలిక ఇంట్లోకి చొరబడి కత్తితో బాలిక, బాలిక తల్లిదండ్రులపై దాడి చేశారు. ఈ దాడిలో బాలికకు, తల్లిదండ్రులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడినవారిని స్థానికులు రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కనగాలలో జరిగిన ఈ సంఘటనపై మండలంలోని ప్రజలలో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మైనర్ బాలుడు వేరే గ్రామం నుంచి తమ గ్రామంలోకి వచ్చి మరీ బాలిక ఇంట్లో కుటుంబ సభ్యులపై కత్తితో దాడి చేయటంపట్ల గ్రామంలోని బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు రహదారిపై ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపద్యంలో రేపల్లె రూరల్ సిఐ సురేష్‌బాబు ఆందోళనకారులకు నచ్చజెప్పి దాడి చేసిన వారిని 24 గంటల్లో పట్టుకుంటామని,చట్టపరంగా కఠినమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. నిందితులపై హత్యాయత్నం, పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీసంతాన లక్ష్మీగా జగన్మాత

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని శ్రీ శంకరమందిరంలో 45వ శ్రీశారద శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని సోమవారం శ్రీసంతాన లక్ష్మీగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు.ప్రతిరోజు నిర్వహిస్తున్న హోమాల్లో దక్షిణకాశి మహామంత్ర హోమం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.



## తిరుమల బ్రహోత్సవాల్లో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** తిరుమలలో జరుగుతున్న స్వామివారి బ్రహోత్సవాలను పురస్కరించుకుని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు సోమవారం స్వామివారిని



దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆయనతో పాటు జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, టిడిపి నాయకులు కొల్లూరు శ్రీధర్, నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రశాంతం : మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**రెంటచింతల, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** గత ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రెంటచింతలలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమాలు తప్ప ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదన్నారు. నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వైకాపా మతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ



చేయడం క్షమించరాని నేరమన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రభుత్వం ఉచిత ఇసుక అందిస్తుందని, సామాన్య ప్రజలు కూడా నేడు నిర్మాణాలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా వైకాపా నేతలు కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.

# నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలు పక్కాగా ఇవ్వాలి

**బాపట్ల, అక్టోబర్07,(ప్రభాతవార్త):** నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలు పక్కాగా ఇవ్వాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరి జయలక్ష్మి ఆదేశించారు. సోమవారం



రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె విక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్దంగా రిజిస్ట్రేషన్ జరిగినవి చట్టాన్ని ఉల్లంఘించిన వాటి వివరాలు స్పష్టంగా పంపాలని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన వివరాలను పునఃపరిశీలించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవం ఆధ్యాత్మిక వైభవం

**రెంటచింతల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** మండలంలోని పలు ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని సోమవారం వివిధ రూపాల్లో అలంకరించారు. శ్రీవాసవీ మాత జంక్షన్‌లోని దుర్గాదేవి సంతానలక్ష్మీదేవిగా, సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ అమ్మవారు గాయత్రీదేవిగా, సుబ్బన్నతోట శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం శ్రీచౌడేశ్వరి, రామాలయం, రెంటాల, తుమ్మకోట, కొత్తపాలువాయిలోని తిరుపతమ్మ వారిని శోభాయ మానంగా తీర్చిదిద్దారు. జంక్షన్‌లో వరుసగా 28వ సంవత్సరం అన్నదానం నిర్వహించారు. మహిళలు సామూహిక శ్రీలలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. కుంకుమార్చన పూజలు జరిపారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాలను విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ప్రసాదాలు పంపిణీ చేసి లక్కీడిప్ ద్వారా బహుమతులు ప్రదానం చేశారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి రాజాను గెలిపించుకుందాం : ఎమ్మెల్యే జూలకంటి

**రెంటచింతల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తెదేపా తరఫున బరిలో ఉండే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలుపించుకోవడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. విద్యాకేంద్రంగా పేర్గాంచిన రెంటచింతలలో డిగ్రీ పూర్తి చేసిన వారందరూ ఓటరుగా నమోదు చేయడానికి నేతలు కృషి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెదేపా మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డి, పీహెచ్‌సీ మాజీ ఛైర్మన్ బి.రామకృష్ణ, మాజీ డీసీ ఛైర్మన్ ఎన్.నరసింహారావు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ ప్రభురాజ్‌యాదవ్ ఉన్నారు.

# అన్నదానంతో సేవ

## -28 ఏళ్లుగా దుర్గగుడిలో అన్నదానం

**రెంటచింతల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** కాలానికి అనుగుణంగా మార్పులు సహజమే అయినా, సంప్రదాయాలను అందిపుచ్చుకోవడంలో జనం ముందుంటున్నారు. ప్రధానంగా ఆధ్యాత్మిక పరమైన అంశాల్లో మంచి మార్పులు వస్తుండగా చాలాచోట్ల మానవసేవే మాధవసేవ అనే సూక్తిని పాటిస్తూ పండుగల పర్వదినాల్లో పలుచోట్ల ఉచిత అన్నదానంలో పాలువాయి జంక్షన్‌లోని కనకదుర్గ ఆలయ ఛైర్మన్ ఏచూరి సాంబశివరావు ముందున్నారు. అనేక గ్రామాలకు కూడలిగా ఆర్అండ్‌బీ రహదారికి పక్కనే ఉన్న ఆలయంలో గత 28 ఏళ్ల నుంచి అన్న సంతర్పణ చేస్తున్నామన్నారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ అన్నదానం విజయవంతంగా నడుస్తుండటం పట్ల ఛైర్మన్ సాంబశివరావు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వేద విద్యార్థులకు నూతన వస్త్రాల పంపిణీ

**గుంటూరు విద్య,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** బ్రాడీపేట బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో దేవిశరన్నవ రాత్రుల సందర్భంగా దాతల సహకారంతో బ్రాహ్మణ స్త్రీలకు,వేద పాఠశాల్లో చదువుతున్న వేద విద్యార్థులకు నూతన వస్త్ర వితరణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి సమితి అధ్యక్షులు రంగావఝల లక్ష్మీపతి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా వావిలాల సత్యం పాల్గొన్నారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ బ్రాహ్మణులు స్వాతంత్ర్య ఉద్యమంలో ధన,మాన,ప్రాణాలు ఫణంగా పెట్టి



స్వాతంత్రం సంపాదించిరి,ఇప్పుడు సేవా సమితి వారు బ్రాహ్మణుల ఉన్నతి కొరకు సేవలు చేయడం వృద్ధాశ్రమ నిర్వాహణ,పేద బ్రాహ్మణ విద్యార్థుల కొరకు వసతిగృహం నిర్వహణ ఇలా చాలా కార్యక్రమాలు చేయడం ముదావహం.రాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలతో బ్రాహ్మణ సేవ సమితి అభివృద్ధి చెందాలని తెలిపారు.బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమ సమన్వయకర్త పాతూరి శ్రీనాధ్,కార్యదర్శి తుళ్ళూరు ప్రకాష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆదిరాజు శ్రీధర్,గొల్లపూడి రామకృష్ణారావు,కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ,కార్యవర్గ సభ్యులు జివిఎల్ఎన్ సంజీవరావు,మతుకుమల్లి కోదండ రామారావు,పొత్తూరు మురళీమోహన ,మాదల వెంకటకృష్ణ,కటక రాజు.సాయిబాబా శర్మ,బండారుపల్లి ప్రసాద్,సంబరాజు రవికుమార్,అవ్వారి మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభవానీ దేవిగా పూజలందుకుంటున్న జగన్మాత

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని శ్రీ భవానిదేవీగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి రంగనాయకి అమ్మవారి వైభవంపై ప్రవచనం అనంతరం ఉపన్యాస భూషణ గుడిమెళ్ళ కూర్మనాధన్ స్వామి శ్రీతత్వమును,ప్రకృతి తత్వము అనే అంశంపై ప్రవచనం చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ప్రత్తిపాటి

## -సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ అర్జీలు సమర్పించండి


**యడ్లపాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం జరిగిందని, దీనిని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా పిలుపు నిచ్చారని, ప్రతి వారం నియోజక వర్గ పరిధిలోని మండలాలలో మరియు పట్టణం లో నిర్వహించటం జరుగుతుందని, ప్రతి మాసం స్వయంగా కార్యక్రమంలో పాల్గొని అర్జీలను స్వీకరిస్తానని, ఎవరికైనా గత ప్రభుత్వంలో సమస్యలు ఎదుర్కొన్నారో వారుగాని, ప్రస్తుతం ఉన్న ఇబ్బందులపై అర్జీలను అందించవచ్చునని మాజీ మంత్రి, టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మరియు స్థానిక శాసన సభ్యులు ప్రకటించిన తర్వాతనే వాటిని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. హౌసింగ్ చెల్లింపులపై కూడా ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయబోతుందని, ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చిన తర్వాత హౌసింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సీఎమ్ ఏరోజు అయితే ప్రకటిస్తారో ఆరోజు నుంచి కూడా పింఛన్లు, రేషన్ కార్డులు, హౌసింగ్ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతుంద న్నారు. రెవెన్యూ సర్వేగాని కొలతల్లో మార్పులు గానీ అన్‌లైన్ ఎక్కించడం గాని, శ్మశానాలకు స్థలాలు, ఇంటి స్థలాలు, ఎక్కడైనా ప్రభుత్వ భూముల సమస్యలు ఉంటే వెంటనే తహశీల్దార్ పరిష్కారం చేస్తారన్నారు. ఎరువుల




ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అయన అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి మండల వాసుల నుండి అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ వచ్చిన అర్జీలు స్థానిక అధికారులు పరిష్కరించేవి వెంటనే పరిష్కారం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, సర్వే, ఇళ్ల స్థలాలు, అసైన్డ్ భూములకు దారి, శ్మశానాలకు స్థలం ఉంటే ఇవ్వడం లాంటివి సీఎం ఉన్నత స్థాయిలో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అధికారుల స్థాయిలో చేయదగినవి ఉంటే సత్వరమే పరిష్కరించాలని, వచ్చే సమావేశానికి మళ్లీ ఈ ఫిర్యాదులు రాకూడదన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం దిశగా యాక్షన్ ప్లాన్ ఉండాలని అధికారులను కోరుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, పింఛన్లపై ప్రభుత్వం సమస్య ఉందని, తన దృష్టికి తెచ్చారని, వంద ఎక్కువగా విక్రయిస్తున్నారని తెలిపారని, తొలుత హెచ్చరిస్తామని, రెండోసారి లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు ఎక్కడా అధిక ధరలకు ఎరువులు విక్రయించడానికి వీల్లేదని, ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాలతో పాటు ఎరువుల విక్రయ దుకాణాల్లో కూడా అధిక ధరకు విక్రయించడానికి వీల్లేదని, ఎక్కడైనా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయించాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాలతోపాటు ప్రైవేటు ఎరువుల విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 34రెవిన్యూ సమస్యలపై అర్జీలు అందజేసారు. 36వివిధ శాఖలకు సంబంధించి వాటిపై అర్జీలు ఇవ్వటం జరిగింది. ఇందులో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వంకాయలపాడులో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన

**యడ్లపాడు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిత మైన కాలనీలోని అంతర్గత రోడ్లనిర్మాణంలో భాగంగా ప్రధాన రహదారికి సీసీ రోడ్డు నిర్మాణంలో భాగంగా సోమవారం శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శంఖుస్థాపన నిర్వహించారు. దీనితోపాటు కాలనీ ముఖ ద్వార నిర్మాణానికి శంఖుస్థాపన గావించారు. సీసీ రోడ్డు నిర్మాణం ఖర్చులు మొత్తం పది లక్షల రూపాయలు అవుతుందని, దీనికి నిధులు ఎన్అర్‌జీఎస్ ద్వారా



సమకూర్చటం జరుగు తుందని, ముఖద్వార నిర్మాణానికి స్థానిక పంచాయితీ నిధులు ద్వారా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, అధికారులు, గ్రామ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**కర్లపాలెం,అక్టోబర్07,ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కర్లపాలెం తాహాశీల్దార్ కెవిబిటి సుందరమ్మ అన్నారు.సోమవారం కర్లపాలెం తాహాశీల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కెవిబిటి సుందరమ్మను కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనిట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా తాహాశీల్దార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన



సమాజానికి అందరు కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఇనకొల్లు పోలీసురావు,కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిదులు ఎం పరమానంద కుమార్, వి వెంకట్ నాథ్,యశ్వంతి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ద్వారానే భాషా జ్ఞానం : డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, అక్టోబరు 7,ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తిలోనూ నిగూఢమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానికి అధ్యయనశక్తి, సృజనాత్మకశక్తి, భాసా సౌందర్యం తోడైతే మంచి రచయితలుగా తయారుకావచ్చని అబినవ అంబేద్కర్,మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. లుంబినీవనంలోని లోకాయుత పబ్లికేషన్స హాలులో వ్యక్తిత్వ వికాసంపై డాక్టర్ కత్తి పద్మారావు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నతస్థాయికి వెళ్ళిన ప్రతి ఒక్క మేధావి కవి, నాయకుడు, సమ యపాలన పాటించడంలో ఎక్కువ శ్రద్ధ తీసుకున్నా రని మనకు ఉన్న 24గంటలను విభజించు కోవడంలోనే మన ప్రతిభ దాగి ఉందన్నారు. ముచ్చట్ల కు ప్రాధాన్యతను ఇవ్వ కుండా చదువుకోవడం పై



శ్రద్ధ వహించాలని, ఒక పుస్తకాన్ని పూర్తిగా చదవడం ద్వారా మనకెంతో భాష వస్తుందని, భావోద్వేగాలు కలుగుతాయన్నా రు.పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌లో ప్రధాన అంశం శ్రమజీవుఇన్ని ప్రేమించి వారి శ్రమ నుండి ఉత్పత్తి పరికరాలు దేశానికి ఎలా ఉపయోగపడతున్నాయో మనం తెలుకోగలగాలన్నారు. రచయితలుగా, కవులుగా, బోధకులుగా, నాయకులుగా ఎదగాలంటే సొంత గ్రంథాలయం ఉండాలన్నారు. అంతేకాకుండా సమయాన్ని చదువకు కేటాయిస్తే జ్ఞాన సంపత్తి పెరుగుతుందన్నారు. వంద పుస్తకాలు అయినా చదవనిది ఒక పుస్తకం కూడా రాయలేరన్నారు. పుస్తక అధ్యయనం లేని రాతల్లో బలం ఉండదన్నారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి, బత్తుల నీలిమ, దాసరి శ్యామల, గేరా ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రులు

**వినుకొండ, అక్టోబర్7,(ప్రభాతవార్త):** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు



అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. లోక కళ్యాణార్థం హిమాలయ గురుదేవులు తొమ్మిది రోజులు మౌన దీక్షలో ఉండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజ, రాజశ్యామల యాగం వంటి విశిష్ట పుణ్యప్రద కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన రాజశ్యామల యాగం నందు శ్రీశైలం నుంచి వచ్చిన స్వామీజీ దంపతులు పాల్గొన్నారు. ఉదయం 6 గంటల నుంచి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహమండప ఆరాధన, యోగిని మండపారాధన,108శ్రీ చక్ర కలశ స్థాపన అమ్మవారి విగ్రహస్థాపన, శ్రీచక్ర మెరుగు మూడు అడుగులు స్థాపన అభిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండ్యాల మోహన్‌రావు, పెండ్యాల పుల్లారావు, కాశి, పప్పురావూరి సుధాకర్, తాతా రమేష్, మునిరెడ్డి జోగిపర్తి స్వామి సత్య, సురేష్, జెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **నూజెండ్ల:**మండలంలోని రవ్వారం గ్రామ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఐదవ రోజు అమ్మవారు లలితాపరమేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం సమయంలో భజన, కోలాట కార్యక్రమాలు నిర్వహించారు. వినుకొండ పట్టణం లోని పాత శివాలయం నందు, బోసుబొమ్మ సెంటర్ నందు గల వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 1000 మంది మహిళలచే లక్ష కుంకుమార్చన పూజ, మహాచండీయాగం చేశారు. పాత శివాలయంలో 108 మంది మహిళా భక్తులచే ప్రదక్షిణ, సహస్రనామ కుంకుమ పూజలు చేసి చేశారు. భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తి పారవశ్యంతో పులకితులవుతున్నారు.

# వినుకొండ మండల డిప్యూటీ తహశీల్దార్‌గా మురళీ బాధ్యతలు స్వీకరణ

**వినుకొండ, అక్టోబర్7,ప్రభాతవార్త:** మండల డిప్యూటీ తహశీల్దార్‌గా మురళీ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. గతంలో వినుకొండ మండల ఆర్ఐగా, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా మురళీ విధులు నిర్వహించారు. మాచర్లలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై వినుకొండకు వచ్చారు.



# నూజెండ్ల మండల ఎంపిడివోగా ఉమాదేవి బాధ్యతలు స్వీకరణ

**నూజెండ్ల, అక్టోబర్7,ప్రభాతవార్త:** మండల అభివృద్ధి అధికారిగా ఉమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలో విధులు నిర్వహిస్తున్న ఉమాదేవి సాధారణ బదిలీల్లో భాగంగా నూజెండ్ల మండల ఎంపిడివోగా వచ్చారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఉమాదేవి తెలిపారు.



# గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేయాలి : ఎంపిపి

**అమృతలూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ ఉప సర్పంచ్‌లు, ఒక్కొక్క పంచాయతీ నుండి ఇద్దరు వార్డు సభ్యులకు 2రోజుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమంను సోమవారం ప్రారంభించారు.



శిక్షణలో గ్రామ పంచాయతీలలో సాధారణ కనీస పరిపాలన విధానం, ఎపిపిఆర్ చట్టం యొక్క ముఖ్య నిబంధనలు 1994, పారిశుద్ధ్యం-వ్యర్థాల నిర్వాహణ, త్రాగునీటి నిర్వహణ, లే అవుట్, బిల్డింగ్ ప్లాన్ నిబంధనలు, పంచాయతీ ఆస్తులు, వీధి దీపాలు, విద్యుత్ బిల్లులు, ఆర్థిక నిర్వహణ, అక్షరాస్యత, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, టిఓటిలు ఎన్ఎల్ఎంవి కుమార్, ఆర్.కళ్యాణి, కె.వీరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

**అమృతలూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ఈ నెల 8 నుండి 15వ తేది వరకు మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను సామాజిక తనిఖీ బృందం సమీక్షించి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందానికి, ఉపాధిహామీ పథకం సిబ్బందికి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తనిఖీ బృందం ఉపాధి పనులకు సంబంధించి ఖచ్చితమైన సమాచారాన్ని ఇచ్చేందుకు ఫిల్డ్‌అసిస్టెంట్‌లు సహకరించాలని కోరారు. కార్యక్రమం ఎపిఓ వెంకటేష్ నాయక్, టిఎలు, సిఓలు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# మాలదారులకు సద్ది

**గురజాల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న గంగా పార్వతి సమేత శ్రీముక్కంటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సర్వ దేవతల మాలలు ధరించిన వారికి శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యాన సద్ది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి సూరి మాట్లాడుతూ కార్తీకమాసం వరకు సద్ది



కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. సద్ది కార్యక్రమానికి గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, బత్తుల మల్లారెడ్డి (అంబాపురం), న్యాయవాది కేవి నాగార్జున సహాయ సహకారాలు అందించారు.

# దాడులను వ్యతిరేకించండి

**పొన్నూరు, అక్టోబరు 7,ప్రభాతవార్త:** పాలస్తీనా, ఇజ్రాయిల్ దాడులను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా సోమవారం ఐలాండ్ సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న పాశవికదాడులను వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ పట్టణంపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించి సంవత్సరం పూర్తయిందన్నారు. ఈ దాడిలో సుమారు 85వేల మంది మరణించారన్నారు. ప్రపంచ




వ్యాప్తంగా ఇజ్రాయిల్ మతోన్మాదానికి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా లెక్కచేయడం లేదని, ఇది మూడవ ప్రపంచ యుద్ధానికి దానితీసే ప్రమాదముందన్నారు. ఇజ్రాయిల్ దేశం ఇప్పటికైనా యుద్ధం నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రపంచ శాంతిని నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాస్, ఆర్.శ్రీనివాసరావు, షేక్ అనీఫ్, సీతారామయ్య, వీరరాఘవులు, శ్రీను, సంసోను, బేతాళ ప్రకాష్‌రావు తదితరులుపాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు విస్తృతంగా పర్యటించారు. వార్డుల్లో జరుగుతున్న డ్రైనేజి సిల్ట్ తీసే పనులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అదే విధంగా ప్రధాన వీధులు క్లినింగ్, వార్డుల్లో చెత్త సేకరణ వంటి



కార్యక్రమాలను స్వయంగా ఆయన పరిశీలించారు. అదే విధంగా వారంలో కనీసం నాలుగు రోజుల పాటు పారిశుద్యం పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైన లోపాలు ఉంటే వెంటనే అధికారులతో పాటు సిబ్బందికి తగిన ఆదేశాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

**వేగంగా ఉచిత ఇసుక పంపిణీ లోపాలు సరిదిద్దుతాం :** కార్మికులతో ఎమ్మెల్యే వేగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానంలో ఉన్న లోపాలు సరిచేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక మల్లమ్మసెంటర్‌లో సోమవారం భవననిర్మాణ కార్మికులతో ఎమ్మెల్యే స్వయంగా కలిసిమాట్లాడారు. వారికి ఉన్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో జిల్లా కలెక్టర్లు, పోలీస్ డిపార్టమెంట్, మైనింగ్, రెవిన్యూ జిల్లా అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు. వర్షాలు, వరదాలతో ఇసుక నదులు నుండి బైటకు రావటంలో సమస్యలు వచ్చాయన్నారు. కాగా ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ చేసుకున్న వారికిమాత్రం అందుబాటులో అవసరమైన మేరకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కార్మికుల సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వంమంచి చర్యలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

## ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి :పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ప్రతి ఫిర్యాదుకు పరిష్కారాన్ని జిల్లా అధికారులు చూపాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వారితో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, వివిధశాఖల అధికారుల



ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి 104 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను అర్జీ రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులతో కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడారు. వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంతో దూరం నుండి జిల్లా అధికారులపై నమ్మకంతో ఇక్కడకు రావడం జరిగిందని, వారికి పరిష్కార మార్గాలను చూపుతామన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. ప్రజలు ఫిర్యాదును ఇచ్చి నమ్మకంతో ఇళ్ళకు వెళ్ళాలని, ఆ విధంగా ప్రతి కార్యాలయంలో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు.

## నరసరావుపేట మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు

**నరసరావుపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** నరసరావుపేట వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పూనాటి శ్రీనివాసరావు



నియమితులయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రోత్సాహంతో ప్రతిష్ఠాత్మకమైన మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవిని ఆయన అలంకరించనున్నారు. పూనాటి శ్రీనివాసరావు మండలంలోని పమిడిపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు. వారి కుటుంబం దశాబ్దాలుగా తెలుగుదేశంపార్టీలో కొనసాగుతుంది. గ్రామ సర్పంచ్ పదవిని సైతం చేపట్టి ఆ పదవికి వన్నె తెస్తూ గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అదే విధంగా పార్టీలో సౌమ్యునిగా, నిబద్ధత కలిగిన పార్టీ నాయకునిగా, కుల,మత, వర్గాలకు అతీతంగా పూనాటి శ్రీనివాసరావు సేవలందిస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గెలుపుకు ఆయన తన గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి ఐక్యంగా ముందుకు సాగేందుకు ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కుటుంబం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ప్రజాసేవలో కొనసాగుతుందన్నారు. ఇటీవల విజయవాడ వరద బాధితులకు గ్రామం నుండి పెద్ద ఎత్తున నిధులను సేకరించి సిఎంకు అందజేశామన్నారు. రైతుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి మార్కెట్‌యార్డు ద్వారా సేవలందిస్తామని తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకుల సహకారం తీసుకుంటూ ముందుకు వెళ్తామని పూనాటి శ్రీనివాసరావు తెలియజేశారు.

## సచివాలయ మహిళా పోలీసుల పనితీరు మెరుగుపడాలి : డిఎస్పీ

**నరసరావుపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** సచివాలయ మహిళా పోలీసుల పనితీరు మెరుగుపడాలని డిఎస్పీ కె.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సి.ఐ.లు విజయ్‌చరణ్, ట్రాఫిక్ సి.ఐ. లోక్‌నాధం, టూటౌన్ సి.ఐ. ఎం.హైమారావులతో కలిసి డిఎస్పీ కె.నాగేశ్వరరావు మాట్లాడారు. విధులు నిర్వహించడంలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. గతంలో ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు ముగ్గురు మాత్రమే మహిళా కానిస్టేబుల్స్ ఉండేవారన్నారు. ఇప్పుడు ఆ సంఖ్య సచివాలయం పోలీసులతో కలిపి 20 కు చేరిందన్నారు. సచివాలయం పోలీసుల పనితీరు వలన



సంతృప్తికరంగా నేరాల నియంత్రణ తగ్గలేదన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో బాధిత మహిళలకు, వేధింపులకు గురవుతున్న విద్యార్థినులు, ఇతరులకు ఎంతవరకు న్యాయం చేశారు, అండగా నిలిచారు అనేది ప్రశ్నార్ధకంగానే మిగిలిపోయిందన్నారు. ఇప్పటినుండైనా వార్డుల్లో మహిళలు ధైర్యంగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను చెప్పుకొని సమస్యలను పరిష్కరించుకునే విధంగా సచివాలయ పోలీసులు విధులు నిర్వహించాలని డిఎస్పీ కె.నాగేశ్వరరావు సూచించారు.

## ఐసిఐసిఐ బాధితులకు న్యాయం చేయాలి : ఎంఐఎం

**నకరికల్లు, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఐసిఐసిఐ బ్యాంక్ బాధితులకు న్యాయం చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి సోమవారం కోరారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట, నరసరావుపేట బ్యాంక్‌లలో కోట్ల రూపాయల డిపాజిట్‌లను సేకరించి బ్యాంక్ మేనేజర్, సిబ్బంది మోసం చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు చిలకలూరిపేటలో రూ.3 కోట్లు, నరసరావుపేటలో రూ.20 కోట్లకు పైగా మోసం జరిగినట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐసిఐసిఐ బ్యాంక్‌లలో జరిగిన అవకతవకలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. తక్షణమే అవినీతికి పాల్పడిన వారిని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ బాధితులకు అండగా ఉంటుందని మౌలాలి తెలిపారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు అన్నారు. సోమవారం స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వీక్ ఉత్సవాలను ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు హాజరై మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదర్శంగా ఉన్నతశిఖరాలను చేరుకోవాలని సూచించారు. దేశంలోని షార్, ఇస్రో వంటివి మనకు ప్రపంచంలో కీర్తిని తీసుకుని రావటం జరిగిందన్నారు.



చంద్రయాన్ వంటివి మనకు ఎంతో ప్రతిష్టాత్మకమైనవన్నారు. ప్రపంచంతో పాటు దేశంలో గ్లోబల్ వార్మింగ్ పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యర్దల నిర్వహణ ప్రస్తుతం అత్యంత పెద్ద సమస్యగా ప్రభుత్వాలకు మారిందన్నారు. విద్యార్థులు ఇటువంటి సమస్యలపై దృష్టి నిలిపి పరిష్కారం చేపాల్సిన అవసరం ఉందన్నారు. మానవళి వినియోగించే మోటర్ వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అడవుల నరికివేత తదితర అంశాలను ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రద్ద వహించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేడాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. కార్యక్రమంలో ఇస్రో బృందం ఏర్పాటు చేసిన ప్యానల్స్‌ను జిల్లా ఎస్పీతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అవిష్కరించారు. కార్యక్రమంలో సైంటిస్ట్ జి గ్రహదురై, డిడి యస్‌డియస్ సి షార్, కెవియస్ రవికుమార్‌లతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి : కలెక్టర్


**బాపట్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** ప్రజల నుంచి వచ్చే అర్జీలు పునరావృతం గాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌కు అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ప్రతి రోజు పిజిఆర్ఎస్ డ్యాష్ బోర్డును పరిశీలించాల న్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాల న్నారు. అర్జీలు పునరా



వృతమైతే అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని భావించాల్సి ఉంటుందన్నారు. గడువు తీరిన అర్జీలు చీరాల ఆర్డీవో పరిదిలో నాలుగు ఉండడంపై ఆరా తీశారు. 21 రెవిన్యూ దరఖాస్తుల గడువు తీరినప్పటికి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్వర్ణాంధ్ర2047 కు సంబంధించిన విజన్ బాపట్ల నూతన ఆవిష్కరణ ప్రణాళిక రూపొందించడం కొరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే అవగాహన కార్యక్రమం సదస్సుకు అధికారులు ఒక గంట ముందుగా హాజరు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. రెవిన్యూ అంశాలపై నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమాశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి మహోత్సవాలు

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అన్ని దేవాలయాల్లో అమ్మవారి మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో ప్రతి నిత్యం ఒక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి అలంకరణ చూసి తరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. అమ్మవారికి అభిషేకాలు, విశేషార్చనలు, అలంకరణలు నిర్వహిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని



అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.

## విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ అప్లికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వేల్పుల నాగిరెడ్డికి తమ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వీసీ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ నోవెల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్



క్లాసిఫికేషన్ అండ్ సెగ్మెంటేషన్ ఆఫ్ బ్రీస్ట్ టూమర్స్ బై యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధనల చేశారని తెలిపారు. ఈయనకు యూనివర్సిటీలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సుబ్బారావు గైడ్‌గా వ్యవహరించారన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన వేల్పుల నాగిరెడ్డిని వీసితోపాటు ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందనించారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులు,అధ్యాపక సమస్యలు పరిష్కరిస్తాం:ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. అనంతపూర్‌కు చెందిన సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు వారితో కొద్దిసేపు మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ



ముందుంటానన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెల్టో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు, కె.ఇళయరాజా, గౌరవ సభ్యుడు అబ్దుల్ తదితరులున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి: సిఐటియు నాయకులు డిమాండ్

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన అన్నీ హామీలను తప్పని సరిగా అమలు చేయాలని సిఐటియు నాయకుడు నిమ్మకూరి రమేష్



డిమాండ్ చేశారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిడిపిఒ ఎస్.వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన సమస్యల పరిష్కారానికి పిడి కార్యాలయం వద్ద చేసే ధర్నా కార్యక్రమంలో అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంగన్‌వాడీల వేతనాన్ని పెంచాలన్నా రు. గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. ప్రీ స్కూల్ బలోపేతం చేసి, తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలన్నారు. ఐదు సంవత్స రాల పిల్లలందరూ అంగన్‌వాడీ సెంటర్లలో ఉండేవిధంగా జీవో తేవాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయినవారికి దహనసంస్కారం కింద రూ. 20వేలు ఇవ్వాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని సీడిపిఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎంవి సుకన్య, డి.పద్మజ, జి.వియకుమారి, డి.వీర రాఘవ, బి.కృష్ణకుమారి తదితరులున్నారు.

## షిరిడిసాయి తత్వాన్ని విశ్వ వ్యాప్తం చేసిన ఘనత శరత్‌బాబూజీదే

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** శ్రీ షిరిడి సాయిబాబా తత్వాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సాయినాథుని శరత్ బాబూజీకే దక్కుతుందని సాయి పథం నిర్వాహకులు చెప్పారు. స్థానిక సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో శరత్ బాబూజీ చిత్రపటాన్ని సోమవారం ఆవిష్కరించారు. 1993వ సంవత్సరం జనవరి 18వ తేదీన పట్టణంలోని సాయిబాబా ధ్యానమందిరాన్ని శరత్ బాబూజీ ప్రారంభించారన్నారు. అందుకు గుర్తుగా శరత్ బాబూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శ్రీ సాయినాథుని శరత్ బాబూజి 1954వ సంవత్సరం అక్టోబరు ఏడవ తేదీన చెన్నైలోని మైలాపూర్‌లో జన్మించారన్నారు. సాయినామం, సాయి సత్సంగాలతో నిరంతరము సాయిఊసు, సాయిధ్యాసలో ఉంటూ, బాబాతో రుణానుబంధం



పెంచుకోవాలని బోధిస్తూ ఎందరినో సాయిపథగాములుగా తీర్చిదిద్దారన్నారు. సాయిబాబా బోధనలను విశ్వవ్యాప్తం చేసినందుకు గుర్తుగా ఇక్కడ శరత్ బాబూజీ చిత్రపటాన్ని ఆవిష్కరించుకోవడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి పథం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

**చెరుకుపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన చెరుకుపల్లి కాపుల బజారు తోటలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రుల పూజా కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మహాచండీ అవతారం సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, సహస్రపారాయణం, హారతి కార్యక్రమాలను భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాటం, భజన కార్యక్రమాలు ఆ ప్రాంతం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకొంటాం

**-లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి**

పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రధాన్య ఎజెండాగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరు దుర్గారాణి అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు నిత్యావసరాలు తదితరాలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో కొల్లేరు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, మండవ గౌతమ్, పాల్గొన్నారు.

## పేదల పక్షపాతిగా పనిచేసిన ఎస్ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని స్థానం

**బాపట్ల, అక్టోబర్07, ప్రభాతవార్త:** పేదల పక్షపాతిగా పనిచేసిన ఎస్ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో



ఉన్న ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకున్న గొప్ప వ్యక్తి ఎస్ ఆర్ శంకరన్ అని అన్నారు. ఐటిడిఎ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల రూపకల్పన చేసిన మేధావిగా ఆయనను అభివర్ణించారు. త్యాగ నిరతితో పని చేసిన శంకరన్‌కు అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రభుత్వ ఉద్యోగులు నడవాలని సూచించారు. పద్మ భూషణ్ అవార్డును ప్రభుత్వం ప్రకటించినప్పటికి సున్నితంగా తిరస్కరించి పేదల పక్షపాతినంటూ తన ఔన్నత్యాన్ని ఆయన చాటుకున్నారని వివరించారు. పేద ప్రజలకు పనిచేయడం కొరకు పునరంకితం కావాలని ఆయన సూచించారు. బెటర్ ఫర్ బాపట్ల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వకృత్తత్వ పోటీలలో విజేతలైన ప్రీతిశ్రీ కావ్యలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వరదల సమయంలో విశేషంగా సేవలందించిన కలెక్టర్ మురళి, జేసి ప్రఖర్ జైన్‌లను సంస్థ ప్రతినిధులు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీ కుమారి, జిల్లా అధికారుల, బెటర్ ఫర్ బాపట్ల సంస్థ సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిడిపిఒగా సుచిత్ర

**రేపల్లె(నిజాంపట్నం), అక్టోబరు 7, ప్రభాతవార్తః** నియోజకవర్గ కేంద్రమైన రేపల్లె సిడిపిఒగా ఎం సుచిత్ర సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలోని సిబ్బంది పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తానన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందాల్సిన పౌష్టికాహారం సకాలంలో అందేలా చూస్తానన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఎమైనా సమస్యలు ఉంటే ప్రజలు తనను కలవవచ్చన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది విధి నిర్వహణపట్ల నిర్లక్ష్యంగా ఉంటే చట్టపర చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.



## మండల ఇఒపిఆర్అండ్ఆర్‌డిగా రవిశంకర్

**నిజాంపట్నం, అక్టోబరు 7, ప్రభాతవార్తః** మండల నూతన ఇఒపిఆర్అండ్ఆర్‌డిగా మాకినేని రవిశంకర్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలోని అన్ని పంచాయితీలలో పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకుంటానన్నారు. పంచాయితీలలో ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందిలేకుండా చూస్తానన్నారు.




## పంచాయితీలలోని ప్రజాసమస్యలను పరిష్కరించాలి

**నిజాంపట్నం, అక్టోబరు 7, ప్రభాతవార్తః** పంచాయితీలలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శుల, డిజిటల్ అసిస్టెంట్లకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటిక ప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్అండ్ఆర్‌డి రవిశంకర్ పాల్గొన్నారు.



## వరదల్లో నష్టపోయిన డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయాలి

**భట్టిప్రోలు(నిజాంపట్నం), అక్టోబరు 7, ప్రభాతవార్తః** ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా మండలంలోని డ్వాక్రా మహిళలు, రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బంది పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం రైతు



సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో కృష్ణానది వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని కొరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సామూహిక రాయబార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ వరదల వల్ల రాబోయే మూడు నెలలు పనులు లేనందున ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకటరామయ్య, మురుగుడు సత్యనారాయణ, గోళ్ళ నాగరాజు, పి మనోజ్, దీపాల సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, తదితరులుపాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

**పొన్నూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అన్ని దానముల కన్న వస్త్రదానం మిన్న అని శ్రీ షిరిడి సాయిసేవామండలి సభ్యులు తెలిపారు. స్థానిక షిరిడి సాయి మందిరంలో పుణ్యతిథి ఉత్సవాల సందర్బంగా పేదలకు వస్త్రదానం చేశారు. ప్రతి ఏటా పుణ్యతిథి ఉత్సవాలనుపురస్కరించుకొని పేదలకు వస్త్రదానం చేస్తున్నట్లు చెప్పారు. పలువురు పేదలు పాల్గొని వస్త్రదానాలను స్వీకరించారు. తొలుత శ్రీ షిరిడి సాయినాథునికి వివధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదవినియోగం జరిగింది.



MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 9:24 AM Page 1



# హత్య కేసులో నిందుతుని అరెస్టు : డిఎస్పీ బి.జనార్ధనరావు



**తెనాలి, అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** గాంధీ జయంతి వేళ పట్టణంలో కలకలం రేపిన పోలిశెట్టి కోటేశ్వరరావు హత్యకేసులో ముద్దాయి షేక్ ఆదాం షఫీగా గుర్తించి అరెస్టు చేసినట్లు డిఎస్పీ బి.జనార్ధనరావు వెల్లడించారు. సోమవారం రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డిఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ హత్యకు గల కారణాలను వివరించారు. హతుడు పోలిశెట్టి కోటేశ్వరరావు ముద్దాయి షేక్ ఆదాం షఫీ ఇద్దరు ఎంతో కాలంగా స్నేహితులని తెలిపారు. వారి మధ్య ఆర్థిక పరమైన లావాదేవీల విషయంలో తలెత్తిన వివాదం క్రమంలో ముద్దాయి భార్య పట్ల హతుడు కోటేశ్వరరావు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో షఫీ ఓ పథకం ప్రకారం హత్య చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. అక్టోబరు 1వ తేదిన కోటేశ్వరరావు తెనాలి వచ్చాయని, ఆదాం షఫీతోకలసి ఆ రోజు మద్యం సేవించారని అదే రోజు రాత్రి బుర్రిపాలెం రోడ్డులోని గాంధీ ఆశ్రమం మార్గ మధ్యంలో గల పొలాల్లో మద్యం సేవిస్తున్న సమయంలో కూడా ఇద్దరి మధ్య ఆర్థికపరమైన వివాదాలు తలెత్తాయని ఆ సమయంలో షఫీ తన వెంట తెచ్చుకున్న బటన్ నైఫ్‌తో హత్య చేసినట్లు డిఎస్పీ తెలిపారు. కాగా హతుని తమ్ముడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేయగా ట్రైనీ డిఎస్పీ ఎం.భార్గవి, రూరల్ సిఐ శ్రీనివారావు, ఎస్సై ప్రతాఫ్ తదితర సిబ్బంది కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారని చెబుతూ కబేళా వంతెన వద్ద ముద్దాయిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. అనంతరం ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచారు. ఈ సమావేశంలో కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులు ఉన్నారు.

## శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదానం

**మంగళగిరి, అక్టోబర్ 7,ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత జరిగే అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది.ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతినెలా అమావాస్య తర్వాత వచ్చే సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో జెవి నారాయణ,ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ భోగి కోటేశ్వరరావు మాట్లాడుతూ భగీరథ



చైర్మన్,అన్నదాన ట్రస్టుకు చైర్మన్గా వ్యవహరిస్తున్న పందేటి సాంబశివరావు పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని కొనియాడారు.భవిష్యత్తులో అన్నదాన సేవా ట్రస్టు ద్వారా మరిన్నిసేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఇంకా కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు,ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ,కాగ్గా శ్రీనివాసరావు,జుట్రూ ఏడుకొండలు,కల్వకొల్లు గోపి బాబు,కోటేశ్వరరావు,అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గండికోట అచ్చయ్య,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం,రెడ్డి వీర రాఘవులు,పంచల శివన్నారాయణ, బాలమోహన్,బత్తుల శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల బ్రహోత్సవాల్లో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** తిరుమలలో జరుగుతున్న స్వామివారి బ్రహోత్సవాలను పురస్కరించుకుని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, నియోజకవర్గ పార్టీ



ముఖ్య నాయకులు సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆయనతో పాటు జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, టిడిపి నాయకులు కొల్లూరు శ్రీధర్, నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ

**తెనాలి, అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** పట్టణంలోని చినరావూరులో బాబు జగజ్జీవన్‌రామ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన జగజ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్కెట్ కూడలి నుంచి సభా వేదిక వరకు ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాలు, బాబు జగజ్జీవన్‌రామ్ కమిటీ సభ్యులు బారీ ర్యాలీగా సభావేదిక వద్దకు తొడ్కుని వెళ్ళారు. విగ్రహా ఆవిష్కరణ అనంతరం సభలో మందకృష్ణ మాట్లాడుతూ దాదాపు 52సంవత్సరాల పాటు దేశనాఇకి జగజ్జీవన్‌రామ్ విశేషమైన సేవలు అందించారన్నారు. పలు కీలక శాఖలలో వివిధ హోఆలలో పని చేసిన జగజ్జీవన్‌రామ్ ఆ పదవులకే వన్నె తెచ్చారన్నారు. భారత



రాజ్యాంగ ముసాయిదా తయారీ నుంచి అమలు వరకు ప్రతి ఘట్ట ంలో జగజ్జీవన్ రామ్ ఎంతో కీలకంగా వ్యవహరించారన్నారు. దేశంలో సాంఘీక దురాచారాలున్నంత కాలం దురదృష్టవశాత్తు జగజ్జీవన్‌రామ్ చరిత్రను వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగజ్జీవన్‌రావు ప్రధాని కాకుండా నీలం సంజీవరెడ్డి అడ్డుకున్నారని జగజ్జీవన్‌రాన్‌రావుకి భారతరత్న ఇవ్వటానికి సోనియా గాంధీ నిరాకరించిందని చెబుతూ విగ్రహాష్కరణ సభలో తాను పాల్గొనడం తన అదృష్టంగా చెప్పారు. వర్గీకరణ అంశం ప్రస్తావిస్తూ ఆగస్టు 1న వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వస్తే దీనిపై 32రివ్యూ పటీషన్లు సు ప్రీం కోర్టులో వేశారని, అవి కోర్టు కొట్టేయడం, వర్గీకరణ ధర్మభద్ధమైనదని గుర్తించడమేనన్నారు. రాబోయే రోజుల్లో రిజర్వేషన్ అమలు అయ్యాక మాల సామాజిక వర్గంతో బేటి అవుతామన్నారు. తనకు రాజకీయం ముఖ్యం కాదని, మన సంఘీయుల బిడ్డలే ఎదుగుదల ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ డిజి కూచిపూడి బాబురావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇందుపల్లి శామ్యూల్‌ఆనంద్, రాష్ట్ర జిఎస్టీ ప్రిన్సిపల్ కమీషనర్ పులిపాక ఆనంద్‌కుమార్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ రిటైర్డ్ డిఐజి చావలి బాలస్వామి పలువురు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, బిజెఆర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆర్థిక సామాజిక సాంఘీక అభివృద్ధికి కృషి : లగడపాటి వేణుగోపాల్

**గుంటూరు విద్య,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** పట్టభద్రుల సామాజిక సాంఘీకాభివృద్దే లక్ష్యంగా గుంటూరు-కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా లగడపాటి వేణుగోపాల్ పోటీ చేస్తున్నట్లు లగడపాటి వేణుగోపాల్ ప్రకటించారు.స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లగడపాటి మాట్లాడారు.శాసనమండలి ఏర్పడినప్పటి నుంచి పట్టభద్రుల సమస్యలను గత పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తంచేశారు.పట్టభద్రులల ఉద్యోగ అవకాశాల విషయంలో నిరుద్యోగ భృతి విషయంలో ఆచరణలోఅమలు లేదని ఆయన దుయ్యబట్టారు.అంతేకాకుండా ప్రధాన రంగాలైన వ్యవసాయ రంగానికి కూడా రైతులను కౌలు రైతులను కార్మిక వర్గాన్ని పట్టంచుకోకపోవడం దుర్మార్గమన్నారు.అనంతరం లగడపాటి వేణుగోపాల్ దశ దిశ లక్ష్యాలతో మేనిఫెస్టోని ఘనంగా ఆవిష్కరించారు.లగడపాటి వేణుగోపాల్ మధ్యతరగతి వర్గ రైతాంగం నుంచి వచ్చానని దాదాపుగా 36సంవత్సరాల పాటు అధ్యాపకులుగా సేవలందించానని ఈ సందర్భంగా గుంటూరు-కృష్ణ పట్టభద్రులు అందరూ నాకు మద్దతిచ్చి ముందుకు తీసుకెళ్తారని ఆయన కోరుకున్నారు.కార య్రక్రమంలో సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ అంజయ్య బిసి సంఘ నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసగించారు.

## మాల సంఘాల జేఏసి ఏర్పాటు

గుంటూరు విద్య,అక్టోబర్ 7,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణకు క్రీమిలేయర్‌కు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసి ఏర్పాటు జరిగింది.మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ఆధ్వర్యంలో ,గుర్రం రామారావు అధ్యక్షతన ఏసి కళాశాల్లోని జేడి శీలం మిని సెమినార్ హాల్లో జరిగిన సమావేశంలో పలువురు మాల సంఘాల కీలకనేతలు పాల్గొన్నారు.భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికపై చర్చించారు.ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసి చైర్మన్‌గా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి యు.శ్రీదేవి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు.పండు అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పండు అశోక్‌ను ,అన్నవరపు కిషోర్‌ను




కన్వీనర్‌గా,నల్లపు నీలాంబరంను గుంటూరు నగర కన్వీనర్‌గా,తదితరులతోపాటు మాల సంఘాల జేఏసి కార్యవర్గ కమిటీ నియమించినట్లు మాల సంఘాల జేఏసి పేర్కొంది.నవంబర్ 26రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలని జేఏసి సమావేశంలో ఈ సందర్భంగా నిర్ణయించారు.

## అవగాహన లో పట్టభద్రుల ఓటర్ల నమోదుకు సహకరించేందుకు గైడెన్స్‌సెల్ ప్రారంభం

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఓటర్ల నమోదుకు సహకరించేందుకు స్థానిక అరండల్‌పేటలోని సంస్థకార్యాలయంలో గైడెన్స్ సెల్ ఏర్పాటు చేయబడిందని సంస ్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ గైడెన్స్ సెల్‌ను డాక్టర్ ఫణీంద్రకుమార్ ప్రారంభిస్తూ రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు కావాలనే ఉద్దేశ్యంతో అవగాహన సంస్థ నిర్వహిస్తున్న ఈ గైడెన్స్ సెల్‌సేవలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు.సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 6వ తేది వరకు ఈ పట్టభద్రుల ఓటర్ల నమోదుకి సంబంధించి గైడెన్స్ సెల్ పనిచేస్తుందన్నారు.ఓటర్ల నమోదుకై ఫారం-18 అందజేయడం,ఫారాలుపూర్తిచేయడంలో సహకరించడం,దరఖాస్తు చేసినవారందరికీ ఓటుహక్కు వచ్చేలా చేయడం ఈ గైడెన్స్ సెల్ చేస్తారన్నారు.ఈ సెల్ నిర్వహణకై విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి.సింగరయ్య,విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు,సంస్థ సీనియర్ సభ్యులు పి.భావన్నారాయణ,సిహెచ్ ప్రసాద్ లతో ఒక కమిటీ ఏర్పాటైంది.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,ఇంజనీర్ సదాశివమ్ లు ప్రసంగించారు.

## వినియోగదారులకు విస్తృత సేవలు అందించాలి : పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి

**గుంటూరు విద్య,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** వినియోగదారులకు విస్తృతమైన సేవలు అందించడం ద్వారా మరింత నమ్మకాన్ని ఆయా సంస ్థలు పొందుతాయని ఏపిలోని పిఎంజే ఫోరూమ్‌ల శ్రేణిలో మరోకొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించిన అనంతరం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు.కార్యక్రమంలో పిఎంజె జ్యూవెల్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధినేత హైదర్‌ఆలీ,క్లస్టర్ మేనేజర్ కందకూరి అరవింద్ కుమార్,గుంటూరు స్టోర్ మేనేజర్ మహేష్‌కృష్ణ చైతన్య పాల్గొన్నారు.గల్లా మాధవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆభరణాలకు సంబందించి గుంటూరులోని




వినియోగదారుల వివిధ రకాల అభిరుచులను దృష్టిలో ఉంచుకొని ప్రతే ్యకంగా ఈ స్టోర్ క్యూరేట్ చేయబడటం ఎంతైనా అభినందనీయమన్నారు.గుంటూరులో ఇలాంటి స్టోర్ల ఏరా ్పటును స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

## కన్నుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**కొల్లిపర, అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** మండలంలోని ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించడంతో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. మండల కేంద్రం కొల్లిపరలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి దేవస్థానంలో శ్రీ గంగా పార్వతీ, సమేత శ్రీ ముక్తేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీచండీదేవిగా, శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో శ్రీ అన్నపూర్ణాదేవిగా, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పండితులు అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. అదే విధంగా మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, తూములూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, చివలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరణ చేయడంతో భక్తులు పసుపుకుంకుమలతో పూజలు నిర్వహించారు.



## రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో డాక్టర్ ప్రజ్ఞాచారి ప్రధమ విజేత

తెనాలి, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రం జనగాంకు చెందిన విశ్వంభర సాహితీ సంస్థ గత నెలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి కవితల పోటీలు నిర్వహించగా తెలుగు రాష్ట్రాల నుండి కవులు, రచయితలు, తమ తమ కవితలని పోటీ నిర్వాహకులకు పంపించారు. తెలుగు బాషలో నిష్ణాతులైన ముగ్గరు న్యాయ నిర్ణేతలు పోటీకి వచ్చిన కవితలను పరిశీలించి తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన నేషనల్ లెజెండ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ నూతక్కి పూర్ణప్రజ్ఞాచారి వ్రాసి పంపిన ఉపాధ్యాయుడు శీర్షికను ప్రధమ స్థానం పొందేందుకు అర్హతున్న కవిగా ఎంపిక చేశారు. ప్రధమ విజేతగా నిలిచిన డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారికి విశ్వంభరా సాహిత్య సంస్థ అధ్యక్షులు రేణిగుంట్ల మురళి అభినందనలు తెలిపారు.



## కొల్లిపరలో లక్ష రూపాయలు నగదు చోరీ

కొల్లిపర, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : మండల కేంద్రం కొల్లిపరలో లక్ష రూపాయలు నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కొల్లిపరకు చెందిన గుదిబండి రామిరెడ్డి తమ పిల్లల చదువు నిమిత్తం లక్ష రూపాయలను ఇంట్లో పెట్టి శనివారం హైదరాబాద్ వెళ్ళాడు. సోమవారం ఇంటికి రాగానే తాళాలు పగలగొట్టి ఉండటంతో డబ్బులు పోయినట్లు గుర్తించిన రామిరెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## చర్మకారుల జీవితాల్లో వెలుగులు నింపాలి

**గుంటూరు,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** నగరంలోని లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక ్యరావు గృహంలో ఆయన్ను కలసి లిడ్ కాప్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ సారధ్యంలో అభినందించారు.ఈ సందర్భంగా మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ లిడ్‌క్యాప్ గతకొంత కాలంనుంచి నిర్వీర్యం పరిసి ్థతి ఏర్పడిందని,వాస్తవ పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా లిడ్‌క్యాప్ ద్వారా వచ్చిన అవకాశాన్ని వినియోగించి మాదిగల,చర్మకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.అలాగే లేదర్ పార్క్‌ల సంరక్షణ బాధ్యత కూడా తీసుకొని వాటిని కాపాడి వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడలని కోరారు.వీటన్నింటికి పిల్లి మాణిక్యరావు సానుకూలంగా స్పందించి తనను అభినందించడానికి వచ్చినవారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మేడ్ ప్రధాన కార్యదర్శి పొనూ ్నరు శామ్యూల్ జోబ్,పారి షాలేంరాజు,చిన్న వీరయ్య,కొర్రపోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పేద దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

**నరసరావుపేట, అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** తెలియజేశారు. శాసన సభ్యునిగా నియోజక నరసరావుపేట నియోజకవర్గంలోని పట్టణంతో వర్గంలోనూ, పట్టణంలోనూ, గ్రామాలలో పాటు వివిధ గ్రామాలకు చెందిన పేద సూ పర్యటించే సందర్భంలో దివ్యాంగులు దావ్యాంగులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తమను కలిసి సహాయం కోరడం జరిగిందని అరవిందబాబు సోమవారం ట్రై సైకిల్స్ ను పంపిణీ చ్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ద్వారా దివ్యాంగుల వివరాలను ప్రత్యేకంగా తీసుకొని వారిని ఆదుకునే కార్యక్రమాన్ని చేస్తున్నామని న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం దివ్యాంగుల పట్ల పెద్ద మనస్సు తో పథకాలను అమలు చేస్తున్నదన్నారు. నెల నెల రూ.6 వేలు అందించడం ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఇబ్బందులలో ఎంతో భారమైనప్పటికి వారిపై ఉన్న ప్రేమతో ఈ పథకాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డితో పాటు బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగులకు సంబంధిం చి వ్యక్తిగతంగా సహాయ సహకారాలను చేస్తున్నామని

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు ఫిర్యాదులను స్వీకరించారు. వారితో పాటు అడిషనల్ ఎస్పీ జె.వి.సంతోష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్థి తగాదాలకు సంబంధించి 73 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. పనస తోటకు చెందిన మస్తాన్‌వలి తన ఫిర్యాదులో రియల్‌ఎస్టేట్ సంస్థకు చెందిన రాజారావుకు నగదు ఇవ్వగా మోసం చేశారని తెలిపారు. అల్లూరివారిపాలెం గ్రామానికి చెందిన విష్ణుమూర్తి తాను కొనుగోలు చేసిన భూమికి సువర్ణ భూమి యజమానులు రిజిస్ట్రేషన్ చేయడం లేదని తెలిపారు. రామిరెడ్డిపాలెంకు చెందిన ఆంజనేయులు యూరప్ దేశాలలో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యకు సంబంధించి కె.సునీత అనే ఆమెకు రూ.10 లక్షలు ఇవ్వడం జరిగిందని ఆమె మోసం చేసిందని తెలిపారు. అదే విధంగా ఉద్యోగాలు ఇప్పిస్తానని రైల్వేలో మోసం చేసిన వ్యక్తి నుండి తమకు నగదు ఇప్పించాలని బాధితులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలిచ్చారు.




## గ్రామీణాభివృద్ధే తెదేపా ఎజెండా : జిల్లా ఉపాధ్యక్షుడు బొర్రు రామారావు

**పొన్నూరు, అక్టోబరు 7,ప్రభాతవార్త:** గ్రామీణాభివృద్దే టిడిపి ప్రభుత్వ ఎజెండా అని, అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిసి మాజీ అధ్యక్షుడు మాదాల



వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి అధినేత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తారన్నారు. ప్రతిపక్ష పార్టీలు లేనిపోని అనుమానాలను ప్రజల్లో లేవనెత్తుతుందని అది సరైన విధానం కాదన్నారు. ప్రజలు ఎవరు ప్రతిపక్షాల మాటలను వినవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

**మాచర్ల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** మాచర్ల ఎక్సైజ్ శాఖ పరిధిలోని తొమ్మిది మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ అన్నారు. ఆయన సోమవారం మాచర్ల ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మద్యం దుకాణాల ఏర్పాటుకు వెల్దుర్తి మండలానికి 3, మాచర్ల పట్టణానికి 3, మాచర్ల మండలానికి 2, దుర్గి మండలానికి 2 వైన్ షాపులు మంజూరయినట్లు చెప్పారు. మాచర్ల ఎక్సైజ్ పరిధిలోని దుకాణాలకు ఈ నెల 9వ తేదీ వరకు అర్జీలకు సమయం ఉన్నట్లు తెలిపారు. ఔత్సాహికులు రూ.2 లక్షలు కట్టి పాల్గొనవచ్చన్నారు. ఈ నెల 12న టెండర్ దక్కించుకున్నవారు చట్టబద్దంగా మద్యం విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీఐ ఎన్.వెంకటరమణ, ఎస్సై, సిబ్బంది ఉన్నారు.

## పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గోపి

**వేమూరు అక్టోబరు 7 (ప్రభాతవార్త) :** పండుగల వేళ నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, పేద మధ్య తరగతి కుటుంబాల్లో ఆందోళనకు గురి చేస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం వేమూరులో విలేఖర్లతో మాట్లాడుతూ పప్పు, వంట నూనెల ధరలు 22శాతం పెరిగాయని, ఉల్లి, టమోట సెంచరీకి చేరువలో ఉండగా ఇక పప్పు, వంట నూనెల ధరలు కేజీకి రూ.40లు వరకు పెరిగిందని, దానికి తోడు కూరగాయల ధరలు కూడా అకాశాన్ని అంటడంతో సామాన్యుడు ఏమి కొనేటట్లు లేదు. ఏమి తినేటట్లు లేదని గోపి ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. ఎన్డీయే పాలనలో సామాన్య, మధ్య తరగతి ప్రజల పరిస్థితి దుర్భరంగా తయారైందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులను చక్కబెట్టి నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాల్సి నటువంటి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. ధరల పెరుగుదలను పసిగట్టి నిత్యాసర వస్తువులను వ్యాపారులు బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారుల గోదాములపై ప్రజలు దాడులు చేసే పరిస్థితులు నెలకొంటాయని హెచ్చరించారు. ధరల నియంత్రణ కోసం తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అధికారులు రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని గోపి హెచ్చరించారు. తక్షణం ప్రభుత్వం స్పందించి నిత్యావస సరుకుల ధరలను తక్షణం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వేమూరు ఎంపీడీవోగా శివన్నారాయణ

వేమూరు అక్టోబరు 7 (ప్రభాతవార్త) : వేమూరు మండల పరిషత్ అభివృద్ది అధికారిగా బి.శ్రీమన్నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా తుళ్ళూరు మండలంలో ఎంపీడీవోగా పని చేస్తున్న శ్రీమన్నారాయణ వేమూరుకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీమన్నారాయణకు కార్యాలయ సిబ్బంది బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకుని గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.





## యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26వేల రాకెట్ దాడులు

### కీలక డేటా వెల్లడించిన ఐడిఎఫ్

**టెల్అవీవ్, అక్టోబరు 7:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిచేసి యేడాది పూర్తయిన సందర్భంగా ఐడిఎఫ్ కీలక డేటాను వెల్లడించింది. గాజా పట్టీలో 17,000 మంది హమాస్ ఆపరేటివ్‌లను, ఇజ్రాయెల్‌లో 1,000 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ప్రకటించింది. ఆ గ్రూప్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపింది. వీరిలో 30 మంది హమాస్ బెటాలియన్, 165 మంది కంపెనీ కమాండర్లను మట్టుబెట్టినట్లు తెలిపింది. గాజాపట్టీలో 40,300 లక్ష్యాలపై దాడులు చేశామని.. మొత్తం 4,700 సొరంగ ప్రవేశ మార్గాలను ధ్వంస చేసినట్లు పేర్కొంది. అక్టోబరు 8 నుంచి లెబనాన్‌లోని హెజ్‌బొల్లా కూడా తమపై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ సైన్యం చెప్పింది. దీంతో తాము ఎదురుదాడుల్లో సంస్థకు చెందిన మొత్తం 800 మందిని మట్టుబెట్టగా వీరిలో 90 మంది టాప్ కమాండర్లు ఉన్నట్లు పేర్కొంది. అదే సమయంలో 11,000 హెజ్‌బొల్లా స్థావరాలను పేల్చేమని పేర్కొంది. యేడాది వ్యవధిలో 26,000 రాకెట్లతో దాడులు జరిగాయని.. వీటిల్లో గాజా నుంచి 13,200, లెబనాన్ నుంచి 12,400 దూసుకురాగా.. మిగిలినవి యెమన్, సిరియా, ఇరాన్‌ల నుంచి ప్రయోగించారని తెలిపింది. వీటిల్లో వందల సంఖ్యలో రాకెట్లు ఆయా ప్రాంతాల్లోనే కూలిపోయినట్లు చెప్పింది. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పైకి హమాస్ బలగాలు విరుచుకుపడ్డాయి. నాటి దాడుల్లో మొత్తం 1,200 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో 251 మంది కిడ్నాప్‌నకు గురయ్యారు. వీరిలో కొందరిని విడిపించగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ వద్ద ఇప్పటికే దాదాపు 100 మంది వరకు బందీలుగానే ఉన్నారు.

## వైద్యురాలి కేసులో సంజయ్‌రాయ్ ప్రధాన నిందితుడు



### కోర్టుకు సిబిఐ ఛార్జిషీట్

**కోల్‌కత్తా, అక్టోబరు 7:** కోల్‌కత్తా వైద్యురాలిని ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ అత్యాచారం చేసి హత్యచేసాడని సిబిఐ తన ఛార్జిషీటులో వెల్లడించింది. పోలీస్‌శాఖలోని సివిక్ వలంటీర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రాయ్ ఈ నేరాన్ని ఆతడే చేసాడని వైద్యురాలు ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో విశ్రాంతికోసం వెళ్లిందని బ్రేక్ సమయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సిబిఐ వివరించింది. ఈ కేసుకు సంబంధించి సుమారు 200 మంది వాంగ్మూలాలను రికార్డుచేసామని, సంజయ్‌రాయ్‌ప్రధాన నిందితుడని తేలిందని వివరించింది. అయినా కూడా కేసు ఇప్పటికీ దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐ తన ఛార్జిషీటులో వివరించింది. ఈకేసులో ఇప్పటికీ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగిందన్న ఆరోపణలున్నాయని అందుకే తాము దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 9వ తేదీ వైద్యురాలు ఆసుపత్రిలోనే చనిపోయి పడి ఉందని తదుపరి తర్వాత నిర్వహించిన దర్యాప్తులో ఆమె నరకం చవిచూసిందని పరిస్థితులు చెపుతున్నాయన్నారు. కోర్టు ఆదేశాలమేరకు సిబిఐ దర్యాప్తుచేపట్టిందని ఛార్జిషీటులో వివరించారు. రాష్ట్రపోలీసులుఅ రెస్టుచేసిన సంజయ్‌రాయ్‌ను తాము అదుపులోకి తీసుకుని విచారణచేసినట్లు తెలిపారు. పోలీసులు అప్పటివరకూ సేకరించిన వివరాలను కూడా తీసుకున్నట్లు సిబిఐ ఛార్జిషీటులో వివరించింది. కళాశాలప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను కూడా అరెస్టు చేసామని అలాగే ఈడీ కూడా ఆయన విధినిర్వహణలోని అవకతవకలను దర్యాప్తుచేస్తోందని సిబిఐ కూడా ఆర్థిక అవకతవకలపై ఆధారాలను భగ్నంచేసిన నేరం కింద కూడా దర్యాప్తుచేస్తున్నట్లు వివరించారు. బాధితురాలి సహజరులు రెండునెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ వారు నిరవధిక సమ్మెలోనే కొనసాగుతూ ఆర్‌జికర్ కేసులో న్యాయంజరగాలని కోరుతున్నారని సిబిఐ తన నివేదికలో కోర్టుకు వివరించింది.



## చెన్నై ఎయిర్‌షో మరణాలకు తొక్కిసలాట కారణం కాదు: డిఎంకె

**చెన్నై, అక్టోబరు 7:** తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్‌షోలో చోటుచేసుకున్న విషాదంలో అయిదుగురు మృతి చెందారు. దాంతో డిఎంకె ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం అ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన చాలా మంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డిఎంకె నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14,15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడిఎంకె, బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడంవల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడిఎంకె చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. అయిదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డిఎంకె ప్రభుత్వాన్ని నిందిస్తుంది అని శరవణన్ స్పందించారు. ఈ విషయమై డిఎంకె ఎంపి కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు. ఎయిర్ షో చూసేందుకు వచ్చి రద్దీ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా అయిదుగురు మృతి చెందారనే వార్తలు ఎంతగానో కలచివేశాయి. నిర్వహణ సాధ్యం కాని సమూహాలను నివారించాలి అని ఆమె వ్యాఖ్యానించారు.

### 'భూమిస్తే ఉద్యోగం' కేసులో

## లాలూప్రసాద్, ఇద్దరు కుమారులకు బెయిల్


**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** కేంద్రరైల్వేమంత్రిగా పనిచేసిన కాలంలో భూమిస్తే రైల్వేలో ఉద్యోగం పేరిట నడిచిన కుంభకోణంలో ఆర్జేడీ అదినేత లాలూప్రసాద్ యాదవ్ ఆయన కుమారులు తేజస్వియాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్‌లకు స్థానిక కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి విశాల్ గోగ్నే నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ లక్ష రూపాయలు చొప్పున ఒక్కొక్కరు ధరావత్తు చెల్లించాలని విచారణ జరుగుతున్నంతసేపు వారిని అరెస్టుచేయరని న్యాయమూర్తి వివరించారు. ఢిల్లీకోర్టు అంతకు ముందు సమన్లు జారీచేయడంతో వీరంతా కోర్టుకు హాజరయ్యారు. ఈకేసులో సప్లిమెంటరీ చార్జిషీటు దాఖలుచేసిన తర్వాత నిందితులకు సమన్లు జారీ చేసారు. ఇదే కేసులో ఈడీ అధికారు లు కూడా గత ఆగస్టు ఆరో తేదీన తుది నివేదిక ఇచ్చారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్ ఆధా రంగా ఈడీ అధికారులు కూడా కేసులు నమోదు చేసారు. రైల్వేశాఖలో గ్రూప్‌డి నియామకాలకు సంబంధించి పశ్చిమ సెంట్రల్ జోన్ రైల్వేల్లో ఈ కుంభకోణం జరిగిందని, మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో రైల్వేమంత్రిగా లాలూ యాదవ్ ఉన్నకాలంలోనే జరిగిందని చెపుతున్నారు. 2004నుంచి 2009వరకూ ఆయన మంత్రిగా ఉన్న కాలంలో ఉద్యోగం ఇస్తే తమకు భూములు బహుమతిగా ఇవ్వాలన్న విధానంలో భారీఎత్తున అవినీతి జరిగిందని సిబిఐ దర్యాప్తులో తేల్చింది. ఆర్జేడి సుప్రీంకుటుం బసభ్యులు, ఈడీఅధికారులు కేసులు నమోదు చేసారు.



# మాల్దీవుల్లో పర్యటించండి: మహమ్మద్ ముయిజ్జు

### భారత పర్యాటకులకు ప్రత్యేక వినతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నాలుగు రోజుల పర్యటనకు భారత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. భారత టూరిస్టులు తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానించారు. వారు తమ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నారని వ్యాఖ్యానించారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న నిర్ణయాలు, ఆ ప్రభుత్వ మంత్రులు చేసిన వ్యాఖ్యలతో భారత్-మాల్దీవుల సంబంధాలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఈ తరుణంలోనే ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. 'భారత భద్రతను బలహీనపరిచేలా మాల్దీవులు ప్రభుత్వం వ్యవహరించదు. న్యూఢిల్లీ మాకు విలువైన భాగస్వామి. రక్షణ సహా ఇతర రంగాల్లో ప్రాధాన్యం ఉంటుంది. మేం వివిధ రంగాల్లో ఇతర దేశాలతో సహకారాన్ని పెంపొందించుకుంటున్నప్పుడు మా చర్యలు మా ప్రాంత భద్రత, స్థిరత్వంపై రాజీ లేకుండా ఉండేలా చూసుకుంటాం. మా పొరుగువారు, స్నేహితులపై గౌరవంతో వ్యవహరించడం మా డిఎన్ఎలో ఉంది' అని వెల్లడించారు. అలాగే మాల్దీవ్స్ ఫస్ట్ విధానం గురించి ప్రస్తావిస్తూ.. 'అంతర్జాతీయ సంబంధాల్లో వైవిధ్యతను చూపడం మాల్దీవులకు చాలా అవసరం. అలాగే ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం తగ్గించుకోవాల్సి ఉంది' అని అన్నారు. అయితే దాని వల్ల భారత ప్రయోజనాలు దెబ్బతినవని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగానే భారత పర్యాటకులకు ఆహ్వానం పలికారు. ఈ యేడాది జనవరిలో మోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేదతీరారు. అనంతరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ జాబితాలో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని కోరుతూ.. అక్కడి ఫొటోలను షేర్ చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై అప్పటి మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. పర్యాటక రంగంలో మాల్దీవులతో పోలిస్తే.. లక్షద్వీప్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందని పోస్టు పెట్టారు. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. అలాగే భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ వివాదాలు మాల్దీవుల పర్యాటక రంగంపై పెనుప్రభావం చూపాయి. ఇదిలా ఉంటే ఈ నెల 10 వరకు భారత్‌లో ముయిజ్జు పర్యటన కొనసాగనున్నది. ఇటీవల ఇరుదేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు



### బీహార్ ఎన్నికల్లో

## జెడియుకు 20 స్థానాలు సైతం గగనమే

### జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్

**పాట్నా, అక్టోబరు 7:** బిహార్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 220 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర సిఎం నితీశ్‌కుమార్ చేసిన ప్రకటనకు జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నేత ప్రశాంత్ కిషోర్ కౌంటర్ ఇచ్చారు. నితీశ్‌కుమార్ పార్టీకి 20 సీట్లు కూడా రావని అన్నారు. బిజెపి, నితీశ్‌కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ గత కొంతకాలంగా నితీశ్‌కుమార్‌పై విమర్శలు గుపించారు. నితీశ్‌కుమార్ రాజకీయంగా భారంగా మారారని, ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదని, ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. నితీశ్‌కుమార్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. ఆయన ఎన్‌డిఎ కూటమితో వెళ్లినా, మహాకూటమితో వెళ్లినా ప్రజలు ఓడించడం ఖాయమని చెప్పారు. బిజెపికి కూడా అదే పరిస్థితి ఉంటుందని, బీహార్ సర్కారులో భాగస్వామిగా ఉన్న బిజెపి ఇక్కడి ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీలో పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆరోపించారు.

## ఆప్‌ఎంపి సంజీవ్ ఆరోరా ఇంట్లో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన మరో పార్లమెంటుసభ్యుని ఇంటిపై ఈడీ అధికారులు దాడులునిర్వహించారు. పంజాబ్‌లోని లూథియానాకు చెందిన సంజీవ్ అరోరా ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించినట్లు చెపుతున్నారు. మనీలాండరింగ్ అభియోగాలపై ఎంపి అరోరాపై ఈడీ అధికారులు నజర్ పెట్టారు. రాజ్యసభ ఎంపిగా సంజీవ్ అరోరా కొనసాగుతున్నారు. కోట్లాదిరూపాయల భూమిని అక్రమంగా ఆయన పేరిట ఆయన కంపెనీ పేరిట కొనుగోలుచేసినట్లు ఆరోపణలున్నాయి. ఈడీ కార్యాచరణపై అరోరా మాట్లాడుతూ తనపై దాడులు, సోదాలకు గల పూర్తికారణాలు తెలియడం లేదన్నారు. చట్టాలను గౌరవించే



బాధ్యతాయుత పౌరుడిననని తనిఖీలు ఎందుకు చేస్తున్నారో తనకు తెలియడంలేదని, దర్యాప్తు ఏజెన్సీలకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. వారు అడిన ప్రశ్నలన్నింటికీ జవాబిచ్చానని, వారు కోరిన పత్రాలు మొత్తం సమాచారం అందచేస్తామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం నుంచి కూడా ఈడీ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి సంజీవ్ అరోరా ఇంట్లో సోదాలుచేస్తున్నారు. గడచిన రెండేళ్లుగా ఆప్ నేతలపైనే ఈడీ నజరొపెట్టింది. ఢిల్లీ మజాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఇల్లు, మంత్రి సత్యేంద్రజైన్ ఇంట్లోను సోదాలు చేసారని, కానీ వారికి ఏమీ లభించలేదని మాజీ డిప్యూటి సిఎం మనీశ్‌సిసోడియా తెలిపారు. సిసోడియాను సిబిఐ 2023 ఫిబ్రవరి 26వ తేదీ అరెస్టు చేసింది. మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి ఈడీ ఆయన్ను అరెస్టుచేసింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆయనపై కేసు నమోదుచేసింది. ఇపు అరోరాతోపాటు అరవిం ద్‌కేజ్రీవాల్, సంజయ్‌సింగ్; సత్యేంద్రజైన్‌లు కూడా ఈడీ కేసులను ఎదుర్కొంటున్నారు. వీరిలో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌లకు బెయిల్ లభించింది. సత్యేంద్రజైన్‌ను 2022 మేనెలలోనే అరెస్టుచేసారు. ఇప్పటికీ ఆయనకు బెయిల్ రాలేదు.

## రాజ్యాంగపదవుల్లో 23యేళ్లు కొనసాగిన మోడీ

### కేంద్ర మంత్రుల అభినందనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** రాజ్యాంగబద్ధమైన పదవుల్లో 23 ఏళ్లపాటు నిరాఘాటంగా కొనసాగిన ప్రధాని మోడీకి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుభాకాంక్షలు తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధాని వరకూ నరేంద్ర మోడీ వివిధ పదవుల్లో నిరాఘాటంగా కొనసాగారని ప్రజాజీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా ప్రధాని మోడీ రికార్డుల కెక్కారని అన్నారు. తన యావత్‌జీవితాన్ని జాతి శ్రేయస్సుకోసం, ప్రజాసేవల కోసం ధారపోసారని అన్నారు. ఆయన అంకితభావానికి నిద ర్శనం 23ఏళ్లపాటు కొనసాగడమని అన్నారు. నరేంద్రమోడీజీతోపాటు ఆయన వెన్నంటి నడిచే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అమిత్‌షా తెలిపారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి ఎలా ఉండాలో ప్రధానిమోడీచ ఏసి చూపించారన్నారు. దేశభద్రత, ప్రపంచ స్థాయిలో భారత్‌గుర్తింపును మరింత పటిష్టం చేయడం ఏకకాలంలో వీటిని సాధించిన ఘనత ప్రధాని మోడీదేనని అన్నారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి సహేతుకమైన పరిష్కారం కూడా మోడీజీ చూపించారని అన్నారు. జాతినిర్మాణం, రూపశిల్పిగా ప్రధాని మోడీ అభినందనీయులని అన్నారు. ఎలాంటి విసుగు విరామం లేకుండా సుదీర్ఘకాలం ప్రజాసేవలో 23 ఏళ్లుపూర్తిచేయడం అత్యంత అరుదైన సందర్భం అని అమిత్‌సా వివరించారు. 2001అక్టోబరు ఏడో తేదీన ప్రధానిమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించేంతవరకూ ముఖ్యమంత్రిగానే కొన సాగారు. ఇక అప్పటినుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూవస్తున్నారు. 2014నుంచి దేశప్రధానిగా కొనసాగిన మోడీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచిమూడోసారి ప్రధానిపదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్తలనుంచి సీనియర్ నాయకులు,విభిన్నరంగాలకు చెందిన ప్రముఖులు ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు.



## 'గర్బా'పై పాట రాసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పర్వదినాల సందర్భంగా గర్బానృత్యంపై ప్రధాని మోడీ ప్రత్యేకమైన పాటను రాశారు. ఈ పాటను గాయని పూర్వా మంత్రి ఆలపించారు. నేడు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఆ పాట వీడియోను షేర్ చేశారు. ఈ పవిత్ర నవరాత్రుల్లో దుర్గాదేవిని ప్రజలు ఐక్యంగా వివిధ రకాలుగా ఆరాధిస్తారు. ఈ ప్రత్యేక సమయంలో అమ్మవారి శక్తి, దయను కీర్తిస్తూ అవటికలయ అనే గర్బా పాటను నేను రచించాను. మనందరిపైనా ఆమె కృప ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన గాయని పూర్వా మంత్రి తన అద్భుతమైన స్వరంతో దీనిని ఆలపించారని ప్రధాని మరో పోస్టులో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. గతేడాది కూడా ప్రధాని శరన్నవరాత్రుల వేళ గర్బాపై ప్రత్యేకమైన కవితను రాశాను. అది మ్యూజిక్ వీడియో రూపంలో నాడు విడుదలైంది. చాలాఏళ్లక్రితం దీన్ని రాశానని ఇప్పుడు ఈ గీతాన్ని వింటుంటే పాత స్మృతులు గుర్తుకు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అంతేకాదు గర్బాపై మరో పాటను కూడా తాను రాశానని తెలిపారు. చాలా ఏళ్ల నుంచి రాయలేదు. కానీ గత కొన్ని రోజుల్లో గర్బాపై కొత్త పాటను రాయగలిగాను. నవరాత్రి సందర్భంగా అందరితో ఆ పాటను పంచుకుంటాను అని నాడు ఆయన పోస్టు చేశారు.

ఆ పాటను గాయని ధ్వని భానుశాలి గాత్రాన్ని ఇవ్వగా, స్వరాలను బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చి సమకూర్చారు. జేజస్ట్ మ్యూజిక్ సంస్థ ఆ పాటను చిత్రీకరించింది.

### 12 గంటల సెర్చ్ ఆపరేషన్..

## అదృశ్యమైన వ్యాపారి మృతదేహం గుర్తింపు

**బెంగళూరు, అక్టోబరు 7:** కర్ణాటకలో అదృశ్యమైన ప్రముఖ వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ అలీ (52) శవమై తేలారు. నిన్నటి నుంచి దాదాపు 12 గంటలపాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన పోలీసులు సోమవారం అతడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు మంగళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్ బవ సోదరుడు కావడం గమనార్హం. బిఎం ముంతాజ్ అలీ ఆదివారం ఉదయం అదృశ్యమైన ఘటన కర్ణాటకలో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ధ్వంసమైన అతడి కారును కుల్లూరు వంతెన సమీపంలో వదిలివెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ అంశంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే అతడి ఆచూకీ కోసం 12 గంటలుగా శ్రమించి చివరకు ఫాల్గుణి నది ముఖద్వారం వద్ద అతడి మృతదేహాన్ని గుర్తించారు. ప్రముఖ వ్యాపారిగానే కాకుండా అతడు మిస్బా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆదివారం తెల్లవారుఝామున 3 గంటల సమంయలో అలీ తన ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో కుల్లూరు వంతెన సమీపంలో తన



వాహనాన్ని పార్కింగ్ చేసేముందు నగరమంతా చక్కర్లు కొట్టినట్లు పేర్కొన్నారు. అలీ చివరి మాటలతో అప్రమ త్తమైన అతడి కుమార్తె పోలీసులను సంప్రదిం చడంతో పెద్ద ఎత్తున అతడి ఆచూకీ కోసం గాలించారు. అలీ అదృశ్యమైన వ్యవహారంపై కావూరు పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతడిని డబ్బుల కోసం బెదిరించడం, బ్లాక్‌మె యిల్ చేసిన ఆరోపణలపై ఓ మహిళతో పాటు ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. సోమ వారం అలీ మృతదేహాన్ని వెలికితీసినట్లు మం గుళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ వెల్లడించారు. మరణానికి గల కారణాలను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నగరంలోని ఎజె ఆసుపత్రికి తరలిం చామన్నారు.

## భారత్ సరిహద్దుల్లో చైనా డ్రోన్లు

### కేంద్రానికి నివేదిక ఇచ్చిన హిమాచల్‌మంత్రి

**సిమ్లా, అక్టోబరు 7:** హిమాచల్‌ప్రదేశ్‌లోని భారత్ చైనా సరిహద్దుల్లోడ్రోన్లు కలకలం రేపాయి. రాష్ట్రంలోని కిన్నూర్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనావేనని ప్రభుత్వం అంచనా వేస్తోంది. నిఘా గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నదని రాష్ట్రమంత్రి జగత సింగ్ నేగీ అనుమానం వ్యక్తంచేసారు. సరిహద్దు వెంబడి ఉన్న షిప్కిలా, రిషిడోగ్రీ గ్రామాల్లోడ్రోన్ల కదలికలు ఇటీవల పెరిగాయనిజగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తమకు చెప్పారన్నారు. వాస్తవాధీన రేఖ వెంట రోడ్డునిరానమణ పనులు సాగుతున్నాయని, ఈక్రమంలో నిఘా గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతోపాటు సైన్యం కూడా గుర్తించిందని మంత్రి చెప్పారు. కిన్నూర్ జిల్లాలోని రెండుగ్రామాలు కలిసి చైనాతో సుమారు 240 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే తొమ్మిది అత్యంత ఎత్తయిన పర్వతాలున్నాయి. భారత గగనతలంలో చైనాడ్రోన్లు ఉల్లంఘనకు పాల్పడుతున్నాయని దీనిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్రమంత్రి వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇదే జిల్లాలో ఉన్న 55 సరిహద్దుగ్రామాలను వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతులతో సహా అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు పొరుగుదేశాలపై నిఘా వేయడానికి చైనా ప్రత్యేక బెలూన్లను వినియోగిస్తుందన్న వాదన ఉంది. ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన ఇటీవల తీవ్ర సాధన చేసింది. సుమారు 15 కిలోమీటర్ల ఎత్తులోప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై కొన్ని నెలలక్రితం తూర్పు ఎయిర్‌కమాండ్‌లో శిక్షణ జరిగినట్లు కథనాలు వస్తున్నాయి.

# అంతరిక్షం నుంచే సునీత ఓటు

**న్యూయార్క్, అక్టోబరు 7:** నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధం అయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంనుంచే వినియోగించుకుంటున్నారు. బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్‌మిషన ద్వారా వ్యోమగాములు సునీత విలియమ్స్ బుచ్‌విల్‌మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. తిరుగుప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపం తలెత్తడంతో వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలో ఈఏడాది నవంబరులోజరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరూ అంతరిక్షంనుంచే తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కమాండర్‌గా విధులునిర్వర్తిస్తున్న ఆమె భూమి ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్లపైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటుహక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలువురు ఐఎస్ఎస నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంతరిక్షంనుంచి ఓటుహక్కు వినియోగించుకున్న తొలి అమెరికన్‌గా డేవిడ్ వూల్ఫ్ రికార్డు సాధించారు. మీర్‌స్పేస్ స్టేషన్ నుంచి ఆయన ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2020 ఎన్నికల్లో కేట్‌రూబిన్స్ కూడా ఇలాగే ఓ టువేస్తే ఇపుడు సునీత కూడా అంతరిక్షంనుంచే ఓటువేస్తున్నారు. విదేశాల్లోని అమెరికన్లు ఎలా ఓటుహక్కు వినియోగించుకుంటారో అలాగే సునీత కూడా ఓటువేస్తారు. ఇందు కోసం ఆమె తొలుత ఫెడరల్‌పోస్టుకార్డు అప్లికేసన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అది వచ్చాక ఐఎస్ఎస్ కంప్యూటర్ సిస్టంనుంచి ఎలక్ట్రానిక్ బ్యాలెట్ పద్ధతిలో తన ఓటువేస్తారు. నవంబరు ఐదో తేదీ అమెరికా



అధ్యక్షపదవికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లి కన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షు రాలు కమలా హారిస్ బరిలోకి దిగారు. ఇద్దరి మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈనేప థ్యంలో ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్న దానిపై ఉత్కంఠనెలకొంది.

# శివయ్య అభిషేకాలకు పోటెత్తిన భక్తులు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తగ్గేదేలే అంటున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు,మరో వైపు విఐపిలతో ఆలయం కిట కిట లాడుతుంది.సోమవారం కాబట్టి ఉదయం నుంచి స్వామి అమ్మవార్ల అభిషేకాలు గణనీయంగా జరిగాయి. ఆలయాధికారులు అందించిన మేరకు స్వామి అమ్మవార్ల అభిషేకాలు 169 జరిగాయి,సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 41 జరిగినట్లు అధికారికంగా ప్రకటించారు. ఉదయం నుంచి ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమౌతుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు భద్రత కల్పించటంలో దేవస్తానం సిబ్బంది, ఎస్పిఎఫ్ సిబ్బంది ఎంతో జవాబుదారి తనంతో వ్యవహరిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో హరహరమహాదేవా శంభోశంకరా అంటూ స్మరించుకుంటూ కనబడ్డారు.ఆదివారం రాత్రి నుంచి వర్షం కురుస్తున్నా భక్తులు ఖాతరు చేయలేదు. సోమవారం సాయంత్రం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సుమారు 27వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. మరో వైపు ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశించారు. దాంతో అడ్డదారి దర్శనాలకు బ్రేక్ పడింది. తగ్గని జనం రూ.200దర్శన టిక్కెట్లు 2303 రూ.50ల టిక్కెట్లు 1287 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో గతంలోదళారుల జేబుల్లో వెళ్లె ఆదాయాలు శివయ్య ఆదాయంలో పడుతున్నాయి. 4వ గేటు నుంచి వచ్చే భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది.


గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2308 మంది.

రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1005, రూ.1500ల టిక్కెట్లుతో 287 మంది., రూ.2500ల టిక్కెట్లు 199, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 52 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది.

# మోడీ, చంద్రబాబు, పవన్ నేతృత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి

## - 356 మంది లబ్ధిదారులకు 550 ఉపకరణాలు పంపిణీ: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేటగ్రండేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దివ్యాంగుల సామాజిక, సాంస్కృతిక, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో అలిమ్కో సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని దివ్యాంగుల ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు లక్ష్మణరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో నెల రోజుల వ్యవధిలోనే ఆగష్టు 3వ తేదీన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం నిర్వహించి అక్టోబర్ 7వ తేదీన పంపిణీ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదని దీనికి సహకరించిన అలిమ్కో సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసు ్తన్నామని అన్నారు. చంద్రబాబు నాయుడు దివ్యాంగులను విభిన్న ప్రతిభావంతులుగా గుర్తించి దానికి ఒక కమిటీ వేసి ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మండపాక అప్పన్న దొరను నియమించారని అన్నారు. దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవడానికి వికలాంగుల సహాయ సంచాలకులు ఆర్థిక రుణాలు ఇప్పించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఉమా మనో వికాస కేంద్రం పెద్దిరెడ్డి దివ్యాంగులకు జగ్గంపేటలో వృత్తి విద్య శిక్షణ నైపుణ్యం కేంద్రం ఏర్పాటు చేయాలని దానికి కావాల్సిన అన్ని వసతులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని జగ్గ ్ంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల్లోని దివ్యాంగుల లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్ చైర్లు, వినకిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు, సంక కర్రలు వంటి



ఉపకరణాలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట రవి, మండపాక అప్పన్న దొర, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, అత్తులూరి నాగబాబు, ఒమ్మి బిందు మాధవి, అడబాల వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల సర్పంచులు, ఎంపిడీఓలు, ఎమ్మార్వోలు, పంచాయతీ సెక్రటరీలు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు సిఆర్ఓ శ్రీరామ్, యు రాజు, అలిమ్కో, ఉమా మనో వికాస్ కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించాలి: ప్రభుత్వ ఉద్యోగులు

**విజయవాడ, అక్టోబర్ 7, ప్రభాత'వార్త' :** దసరా సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు వేయికళ్ళతో కూటమి ప్రభుత్వం తమకు మేలు చేస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని, డిఏ, ఐఆర్, పిఆర్‌సి కమీషన్ నియామకం, ఉద్యో గులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లిస్తా రని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సం ఘం రాష్ట్ర అద్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వస్తే తమకు మేలు జరుగుతుందని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగే క్యాబినెట్ సమావేశంలో తమకు న్యాయం చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిపిఓగా జి.ఆర్‌ఎస్‌రావు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా జి.ఆర్.ఎస్.రావును నియమిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న కిశోర్‌బాబు సెప్టెంబర్‌లో పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రస్తుతం సిపిఓ అడ్మిన్‌గా పని చేస్తున్న శ్రీనివాసరావును పిసిపిఓగా అదనపు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. దీంతో ఆయన ఈనెల 1 నుంచి పిసిపిఓగా అదనపు బాధ్యతలు చేపట్టారు. తాజాగా జిఆర్‌ఎస్ రావును దక్షిణ మ ధ్య రైల్వే జోన్ పిసిపిఓగా పూర్తిస్థాయిలో నియమించారు. ఆయనతోపాటు తూర్పు తీర రైల్వే జోన్‌లో పని చేస్తున్న సిద్దార్థ్ కట్టి నుంచి పిసిపిఓగా పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించాలని ఆదేశజంచారు. రైల్వేలో డిసెంబర్‌లో జరుగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల 3-2024 రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జిఆర్ఎస్.రావు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ పిసిఓగా సోమవారం పూర్తిస్థాయి ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ జిఆర్ఎస్. రావును పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిఇఓ యం.బాలమురళీధర్, హెచ్‌ఆర్ విభాగం అధికారులు జయశంకర్ చౌహాన్, ప్రకాష్‌కుమార్, సయ్యద్ నూరుల్ హక్‌తో పాటు పలువురు సంబంధిత ఉన్నతాధి కారులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.



తెలుగు రాష్ట్రాల పూర్తిస్థాయి రైల్వే పిసిపిఓగా నియమితులైన జిఆర్‌ఎస్ రావు

# సర్వభూపాలుడిగా దేవదేవుడు

**తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో నాల్గవరోజు సోమవారం రాత్రి ఉభయ దేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై మలయప్పస్వామి భక్తులనుకటాక్షించాడు. ఏడుకొండలపై జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు సాక్షాత్తు సపరివారదేవతలు బ్రహ్మ ముహూర్తంలో వచ్చి కొండపై ఉండి ఉత్స వాలను పర్యవేక్షిస్తారని ప్రతీతి. అంతటి ప్రాదాన్యత ఉన్న దేవదేవుడు సర్వభూపాలుని వాహనంగా చేసుకుని ఊరేగడం భక్తులను ఆనందపరవశుల్ని చేసింది. మీఢవీధుల్లో మలయప్పస్వామి భక్తుల కర్పూర హారతు లందుకుని కలియుగంలో నన్ను శరణుజొచ్చిన వారిని కాపాడుతానంటూ ఆశీర్వ ంచారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, అర్చకులు పాల్గొన్నారు.

# పంచాయితీల విధులలో కమీషన్లు డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్యేలు

## - వైఎస్సార్సీ పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షుడునరవీంద్రారెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలోని పంచాయితీలకు కేంద్రం నుంచి విడుదలైన 15వ కమిషన్ నిధులలో రాష్ట్రంలోకూటమి ఎమ్మెల్యేలు సర్పంచుల నుంచి కమీషన్లు డిమాండ్ చేయడం అప్రజాస్వామ్యమని వైఎస్ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్రం ను ంచి వచ్చిన నిధులను గ్రామాల అభివృద్ధి కోసం పంచాయితీలు ఖర్చు చేస్తాయన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, పంచాయితీ కార్యదర్శిలను అడ్డుపెట్టుకుని సర్పంచులు తమను కలవాలని నిధుల వ్యయంలో కమీషన్లు చెల్లిస్తేనే బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఇస్తుండటం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో అత్యధిక పంచాయితీలలో రాష్ట్రప్రజలు వైసీపీకే పట్టం కట్టారన్నారు. పంచాయితీ సర్పంచులు గ్రామాల్లో పారిశుద్ద ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలకల్పన, వీధి లైట్లు ఏర్పాటుతోపాటు మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే సొంత నిధులను ఖర్చు చేశారన్నారు. రాష్ట్రం నుంచి నిధులు ఇవ్వకపోగా కేంద్రం నుంచి విడుదైలన నిధులలో కూడా ఎమ్మెల్యేలు కమీషన్లు ఆశిస్తుండటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల నుంచి ఎన్నిక కాబడిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినధులకు రాజ్యాంగ బద్దంగా ఇవ్వాల్సిన ప్రోటోకాల్ హక్కులకు కూడా ఇటీవల కాలంలో విఘాతం కల్పిస్తుండటంతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్దం అన్నారు. పంచాయితీ కార్యదర్శిలు కూడా ఎమ్మెల్యేల మెప్పుకోసం స్థానిక సంస్థల ప్రజా ప్రతనిధులను గౌరవించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు పంచాయితీ నిధులలో అజమాయిషీని వీడనాడి సర ్పంచుల నిధులు స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకునే దిశగా చూడాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్‌తోపాటు వారి అధికారంలోకి కూటమి నేతలు చొరబడితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

# రాష్ట్ర వ్యాప్తంగా ఫోక్సో చట్టం కింద నియామకమైన స్పెషల్ పిపిల తొలగింపు హోం శాఖ కార్యదర్శి ఉత్తర్వులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 7,ప్రభాతవార్త** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఫోక్సో చట్టం క్రింద నమోదైన కేసుల విచారణకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియామకమై భాధ్యతలు నిర్వర్తిస్తున్న 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను తొలగించమని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సదరు 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను తొలగిస్తూ రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి విశ్వజిత్ ఆదేశాలు జారీ చేశారు. లోలుగు వెంకట రమణ మూర్తి(శ్రీకాకుళం),మావూరి శంకర రావు(విజయ నగరం), పితాని శ్రీనివాసరావు(కాకినాడ), కె.కృష్ణ(విశాఖ)ఎం. వెంకటేశ్వ ర్లు(భీమవరం), ముంజులూరు వెంకట మహేష్ కుమార్(మచిలీ పట్నం), చినుకా సురేష్ చంద్ర యాదవ్(తెనాలి) యనమల వెంకటే శ్వర్లు(ఒంగోలు), డి.శైలజారెడ్డి(నెల్లూరు),వి.వెంకటేశ్వరరెడ్డి(కర్నూల్) ,ఎస్.రామసుబ్బారెడ్డి(కడప),వి.శైలజ(చిత్తూరు)లన ు తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మద్యం టెండర్లలో టిడిపి ఎమ్మెల్యేల చేతివాటం

## - జేబులు నింపుకునేందుకు కొందరు అధికారపార్టీ నేతల యత్నాలు

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు టిడిపి నేతలు మద్యం టెండర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు బలంగా ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని నియోకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలే మద్యం షాపుల్లో యజమానులను మీరు ఎవరు టెండర్లు వేయవద్దని ఫోన్ ద్వారా హుకుంజారీ చేసినట్లు తెలియవచ్చింది. మా వాళ్లే టెండర్లు వేసుకుంటారు మీరు వేయవద్దని, మా మాట క ఆదని వేస్తే షాపులు దక్కించుకున్న తర్వాత ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల తొమ్మిది తేది మద్యం షాపుల కోసం టెండర్లు వేసుకునేందుకు ఆఖరు తేది. ఈ నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మద్యం షాపుల నిర్వహణకు సంబంధించి టెండర్లు వేసే విషయంలో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కొన్ని చోట్ల అధికార పార్టీలో ఎమ్మెల్యేను కాదని టెండర్లు వేసుకునేందుకు ప్రయత్నం చే స్తున్నారు. అనంతపురం జిల్లాలో ఒక ఎమ్మెల్యే మాత్రం నియోజకవర్గ మొత్తం యజమానులు నెలకు 15 లోల కప్పం కట్టాలని, ఈ ఒప్పందానికి ఒకే అయితే టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చని మద్యం షాపుల యాజమానులకు కొందరికి జారీ చేసినట్లు తెలిసింది. మరో నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదు నాకు మాత్రం షాపుకు ఇంత మొత్తం యజమానులు కమిషన్ కింద ఇవ్వాల్సిందేనని చెబుతున్నట్లు తెలియవచ్చింది. జిల్లాలో రెండు మూడు నియోజకవర్గాల మాత్రం టెండర్లు ఎవరు వేయరాదని చెబుతూ సొంతంగా ఆయా ఎమ్మెల్యేలే టెండర్లు వేయించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక నియోజకవర్గంలో లిక్కర్ డాన్‌గా గుర్తింపు నాయకుడు రంగ ప్రవేశం చేసి మద్యం షాపుల యజమానులతో సిండికేట్ చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ విషయంలో ఒక మాజీ ఎమ్మెల్యే వర్గీయులు అడ్డు తగులుతున్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో టెండర్ల నామినేషన్ తగ్గిపోయి ప్రభుత్వ ఆదాయానికి గండిపడే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో నూట అరవై మూడు మద్యం షాపులకుగాను దాదాపు 300 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో 21 మధ్యం షాపులకు గాను దాదాపు 200 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో ఇప్పటి వరకు 60 షాపులకు సింగిల్ దరఖాస్తు కూడా పడలేదని తెలివి వచ్చింది. దీన్ని బట్టి ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేల ఒత్తిడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎక్సైజ్ స్టేషన్ వద్ద తమ అనుచరులను నిఘా వేసి ఎవరు వేయకుండా ఆయన బయాన పద్దతుల అవలంభిస్తున్నట్లు తెలియవచ్చింది. లాటరీ పద్దతిలో కూడా తమకు అనుకూలంగా షాపులు దక్కేలా నేతలు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఆర్టీసీని లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తా :వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం



ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న పీఎస్ మునిరత్నం

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ గా పి.ఎస్. మునిరత్నం ఆర్టీసీ హౌస్‌లో అధికారుల సమక్షంలో సోమవరాం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం ఆర్టీసీ బస్సులను నడుపుతున్న ఘనత ఆర్టీసీ సంస్థకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఎక్కువగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉచత బస్సు పథకాన్ని ముఖ్యమంత్రి ఆదేశాలతో అమలు చేయడం జరుగు తుందన్నారు. రాష్ట్రానికి ఒక విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నాకు అతి ముఖ్యమైన ఆర్టీసీ వైఎస్ చైర్మన్ పదవి అప్పగించారన్నారు. పదవికి వన్నె తెచ్చేలా ఆర్టీసి సంస్థను అభివృద్ధి బాటలో పయనించేలా చైర్మన్ కొనకళ్ల నారాయణరావు యువ నాయకులు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబే పాయుడు కుప్పం నియోజకవర్గానికి 8 సార్లు శాసనసభ్యులుగా గెలిచిన చరిత్ర ఉందన్నారు. నాకు పదవి దక్కడం కుప్పం నియోజకవర్గానికే తలమానికం అన్నారు. ప్రతి క్రైసిస్ ని ఒక అవకాశంగా మలచుకుని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముందుకి తీసుకెళ్లగల సమర్థత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉందని, ఇలాంటి ముఖ్యమంత్రి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. 2047 కు భారతదేశాన్ని ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఉండేలా చేయడంతోపాటు ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచేలా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.

# సంప్రదాయాల పరిరక్షణకు వైదిక కమిటీ:మాన్యువల్ రశీదులకు చెల్లుచీటి, అర్థరాత్రి మారువేషంలో ఇఒ పరిశీలనలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన కాలం నాటి సంప్రదాయాలను పరిరక్షించుటకు,సంస్కృతిని భావి తరాలకు అందించుటకు ఎలాంటి సంప్రదాయ విఘాతాలకు అవకాశం ఇవ్వకుండా పూజలు, సేవలు నిర్వహించే విషయంలో చర్చించి చర్యలు తీసుకొనుటకు శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ చర్యలు తీసుకుంటున్నారు.గత 15 రోజులుగా ఆలయంలో సిబ్బంది విధి నిర్వహణ అంటే వణుకుతున్నారు. దేవాదాయశాఖలో మంచి అనుభవం సంప్రదాయాల మీద అవగాహన ఉన్న చంద్రశేఖర్ ఆజాద్ గాడి తప్పిన, దారి తప్పిన సంప్రదాయాలు,పరిపాలనను గాడిలో పెట్టెందుకు నిబంధనల కొరడా ఝుళిపిస్తున్నారు. సోమవారం అర్థరాత్రి దాటిన తరువాత వేకువ జాము 2గంటలకు ఓ సామాన్యభక్తుని వలే ఆకస్మిక తనిఖీలు గోపురాల వద్ద తనిఖీలు జరిపారు.ఓ సెక్యూరిటి ఉద్యోగిని తాము బయట నుంచి వచ్చామని 'డబ్బులిస్తాను మా వాళ్లు పది మంది ఉన్నారు. సుదర్శనం ' చేయించమంటూ కోరగా ఆ ఉద్యోగి తిరస్కరించినట్లు సమాచారం.

వైదిక కమిటి ఏర్పాటు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు,సేవలతోపాటు పలు అంశాలను సంప్రదాయాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు ఆలయ ఉద్యోగుల ఇష్టారాజ్యంగా మారింది.కానీ అలా కాకుండా సంప్రదాయాలు, ఆలయంలో ఆచారాల అమలు,ఉత్సవాల నిర్వహణ దిట్టానికి సంబంధించిన అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకొనుటకు అధికార నంది, కంచుగడపకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుటకు ఈ వైదిక కమిటి నిర్ణయాలు తీసుకుంటుంది.కంచుగడప వద్ద ఉన్న ఓ అధికార నంది విగ్రహం వాలింది.దీనిని తొల గించి పున: ప్రతిష్ట చేయాల్సి ఉంది. ఇలాంటి అంశాలకు సంబంధించి చర్చించుటకు ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారు.ఈ కమిటికి వైదిక కమిటి అని పేరు పెట్టారు.ఈ కమిటిలో ఆలయ ప్రధానార్చకులు-2 సంబందం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ వేదపండితులు దర్భా బాలసుబ్రమణ్యం, మరో వేదపండితులు హెచ్‌వి.శివప్రసాద్‌శర్మ, పౌరోహితులు ఎవివిఎస్‌డివి ప్రసాద్, అర్చకులు పి.నరసింహామూర్తి,పరిచారకులు వి. వెంకటేశ్వర శర్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆలయంలో సంప్రదాయ నిర్ణయాలకు సంబంధించి ఆగమశాస్త్రం మేరకు నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా కొత్తగా నియమించారు.

మ్యానువల్ రశీదులకు చెల్లుచీటి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సేవలు,టిక్కెట్లు,అతిథి గృహాలకు సంబంధించిన అంశాలకు సంబంధించిన రాబడులపై ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. గతంలో పలు చోట్ల మ్యానువల్ రశీదులతో పరిపాలన సాగుతుండేది. కానీ ఈ విధానంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటాయని భావించిన ఇఓ వెంటనే ప్రతి కౌంటర్‌లో కంప్యూటీకరణ చేసారు. వసూళ్లను ముఖ్యంగా సేవా/పూజా/ దర్శనం టిక్కెట్లు,డొనేషన్లు పార్కింగ్ ఫీజులు,లాకర్స్, లైసెన్స్ రెన్యూవల్, బాడుగలు,లాకర్ రెంట్స్,కౌలుకు సంబంధించి వసూళ్ళను ఇక మీదట మ్యానువల్ రశీదుల ద్వారా కాకుండా కేవలం కంప్యూటర్స్, బయో మెట్రిక్ ద్వారా నిర్వహించాలని ఆదేశించారు.

# సిఐడి మాజీ డిజి, ఐపిఎస్ అధికారి పి వి సునీల్ కుమార్‌పై అభియోగాలు నమోదు

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి పి వి సునీల్ కుమార్‌పై అభియోగాలు నమోదు. సోషల్ మీడియాలో సునీల్ చేసిన వ్యాఖ్యలపై ప్రవర్తన నియమావళికి భిన్నంగా ఉన్నట్టు అభియోగ పత్రంలో పేర్కొన్న ప్రభుత్వం. రఘురామరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు. ప్రభుత్వం పై ఎస్ ఏడాది జులై 12 న సోషల్ మీడియాద్వారా సునీల్ తనపై అభ్యంతకరం వ్యాఖ్యలు చేసినట్లు ఆర్‌ఆర్‌ఆర్ ఫిర్యాదు. సునీల్‌పై క్రమశిక్షణ చర్యలకు ప్రభుత్వం నిర్ణయం. ఇప్పటికే బదిలీ చేసి వెయిటింగ్‌లో ఉంచిన ప్రభుత్వం. 15 రోజుల్లోపు అభియోగాలపై సమాధానం ఇవ్వాలని ఆదేశాలు.

# పరిశ్రమల దిశగా అనంతపురం పార్లమెంట్‌సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ




మంత్రి టిజి భరత్‌తో బేటి అయిన అనంతపురం ఎంపి లక్ష్మినారాయణ

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ జిల్లా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్‌ని వారి స్వగృహంలో కలిసి అనంతపురం పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దాలని ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. భారీ పారిశ్రామిక శాఖ మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. త్వరలో అనంతపురం జిల్లాలో ఆజాద్ బస్సులు తయారు చేసే పరిశ్రమ రాబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మాజీ మంత్రి టిజి.వెంకటేష్‌ని కలిసి పలు సమస్యలపై చర్చించారు.

# దుర్గమ్మకు శ్రీకాళహస్తి నుండి పట్టువస్త్రాల సమర్పణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 7, ప్రభాత'వార్త' :** వేడుకగా జరుగుతున్న దసరా ఉత్సవాల్లో దుర్గమ్మవారికి సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవాలయం నుండి పట్టువస్త్రాలు, సారె ను అందించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవాలయం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ బృందం పట్టువస్త్రాలను తీసుకురాగా వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు, వేదపండితులు మంగళకర స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి మేళ తాళాలు, మంత్రపఠనాలతో తోడ్కొని వెళ్ళారు. అక్కడ దుర్గమ్మవారికి పట్టువస్త్రాలను వుంచి పూజించిన అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం ఇఓ బృందంకు దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటో, శేషవస్త్రాలను దుర్గమ్మ ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు అతి పవిత్రంగా స్వీకరించే లడ్డూ ప్రసాదం అత్యంత నాణ్యతతో తయారుచేస్తున్నట్లు ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ జి సృజన వెల్లడించారు. సోమవారం కలెక్టర్ శ్రీ అమ్మవారి లడ్డూ,

అన్నప్రసాదాలు తయారుచేస్తున్న పోటును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పాటిస్తున్న ప్రమాణాల వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర ్భంగా కలెక్టర్ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆదేశించారు. పలు సూచనలు కూడా చేశారు. లడ్డూ ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వాడుతున్నామన్నారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపుతున్నామని, ఫలితాలు నమోదుకు చర్యలు తీసుకున్నామన్నారు.



ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

8-10P□g7exHMNWJQE.qxd:8-10P□g7exHMNWJQE.qxd 01/01/01 9:06 AM Page 1



# 18వేల కోట్ల రుణమాఫీ మోడీకి కన్పించడం లేదా?



## బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ చేశారా?

### గాంధీభవన్ ముఖాముఖిలో 95 అర్జీలు స్వీకరించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** 'రైతుల్లో వ్యతిరేకత ఉంటే మాకు అసంతృప్తి సెగ తాకేది కదా – రుణ మాఫీపై బిఆర్ఎస్ ప్రపంచాన్ని మోసం చేస్తున్నది.. తెలంగాణలో రుణమాఫీ మోడీకి కనిపించడం లేదా? రుణ మాఫీపై విషప్రచారం అధికారం కోల్పోయిన బాధలో ఒకరిది అధికారంలోకి రావాలనే బాధతో ఇంకొ కరిది' అని వ్యవసాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపహాస్యం చేశారు. గాంధీభవన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు పెద్దఎత్తున హాజరై మంత్రి నాగేశ్వరావుకు భూ సమస్యలు, ఉద్యోగాలు, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్ళు, పలు సమస్యలపై 95 విన్నపాలు అందజేశారు. నేరెడుచర్ల మండలానికి చెందిన యాదమ్మ అనే వృద్ధురాలు భూమి విషయంలో ఫిర్యాదు చేయగా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు ఫోన్ చేసి తుమ్మల ఆదేశించారు. ఇదే విధంగా పలు అర్జీల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడినారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటికి 22లక్షల మందికి రైతు రుణమాపి చేశాం ఇంకా 20లక్షల మంది రైతులకి మాఫి చేయాల్సి ఉందని అన్నారు. మేం నిత్యం రైతుల్లో తిరుగుతున్నాం ప్రభుత్వంపై అసంతృప్తి అనేది లేదని ఆయన కొట్టివేశారు. రుణమాఫి పూర్తికాగానే రైతుభరోసా నిధులు వేస్తాం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వంటి ప్రభుత్వం ఎక్కడైనా ఉంటే చూపాలని ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ రుణమాఫి మోదీకి కనిపించడంలేదా రూ. 18వేల కోట్లు రుణమాఫి బిజెపికి కనిపించడలేదా బిజెపి పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ చేశారా అని ఆయన ప్రశ్నించారు. పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసు కెళతాం అని అన్నారు.

ఇది ఒక అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తులు తీసుకుం టున్నారు మరోవైపు గాంధీభవన్‌లో మంత్రులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషించదగ్గ అంశమని ఆయన అన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

# అందుబాటులో 58.86 లక్షల టన్నుల ఇసుక

### గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 15 నిల్వకేంద్రాల్లో 4.86 లక్షల టన్నుల , 28 డీసిల్టేషన్ పాయింట్‌లలో 54 లక్షల టన్నులు కలిపి మొత్తంగా 58.86 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. వీటి ద్వారా రోజుకు 37 వేల టన్నుల ఇసుక సరఫరా చేస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వివిధ నదుల్లోని 108 రీచ్‌ల్లో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు ప్రారంభిస్తున్నాం. తద్వారా మరో 70 లక్షల టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుంది. సెమీ మెకనైజ్డ్ కింద 48 రీచ్‌ల్లో యంత్రాలతో ఇసుక తవ్వకాలకు అన్ని అనుమతులూ తీసుకుంటున్నాం. ఇలా 1.40 కోట్ల టన్నుల ఇసుక తవ్వి సరఫరా చేస్తాం. వారం ఆరంభంలోనే ఆ వారానికి సరిపడా నిల్వలతో ఆన్‌లైన్ బుకింగ్‌కి అవకాశం కల్పించాం. ఇక నుంచి ఇందులో పది శాతం నిల్వలను ఏరోజుకు ఆరోజు తత్కాల్ తరహాలో బుక్ చేసుకోవచ్చు. వీటని ఆయా జిల్లాల్లో అత్యవసర అవసరాలు తీర్చేందుకు కలెక్టర్లు కేటాయిస్తారు. వినియోగదారుల వద్ద ఇసుక తవ్వకాలకు అయ్యే ఖర్చు , స్థానిక సంస్థలకు జమయ్యే సీనరేజ్ ఫీజు, ఇంటికి ఇసుక చేరవేయడానికి అయ్యే రవానా వ్యయం , 5 % జీఎస్టీ మాత్రమే వసూలు చేస్తున్నాం. ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా తీసుకోవడం లేదు. పట్టా, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున ఆయా పట్టాదారుల ఇసుక మేనేజ్‌మెంట్ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాల అని మీనా పేర్కొన్నారు.

# సిఎంతో మాట్లాడి రైతులు, ఉద్యోగులకు మంచి కోసం చర్యలు తీసుకుంటా

### రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** నష్టాల ఊబిలో ఉన్న నార్మల్ మదర్‌డెయిరీకి పూర్వవైభవం తీసుకువచ్చి అటు రైతులు, ఇటు ఉద్యోగుల్లో ఆనందం నింపడానికి కృషిచేస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నార్మల్ మదర్‌డెయిరీ ఛైర్మన్‌గా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీంప్లైలయ్యతో కలిసి మంత్రి హాజరై ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మదర్‌డెయిరీ లాభాల బాటలో సాగిందని.. కొంతకాలంగా కారణాలేమయినప్పటికీ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టుందన్నారు.

# అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తున్న కన్వెన్షన్ సెంటర్లపై దాడులు

### నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు సీజ్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తున్న కన్వెన్షన్ సెంట్లపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహంచారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను వినియోగిస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన ఘటన శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సందర్భంగా 10.9లీటర్ల మద్యం, 1.5 లీటర్ల మరో రకం మద్యం, పాండిచ్చేరికి చెందిన 53 బాటిళ్లను పోలీసలు స్వాధీనం చేసుకున్నారు. రిసార్ట్స్ వారిపై కేసు నమోదు చేసనిట్లు శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు. శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మొయినాబాద్ వెంకటాపురం ప్రాంతంలో రెయిన్‌బో రిసార్ట్ ఫామ్ హౌస్‌లో ఎక్సైజ్ అనుమతి లేకుండా ఒక ఈవెంట్ నిర్వహించారు. ఈవెంట్లో 80 మందిని ఆహ్వానించారు. ఈ ఈవెంట్‌కు వచ్చిన ఒక్కొక్కరి వద్ద రూ.4999 వసూలు చేశారు. అనుమతి లేకుండా మద్యం వినియోగిస్తున్న కారణంతో రిసార్ట్స్ వారిపై కేసు నమోదు చేసినట్లు కృష్ణప్రియ తెలిపారు. మరో కేసులో ఇదే ప్రాంతంలోని అవిన్య కన్వెన్షన్ హాల్లో ఎక్సైజ్ పోలీసులు 22 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కన్వెన్షన్‌లో ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని వినియోగిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఈఎస్ కృష్ణప్రియ తెలిపారు.

# తెలంగాణ ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

### పదేళ్ల బిఆర్ఎస్ నిర్లక్ష్యంతో కుంటుపడిన పట్టణాల ప్రగతి

### హౌజింగ్, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ పట్టణ ప్రజల మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత చూపాలని గత పదేళ్ళ రాష్ట్రప్రభుత్వనిర్వాకం వల్ల దేశంలోనే అత్యంత తక్కువ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలు తెలంగాణకు కేటాయించబడ్డాయని హౌజింగ్ పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్టాండింగ్ కమిటి మెంబరు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు.

గత పది సంవత్సరాలలో భారత దేశవ్యాప్తంగా 118.64 లక్షల ఇండ్లను కేటాయిస్తే తెలంగాణకు కేవలం 1.58లక్షల ఇళ్ళు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు 21.37 లక్షలు, ఉత్తరప్రదేశ్‌కు 17.76 లక్షలు, మహారాష్ట్రకు, గుజరాత్‌కు చెరొక 13.64 ఇళ్ళు మంజూరు చేశారని ఆయన వివరించారు. పదేళ్ళుగా బిఆర్ఎస్ నిర్వాకం వల్ల కేంద్రంలో సమన్వయం చేసుకోవడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో కొత్త పాలనమొదలైందని పేద ప్రజల డాటాను సేకరించామని మాకు 33.88 లక్షల ఇండ్లు కావాలని ఆయన కోరారు.

వచ్చే ఐదేళ్లలో ఒక కోటి ఇళ్లు నిర్మించాలని కేంద్రప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఈ యేడు ఆరులక్షల ఇళ్ళు తెలంగాణకు ఇవ్వాలని ఆయన గట్టిగా పట్టుపట్టినారు. దేశానికి హైదరాబాద్ ఫైనాన్సి యల్ గ్రోత్ ఇంజన్‌గా ఉందని మెట్రో ప్రజారవాణ విస్తరణకు పూనుకోవాలని కోరారు. హైదరాబాద్ 50 కి.మి మేరకు చుట్టుగా విస్తరించిందని,ట్రాఫిక్ సమస్యలు అనేకం నెలకొన్నాయని తెలిపారు. నిరుద్యోగం ఇతర సమ్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వంటి నగరాలలలో చుట్టుపక్కలఅనేక గ్రామ పంచాయతీలు పట్టణీకరణగా మారుస్తు మున్సిపాలిటీలుగా మారాయి కానీ అనధికారక లే అవుట్ల వలన సరైన రోడ్లు,నీటి సరఫరా మరియు మురుగు నీరు వ్యవస్థ సరిగా లేవు కాబట్టి ఈ క్రమంలో మా కమిటి సమావేశాలను ఫలవంతం చేయడానికి మరియు వచ్చే ఐదు సంవత్సరాలలో పట్టణీకరణ జరగాలని కోరారు.

# మునుగోడు, దేవరకొండలను సస్యశ్యామలం చేస్తాం

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**చింతపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జిల్లాలో వెనుకబడిన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడానికి రెండేళ్లలో డిండి ఇరిగేషన్ పథకాన్ని పూర్తి చేస్తామని రోడ్లు భవనాలశాఖ,సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.సోమవారం మాల్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కెసిఆర్ సొంత నియోజకవర్గం అభివృద్ధి చేశాడేతప్ప రాష్ట్రంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టితే తాము అధికారంలోకి వచ్చిననాటినుడి నెలకు 65వేల కోట్ల రూపాయల ఇంట్రెస్ట్ కడుతున్నామని తెలిపారు.కెటిఆర్,హరీష్‌రావు పిచ్చిపట్టి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.సిఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో శ్రీశైలం టన్నల్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే కెసిఆర్ వచ్చిన తరువాత తనకు పేరు వస్తుందని ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా నిలిపివేశారని ఆరోపించారు.మూసి ప్రాజెక్టుకు డిపిఆర్ కేటాయించకముందే లక్షన్నర కోట్లు అవినీతి జరిగిందని కెటిఆర్, హరీష్‌రావులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆరోపించారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన వారికి టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.

# సీట్ల కోసం దేశాన్ని ముక్కలు చేయొద్దు

### సీనియర్ కాంగ్రెస్ నేత వి హనుమంతరావు



**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** సీట్లకోసం దేశాన్ని ముక్కలు చేసే ఆలోచన బిజెపి దాని అనుబంధ సంస్థలు మాను కోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపి వి. హనుమంతరావు హితవు చెప్పారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ భారత దేశాన్ని హిందూ మతంగా మారిస్తే ఇతర మతస్తులు ఎక్కడికి వెళతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంసెక్యులర్ దేశం అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి అనేక మతాల వాళ్ళు ఇక్కడ బతుకుతున్నారు దేశాన్ని మతాలపేరుతో విభజించకండిఅని ఆయనకోరారు, హిందుదేశం అంటే సిక్కులు జైనులు, ముస్లింలు క్రిస్టియన్లు ఎక్కడికి పోవాలే అని ఆయన ప్రశ్నించారు. గతం ఎన్నికలలో చార్‌సోపార్ అంటు హల్‌చల్ చేశారని తీరా చూస్తూ 300సీట్లు కూడా గెలవలేకపోయారని ఎగతాళి చేశారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఒక్కటి కూడా అమలు చేయలేదని విహెచ్ ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ వివాదాలు విభేదాలు పక్కన పెట్టి హిందువులంతా ఐక్యం కావాల్సి న సమయం ఆసన్నమైందని పిలువు ఇవ్వడం సరైనది కాదని ఆయన అన్నారు. హిందు సమాజ పరిరక్షణకు కులం,బాష ప్రాంతీయబేధాలకు అతీతంగా ఒక్కటై హిందు దేశాన్ని స్థాపించాలనే మోహన్‌భగవత్ వాఖ్యలపై ఘాటుగా హనుమంతరావు స్పందించారు. మోడీ ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు డిజైన్‌కు తుదిరూపు రాలేదు

### డిజిటల్ హెల్త్ కార్డులపై సామాజిక మాధ్యమాల ప్రకటనను విశ్వసించవద్దు

### పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డు డిజైన్ ఇంకా తుదిరూపుకు తీసుకొని రాలేదని సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న దరఖాస్తులను విశ్వాసంలోకి తీసుకోవద్దని పౌరసరఫరాలశాఖ మంత్రి డిఎస్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వన్ స్టేట్ వన్‌కార్డు పేరుతో ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమానికి చేపట్టింది.ఇదే అదనుగు భావించే కొంత మంది అప్లికేషన్ ఇస్తామని ప్రజల వద్ద భారీగాడబ్బులు వసూలు చేస్తున్నట్ల ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్ట కింద ఎంపిక చేసిన గ్రామాల్లో డిజిటల్ కార్డుల వివరాల నమోదు జరుగుతోందని,బయట ఎక్కడ కూడా అప్లికేషన్ ఇవ్వడంలేదని ఆయన ప్రకటనలో తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులు పొందడానికి అప్లికేషన్‌లు అంటూ వాటిని విక్రయిస్తున్నారన్నారు. వాటిని నమ్మి ఎవరికి డబ్బులుఇవ్వొద్దు అని కార్లిటి ఇచ్చింది.

# ధాన్యం కొనుగోలుకు సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ రూ.16వేల కోట్ల రుణం

### 15 రోజుల్లో అమ్మకానికి రానున్న 8లక్షల మె.ట. పంట దిగుబడి

### ఖరీఫ్ సీజన్‌లో 1.46లక్షల మె.ట ధాన్యం అంచనా దిగుబడి

### 80లక్షల మె.ట. సన్నరకాలు.. 66 లక్షల మె.ట. దొడ్డరకాలు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర రైతాంగం దిగుబడి చేసిన వరిధాన్యం సేకరణకు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ ఆర్థికపరమైన సన్నాహక ప్రక్రియను సన్నద్ధం చేసుకొంటున్నది.16వేల కోట్ల రూపాయలు పౌరసరఫరాల కార్పొరేషన్ రుణంగా తీసుకొని ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడానికి పూనుకొంటున్నది. తెలంగాణ రాష్ట్రం సన్నరకం ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించింది. కేంద్రప్రభుత్వం వరి మేలిరకం ధాన్యంకు గ్రేడ్ -ఏ రకంకు రూ. 2320 కనిష్ఠ మద్దతు ధర, గ్రేడ్-బి రకంకు రూ. 2300 ఎమ్మెస్పీ ధరను ప్రకటించింది. కనిష్ఠ మద్దతు ధర రూ.2300కు అదనంగా500 కలిపి రైతుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు 2800 చెల్లించాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లింపుల కోసం రూ.2500కోట్లు కేటాయించింది. వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో 58,18,527 ఎకరాల్లో వరి పంటను సాగుచేయగా కోటి 46లక్షల మె.ట. ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉంది. వరిపంటల కోతలు అక్టోబర్ ఆరంభం నుంచే ప్రారంభమైనాయి.అక్టోబరు నెలలోనే సుమారు 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి కొనుగోలు కేంద్రాలకు రానున్నాయని సివిల్‌స్లయ్‌కార్పొరేషన్ డిఎస్ చౌహాన్ అంచనా వేస్తున్నారు. దసరా పండుగ తరువాత కోతలు ఊపందుకొంటాయి. డిసెంబర్ వరకు పెద్ద ఎత్తున ధాన్యం రాశులు మార్కెట్‌ను ముంచెత్తే అవకాశాలు ఉన్నాయి.1.46కోట్ల మెట్రిక్ టన్నుల పంటలో అత్యధికంగా ఈసారి "సన్నాలు" దిగుబడి అవుతుందని భావిస్తున్నారు. 80లక్షల మెట్రిక్‌టన్నులు సన్నరకం ధాన్యం 66 లక్షల మెట్రిక్‌టన్నులు దొడ్డురకం ధాన్యం దిగుబడి అవుతుందని భావిస్తున్నారు. ఇందులో రైతులు వారి సొంత అవసరాలకు 30లక్షల మెట్రిక్ టన్నులు వినియోగించినా మిగితా మొత్తం 50లక్షల మెట్రిక్ టన్నులు విక్రయానికి వస్తుందని సివిల్‌సప్లయ్ అధికారులు వ్యవసాయ మార్కెట్ అధికార యంత్రాంగం భావిస్తున్నది. వానకాలంలో పండిన సన్నాలు దొడ్డురకం ధాన్యం ఒక కోటికిపైగా మెట్రిక్‌టన్నులు విక్రయానికి వస్తాయని అంచనా వేస్తున్నారు. మార్కెట్‌కు విక్రయానికి వచ్చే ధాన్యంలో సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ 91.62 లక్షల మె.ట వరినికొనుగోలు చేయాలని భావిస్తున్నది. సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా 7185 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేపట్టారు.వరి కోతలకు అనుగుణంగా దశలవారిగా కొనుగోలు కేంద్రాలను ఆయా జిల్లాల్లో ప్రారంభించేందుకు షెడ్యూల్ కూడా జారీచేశారు. నల్లగొండ,మెదక్ జిల్లాల్లో తొందరగా అక్టోబర్ మొదటి వారంలోనే చేతికి అందివచ్చే అవకాశం ఉండటంతో అక్కడ దసర పండుగ లోపే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సూచనలు చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, రాజన్నసిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, మహబూబూన్‌గర్, నాగర్‌కర్నూల్ నారాయణ పేటలో అక్టోబర్ రెండోవారం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారు. కరీంనగర్, జగిత్యాల, వరంగల్, జనగామ, సూర్యపేట, మేడ్చల్‌మల్కాజ్‌గిరిలలో అక్టోబరు మూడోవారం,మంచిర్యాల,సంగారెడ్డి, పెద్దపల్లి,హనుమకొండ, ప్రాంతాలలో నాలుగవ వారం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారు. అక్టోబర్ నుంచి మొదలైన ధాన్యం విక్రయాలు జనవరి వరకు కొనసాగుతాయని వ్యవసాయ మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# పోలీస్, రవాణా శాఖ అధికారులతో ఆర్టీసీ సమన్వయ సమావేశం

### ప్రజలను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు సహకరించాలి : సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు టీజీఎస్‌ఆర్టీసీకి సహక రించాలని పోలీస్, రవాణా శాఖల అధికారులను సంస్థ ఎండి విసి సజ్జన్నార్ కోరారు. దసరా ఆపరేషన్స్‌పై హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో సోమవారం టీజీఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సి న చర్యలపై వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆర్టీసీ ఆధికారులు వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ పండుగ సమయాల్లో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు పోలీస్, రవాణా శాఖలు ఎంతగానో సహకరిస్తున్నాని గుర్తు చేశారు. సంస్థ వృద్ధిలో పోలీస్, రవాణా శాఖల సహకారం కూడా ఉందని గుర్తు చేశారు. పండుగల వల్ల రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఎంతో అనుభవం ఉన్న డ్రైవర్లు ఉన్నారనీ, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తే తలెత్తే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లను తెలంగాణ ఆర్టీసీ చేసిందనీ, ఈ పండుగల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోందనీ, మహాలక్ష్మి పథకం అమలుతో రద్దీ దృష్ట్యా గత ఏడాదితో పోలిస్తే అదనంగా 600 స్పెషల్ సర్వీసులను తిప్పాలని నిర్ణయించిందని వెల్లడించారు. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు.

# బిఎడ్ అభ్యర్థులతోనే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** బిఇడి చదివిన వారితో డిఎస్సీలో డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తన రాష్ట్రంలో ఎస్‌జిటి టీచర్లను ప్రమోషన్లద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో 70భర్తీ చేస్తున్నారని దీంతో బిఈడి చదివిన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీంతో బిఈడి అభ్యర్థులకు కేవలం 30శాతం మాత్రమే డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ వర్తిస్తుందన్నారు. విషయ పరిజ్ఞానం తక్కువగా ఉండి ఓపెన్‌డిగ్రీలో, బిఈడీ పూర్తి చేసిన వారికి ప్రమోషన్ల ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడంతో నాణ్యత లోపిస్తుందని, ప్రభుత్వం పునరాలోచించాల న్నారు. అలాగే విద్యాశాఖలోని స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు, బోర్డ్ ఆఫ్ ప్రైమరీ ఎడ్యూకేషన్, బోర్డ్ఆఫ్ సెంకడరీ ఎడ్యూకేషన్‌గా విడదీయాలని కోరారు. బిఈడీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బిఈడి వారితోనే డైరెక్టర్‌గా రిక్రూట్ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యుదాఘాతంతో ఇద్దరు కార్మికులు మృతి

### మరో నలుగురికి గాయాలు

**మేడ్చల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** కంపనీలో పని చేస్తున్న కార్మికులకు ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందగా మారో నలుగురికి గాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండల పరిధిలోని కండ్లకోయ గ్రామంలో ఉన్న హిందుస్తాన్ యూనిలీవర్ కంపనీలో పని చేయడానికి బీహార్ రాష్ట్రానికి చెందిన ఉపాధి కార్మికులు సోమవారం 6 మంది వచ్చారు. కంపనీలో పని చేస్తున్న కార్మికులు మద్యాహ్న సమయంలో కదిలే నిచ్చెనను ఆరుగురు తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పైన ఉన్న 11 కేవీ కరంట్ తీగలకు అది తగలడంతో వారికి దీంతో కరంట్ షాక్ తగిలింది. వెంటనే వారిని కండ్లకోయలోని సీఎంఆర్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే గుడు బైటా (26), పురో మాంజీ (25)లు ఇంద్దరు మృతి చెందారు. మిగిలిన నులుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బతుకమ్మ సార్వజనిక ఆలోచన సమానత్వానికి నాంది

### సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్

### నేత్రపర్వంగా ప్రభుత్వ బతుకమ్మ పండుగ వేడుకలు



జ్యోతిప్రకాసనం చేసి చర్చా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వాణీప్రసాద్, విమలక్క, మామిడి హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వపరంగా తెలంగాణ ఆడ బిడ్డలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో సంబ రంగా జరుపుకునే బతుకమ్మ నవరాత్రోత్సవ వేడుకలను తెలం గాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల ఆట పాటలు, వివిధ సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నేత్రపర్వంగా, అంగరంగ వైభవంగా జరుపుకొంటున్న విషయం మా పాఠకులకు విదితమే. ఈ బతుకమ్మ పండుగను 9రోజుల పాటు కన్నులపండువగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజాప్రభుత్వం చేసిన సన్నాహాల్లో 6వరోజు సోమవారం (అలిగిన బతుకమ్మ/ అర్రెం) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10గంటల నుండి బతుకమ్మ సంబురాలు పేరిట విమలక్క సారథ్యంలో బతుకమ్మ-పర్యావరణం-మహిళల భద్రత-చెరువుల పరిరక్షణలపై చర్చా కార్యక్రమం, మధ్యాహ్నం 2గంటల నుండి ధరణి మహిళాశక్తి వినాయక్‌నగర్ విశాలాక్షి స్వయం సహాయక సంఘాలు, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆట-పాట-సాహిత్యం కవి సమ్మేళనం, బతుకమ్మ సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. ఉదయం జరిగిన చర్చా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటకశాఖల ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుక అంటే ఒక సార్వజనిక ఆలోచన అని, అందరిలో సమానత్వాన్ని తీసుకొస్తుందని, గొప్ప జీవన విధానానికి తార్కాణం, నిర్వచనంగా కూడా చెప్పుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజల్లో ప్రకృతి, చెరువులపట్ల ప్రేమ చాలా సహజసిద్ధమైందని, పర్యావరణ పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైన అంశమని, ప్రకృతిని కాపాడుకుంటూ పూజించే సంస్కృతి బతుకమ్మ వేడుకలున్నచోట పర్యావరణ పరిరక్షణ దానికదే జరిగిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆట-పాట-సాహిత్యం కవిసమ్మేళనం ఎంతో అర్థవంతంగా సాగి ప్రతీఒక్కరిని ఆలోచింపజేసింది.

# ఎల్ఐసి మైక్రో టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్రారంభం




**హైదరాబాద్, అక్టోబరు 7,ప్రభాతవార్త:** ఎల్ఐసి సింగల్ ప్రీమియర్ గ్రూప్ మైక్రో టర్మ్ ఇన్సూ రెన్స్‌ప్లాన్ సోమవారం ప్రారంభించింది. కో ఆపరేటివ్ సంస్థలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఎన్‌జి వోలు ఈ ఇన్సూ రెన్స్ ద్వారా లబ్దిపొంద వచ్చు.అసంఘటితరంగ కార్మికులు ఉద్యోగులు అనుంధసంఘాలు సింగిల్ మైక్రో టర్మ్‌పాలసీలు తీసుకొనాడాని వీలు ఉంటుంది. 50 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూపుగా తీసుకోవచ్చును.సభ్యులు రూ.5వేల నుంచి 20వేల వరకు రిస్క్ వర్ సమ్ అష్యూర్డ్ ఉంది. ఒకే ప్రిమియం మోదు ఒకే మొత్తంలో చెల్లింబడుతుంది. జీవితభాగస్వామి జాయింట్ లైఫ్‌కవర్ రుణదాత, రుణగ్రహిత సంబంధాలు ఉంటాయి పొందం సులభం ఎలాంటి వైద్యపరీక్షలు ఉండవు అని ఎల్ఐసి ఎగ్జిక్యూడైరెక్టర్ తెలిపారు.

# టాప్ జట్లకు లంక షాక్



## భారత్ సహా అగ్ర జట్లపై సంచలనాలు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌లో 3వ స్థానం


**న్యూఢిల్లీ:** ఒకప్పుడు ఏ ప్రధాన ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నీ జరిగినా శ్రీలంక జట్టు టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉండేది. కాని దిగ్గజాలు కుమార సంగక్కర, మహేల జయవర్ధనే, తిలకరత్నే దిల్షాన్, అజంతా మెండిస్, లసిత్ లింగ్‌లు రిటైర్మెంట్ అనంతరం లంక తన వైభవాన్ని క్రమంగా కోల్పోయింది. స్టార్ క్రికెటర్లు ఒక్కొక్కరుగా రిటైర్ కావడం వల్ల జట్టు బలహీన పడింది. ఆ తర్వాత వచ్చిన ప్లేయర్లు అంచనాలకు తగినట్లు రాణించ లేకపోయారు. జట్టులో సమన్వయం లోపం స్పష్టంగా కనిపించేది. వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజీ దాటడం కూడా కష్టమైపోయింది. గత కొన్నేళ్లుగా ఇదే తంతు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అంతర్జాయతీయ క్రికెట్‌లో శ్రీలంక మళ్లీ బలపడు తోంది. కొన్నేళ్లుగా చిన్న టీమ్‌లపై కూడా గెలవడా నికి చెమటోడ్చిన లంక, ఇప్పుడు బలమైన జట్లను చిత్తు చేస్తోంది. ఈ విధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఇటీవల శ్రీలంక సంచలన ప్రదర్శన చేస్తోంది. బల మైన జట్లకు షాకిస్తూ విజయాలను అందుకుం టుంది. కొన్నినెలల్లోనే వరుసగా భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై సంచలన విక్టరీలు సాధించింది. 27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది అగస్టులో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత్ శ్రీలంకలో పర్యటించింది. శ్రీలంక స్పిన్‌ని ఎదుర్కోలేక భారత్ సిరీస్‌ను కోల్పోయింది. మొదటి మ్యాచ్ డ్రా కాగా, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక విజయం సాదించింది. దీంతో టీమిండియాపై శ్రీలంక ఏకంగా 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇక అగస్టు, సెప్టెంబరులో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక ఇంగ్లండ్‌లో అడుగు పెట్టింది. తొలి రెండు టెస్టుల్లో ఆతిథ్య జట్టు విజయం సాధించింది. శ్రీలంక 2-0తో సిరీస్ కోల్పోయింది. అయితే నామ మాత్రపు మూడో టెస్టులో లంక బలంగా పుంజు కుంది. 8 వికెట్లు తేడాతో ఇంగ్లండ్‌పై ఘన విజయం అందుకుంది. దశాబ్దం తర్వాత ఇంగ్లండ్ గడ్డపై శ్రీలంక విజయం రుచి చవిచూసింది. లాగే ఇటీవల సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌ని శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది. తొలి టెస్టులో 63 పరుగులు, రెండో టెస్టులో ఇన్నింగ్స్, 154పరుగుల తేడాతో విజయం సాధించింది. కివీస్‌పై దాదాపు 15 సంవత్సరాల తర్వాత లంకేయులు గెలుపు సాధిం చారు.

ఇక న్యూజిలాండ్‌పై టెస్టు సిరీస్ విజయంతో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ర్యాకింగ్స్ పాయింట్ల శాతాన్ని కూడా శ్రీలంక మెరుగుపరుచుకుంది. ఈ సిరీస్‌కు ముందు 49.9 గెలుపు శాతంతో 5వ స్థానంలో శ్రీలంక కివీస్‌పై క్లీన్‌స్వీప్‌తో 55.56 శాతానికిచేరి మూడో స్థానానికి ఎగబాకింది. దీంతో భారత్, ఆస్ట్రేలియాతో పాటు, వరల్డ్ టెస్టు ఛాంపి యన్‌షిప్ ఫైనల్ రేసులోకి వచ్చింది. ఈ సీజన్లో శ్రీలంకకు వరుసగాఇది మూడోవిజయం. మొత్తంగా 9మ్యాచ్‌ల్లో శ్రీలంక 5మ్యాచ్‌ల్లో నెగ్గింది.

# స్నూకర్ టోర్నీ విజేతగా పంకజ్



**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ స్నూకర్ విజేతగా భారత్ నిలిచింది. భారత్ దిగ్గజ క్యూ స్పోర్ట్స్ (బిలియర్డ్స్-స్నూకర్) ప్లేయర్ పంకజ్ అద్వానీ అంతర్జాతీయ స్థాయిలో మరో టైటిల్ సాధించాడు. సింగపూర్‌లో ముగిసిన ఓపెన్ స్నూకర్ టోర్నమెంట్‌లో పంకజ్ అద్వానీ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌కు చెందిన జాడెన్ ఓంగ్‌తో జరిగిన ఫైనల్లో పంకజ్ 5-1 (65-57, 62-46, 85-18, 15-66, 71-62, 75-11) ఫ్రేమ్‌ల తేడాతో విజయం సాధించాడు. సెమీ ఫైనల్లో పంకజ్ 4-3తో ప్రపంచ మాజీ స్నూకర్ ఛాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన దెచావత్ పూమ్‌జేంగ్‌పై గెలుపొందాడు. ఐదు దేశాల నుండి మొత్తం 123 మంది ప్లేయర్లు ఈ టోర్నమెంట్‌లో పోటీపడ్డారు. వీరందరినీ అధికమించి టైటిల్ దక్కించుకుని విజేతగా నిలిచిన పంకజ్‌కు 11 వేల సింగపూర్ డాలర్లు (భారతన కరెన్సీలో 7 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. పుణేలో జన్మించి బెంగుళూరులో స్థిరపడ్డ 39 ఏళ్ల పంకజ్ తన కెరీర్‌లో వివిధ ఫార్మాట్లలో 27 ప్రపంచ టైటిల్స్‌ను సాధించాడు.




# భారత్‌కు ఎటిపి ఛాలెంజర్స్ డబుల్స్ టైటిల్

**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్ డబుల్స్ టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. స్పెయిన్‌లో జరిగిన విలేనా ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన అనిరుధ్ చంద్రశేఖర్, నిక్కీ కలియంద పునాదా జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్లో అనిరుధ్, నిక్కీ ద్వయం 7-6 (7/2), 6-4తో మొనాకోకు చెందిన రొమైన్ అర్నియోదో-స్పెయిన్‌కు చెందిన ఇనిగో సెర్వాంటెస్ జోడీపై గెలిచింది. 87 నిముషాలపాటు జరిగిన ఈమ్యాచ్‌లో అనిరుద్-నిక్కి నాలుగు ఎఎస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశారు. టైటిల్ గెలిచే క్రమంలో భారత్ జంట ఈ టోర్నీలో ఒక్క సెట్ మాత్రమే కోల్పోయింది. అనిరుధ్-నిక్కీ జోడీకి 6,845 యూరోలు (భారత్ కరెన్సీ ప్రకారం 6 లక్షల 31 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 100 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. 26 ఏళ్ల అనిరుధ్ ఈ ఏడాది మనకోర్ ఓపెన్, ఓల్‌రాస్ ఓపెన్ టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచి ఓల్‌రాస్ ఓపెన్, విలేనా ఓపెన్‌లలో టైటిల్స్ సాధించాడు.



## భారత్ మహిళల రగ్బీ టీమ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా రగ్బీఎమిరేట్స్ సెవెన్స్ ట్రోఫీలో భారత్ మహిళల జట్టు రజత పతకం కైవసం చేసుకుంది. నేపాల్‌లో జరిగిన ఈ సెవెన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో భారత్ 5-7 పాయింట్ల తేడాతో ఫిలిప్పీన్స్ చేతిలో ఓటమి పాలైంది. శిఖాయాదవ్ సారథ్యంలోని భారత్ జట్టు అంతకు ముందు సెమీ ఫైనల్లో 24-7 తేడాతో గువామ్‌పై గెలిచి పట్టికలో అగ్రస్థానంతో తుది పోరుకు చేరింది. భారత్ రగ్బీ ప్లేయర్లంతా సమష్టిగా సత్తా చాటారు. కఠిన ప్రత్యర్థులపై చక్కటి ప్రదర్శన కనపర్చడంతో రజత పతకం సాధించింది.

# మహిళల వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ విజయం



## స్కాట్లాండ్‌కు రెండో ఓటమి

## 11.4 ఓవర్లలో 100 పరుగుల టార్గెట్ ఛేదన

**న్యూఢిల్లీ:** మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ జట్టు మహిళల టీ20 ప్రపంచ కప్‌లో తమ రెండో లీగ్ మ్యాచ్‌లో గెలుపు ఖాతా తెరిచింది. తొలి మ్యాచ్‌లో సఫారీ చేతిలో ఓడిన 2016 టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్ తాజాగా గ్రూప్ బిలో జరిగిన పోరులో 6 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి స్వల్పంగా 99 పరుగులు చేసింది. ఓపెనర్లు సారా బ్రిస్ 2 పరుగులు, సస్కియా హార్లీ 11 పరుగులను ఆరంభంలోనే ఔట్ చేయడంతో స్కాట్లాండ్ తిరిగి పుంజుకోలేకపోయింది. వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ కేథరిన్ బ్రిస్ 25 పరుగులు, 1 ఫోర్, అయిల్సా లిస్టర్ 26 పరుగులతో కాసేపు క్రీజులో నిలబడటంతో స్కాట్లాండ్ ఆ మాత్రమైనా స్కోరు చేయగలిగింది. కరీబియన్ బౌలర్లలో అఫీ ప్లెచెర్ 3 వికెట్లు తీయగా, చినెల్లి హెన్రీ, హేలీ మాథ్యూస్, కరిష్మా తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆరంభంలోనే ఓపెనర్లు స్టెఫానీ టేలర్ 4 పరుగులు, హేలీ మాథ్యూస్ 8 పరుగులతో వికెట్లను కోల్పోయి తడబడింది. అయితే క్వినా జోసెఫ్ 31 పరుగులు, డియాండ్రా డాటిన్ 28 పరుగులతో నాటౌట్‌గా, చినెల్లి హెన్రీ 18 పరుగులతో ధనాధన్ ఆట ఆడి వేగంగా మ్యాచ్‌ను ముగించారు. దీంతో విండీస్ 11.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసి గెలిచింది. ఒలివియా బెల్‌కు 2 వికెట్లు దక్కాయి. రాచెల్, ప్రియనాజ్ ఛటర్జీ చెరో వికెట్ తీశారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలునష్టాల్లో ముగిసాయి. ఉదయం ఐటి స్టాక్స్ అండతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఆరంభ లాభాలు కోల్పోయి వరుసగా ఆరోరోజూ నష్టపోయాయ. ముఖ్యంగా ఎఫ్ఐఐసి అమ్మకాలు, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటి కారణాలతో పతనమ య్యాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర పతనం కాగా, నిఫ్టీ 24,800 పాయింట్ల స్థాయికి చేరింది. ఉదయం సెన్సెక్స్ 81,926.99 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,137.77 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 638.45 పాయింట్ల నష్టంతో 81,050 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.85 పాయింట్ల నష్టంతో 24,795.75 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.46 డాలర్ల వద్ద ట్రేడయింది.




# జర్మనీ కంపెనీపై అదానీ ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశంలో తమ సిమెంట్ వ్యాపారాన్ని మరింత విస్తరించేం దుకు అదానీ గ్రూప్ సిద్ధమైంది. జర్మనీ కి చెందిన హైడెల్‌బెర్గ్ మెటీరియల్స్ ఇండియన్ యూనిట్ హైడెల్‌బెర్గ్ సిమెంట్ ఇండియాను కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అదానీ గ్రూప్ కంపెనీ అయిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10వేల కోట్లకు కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. అదానీ గ్రూప్ కొనుగోలు వార్తల నేపథ్యంలో హైడెల్‌బెర్గ్ ఇండియా షేర్లు సోమవారం దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 18శాతం మేర లాభపడ్డాయి. బిఎస్‌ఇలో 17.95శాతం లాభంతో 52 వారాల గరిష్ట స్థాయికి రూ.257.85కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ షేరు ధర రూ.258కి చేరింది. తర్వాత షేరు ధర క్షీణించింది. దేశంలో సిమెంట్ రంగంలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో అదానీ గ్రూప్ దూసుకెళుతోంది. 2022లో అంబుజా, ఎసిసిని హోల్సిమ్‌గ్రూప్ నుంచి కొనుగోలు చేసిన అదానీ గ్రూప్ తర్వాత పెన్నా, సంఘీ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. మరిన్ని కంపెనీల్లో వాటాల కొనుగోలుకు సిద్ధమవుతోంది. తద్వారా సిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న బిర్లాగ్రూప్ నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌ను దాటేసి నంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమిం చాలనుకుంటోంది. అటు అల్ట్రాటెక్ సైతం విస్తరణ పథంలో నడుస్తోంది. మరోవైపు హిడెల్‌బెర్గ్ సిమెంట్ కంపెనీ మైసెమ్, జువారీ సిమెంట్స్ పేరిట దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.






# అమెజాన్ చేతికి ఎంఎక్స్ ప్లేయర్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన విడియో స్ట్రీమింగ్ పోర్ట్ ఫోలియోను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా దేశీయ ఫ్రీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఎంఎక్స్ ప్లేయర్‌ను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీన్ని తమ ప్రకటనలతో కూడిన ఒటిటి సేవలందించిన స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మినీటీవీలో విలీనం చేసి అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌గా తీసు కొచ్చినట్లు వెల్లడించింది. ఎంతకు కొనుగోలు చేశారనే వివరాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులకు ఉచితంగా ప్రీమియం కంటెంట్‌ను అందించనున్నట్లు అమెజాన్ ఈ సందర్భంగా తెలిపింది. ఎంఎక్స్ ప్లేయర్ సేవలను యాప్, అమెజాన్‌డాట్ ఇన్ షాపింగ్ యాప్, ప్రైమ్ విడియో, ఫైర్ టీవీ కనెక్టెడ్ టీవీల్లో వీక్షించొచ్చని అమెజాన్ తెలిపింది. అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ విలీనం ఆటోమేటిక్‌గా జరిగిపోతుందని, ఇందుకోసంయాప్‌ని ఈఇన్‌స్టాల్ గానీ, అప్‌గ్రేడ్‌గానీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది.


# సోషల్ మీడియా వార్‌తో ఓలా ఎలక్ట్రిక్ షేర్ల పతనం..

**ముంబై, అక్టోబరు 7:** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మరోసారి పతనమయ్యాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదైన ఈ కంపెనీ, గరిష్ట స్థాయిల నుంచి దాదాపు 43శాతం పతనమైంది. కంపెనీ సేవలపై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న ఫిర్యాదులు దీనికి కారణమయ్యాయి. సోమవారం కూడా ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు 8శాతం మేర క్షీణించి రూ.90.37 వద్ద ట్రేడవుతున్నాయి. తాజా పతనానికి కంపెనీ సిఇఒ భవీశ్ అగర్వాల్, ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కర్మల మధ్య సోషల్ మీడియాలో నడిచిన వివాదమే కారణమని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీసుల గురించి కమెడియన్ ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో వీరి మధ్య వివాదం మొదలైంది. ఓలాకు తగినన్ని సర్వీసు సెంటర్లు లేవని, దీంతో కస్టమర్లు విసుగు చెందుతున్నారని పేర్కొంటూ తొలుత కునాల్ కర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన భవీశ్ అగర్వాల్ 'నీ కామెడీ కెరీర్ పూర్తవడంతోనే ఇలాంటి పెయిడ్ పోస్టులు పెడుతున్నావు' అంటూ విరుచుకుపడ్డారు. తన సర్వీసు ఓల సర్వీసు స్టేషన్ వద్ద విధులు నిర్వహిస్తే కామెడీ షోల కంటే ఎక్కువ మొత్తం ఇస్తానంటూ పేర్కొన్నారు. దీనికి ప్రతిగా కునాల్ కూడా 'అసంతృప్తితో ఉన్న కస్టమర్లకు పూర్తి రిఫండ్ ఇవ్వగలరా?' అంటూ సవాల్ విసిరారు. ఇలా సిఇఒ కమెడియన్‌ల మధ్య నెలకొన్న ఈ మాటల యుద్ధంలో కొందరు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కొందరు కునాల్ మాటలతో ఏకీభవించగా, మరికొందరు భవీశ్‌కు అండగా నిలిచారు. కస్టమర్ల ఇబ్బందులను పట్టించుకోకుండా ఓ కమెడియన్‌తో ఇలా వాదనకు దిగడం సరికాదంటూ కొందరు విమర్శించారు. తన వాహనాన్నిసర్వీసు చేయలేదన్న కారణంతో ఓ కస్టమర్ సర్వీసు సెంటర్‌కు నిప్పు పెట్టిన ఉదంతాన్ని ఈ సందర్భంగా ఓ నెటిజన్ గుర్తుచేశారు.



# నేను బాగానే ఉన్నా.. రతన్ టాటా

**ముంబై, అక్టోబరు 7:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా సోమవారం ఆసు పత్రికి వెళ్లారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆయన, తన ఆరోగ్యంపై స్పష్టతని చ్చారు. తాను బాగానే ఉన్నానని, ఎలాంటి ఆందో ళన అవసరం లేదని పేర్కొన్నారు. ఐసియులో చేరినట్లు వస్తున్న వార్తలను ఖండించారు. బిపి లెవల్స్ పడిపోవడంతో 86 యేళ్ల రతన్ టాటా, సోమవారం ఉదయం ముంబై లోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి వెళ్లా రు. దీంతో ఆయన ఆరోగ్యంపై కథనాలు వచ్చాయి. ఆయనను ఐసియులో చేర్చినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. దీంతో రతన్ టాటా తన ఎక్స్ ఖాతాలో ప్రకటన విడుదల చేశారు. నా గురించి ఆలోచిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు. నా ఆరోగ్యం గురించి జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. వయసు రీత్యా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో మెడికల్ చెకప్ చేయించుకుంటున్నా. ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను క్షేమంగానే ఉన్నా. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయొద్దని ప్రజలు, మీడియాను కోరుతున్నా అని ఆయన వెల్లడించారు.



# వాణిజ్యం

## నిరాశపరచిన ఫెయిల్డ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 7:** ఫెయిల్డ్ ఐపిఒ సాజ్ హోటల్స్ ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో సాజ్ హోటల్స్ ఐపిఒ షేర్లు వాస్తర ఇష్యూ రేటు కంటే 15శాతం తగ్గింపు రేటు రూ.55 వద్ద ఒక్కో షేరు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో డిస్కౌంట్ రేటు వద్ద తొలిరోజు మార్కెట్లోకి ఐపిఒ షేర్లు అడుగుపెట్టడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు పూర్తిగా నిరాశ చెందారు. దీనికి ముందు గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లు ఎలాంటి ప్రీమియం లేకుండా ట్రేడింగ్ కొనసాగించిన విషయం విదితమే. వాస్తవానికి గ్రేమార్కెట్లు అనధికారిక పర్యావరణ వ్యవస్థ ఇక్కడ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడక ముందే షేర్లు ట్రేడింగ్ జరుగుతుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.63 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా 42.5లక్షల తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో కంపెనీ తన ఇష్యూ ధరను ఒక్కో షేరుకు రూ.65గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.30 లక్షలు పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ఇప్పటికే ఉన్న రిసార్ట్‌లను విస్తరించడానికి, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, సాధారణ కార్పొరేట్ ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కంపెనీ నిర్వహిస్తున్న రిసార్టులు ఈవెంట్స్, వెడ్డింగ్స్, మీటింగులు నిర్వహించుకునేందుకు వీలుగా ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14